
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 54, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 27 - మే - 2026 , వెల రూ.5/-

## తెలంగాణ ఆడబిడ్డలతోనే మా ప్రభుత్వం ఏర్పడింది

### 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- రాష్ట్ర మహిళా శక్తిని దేశానికి ఆదర్శంగా నిలబెట్టాలనేది ప్రభుత్వ సంకల్పం
- మారుమూల గ్రామాల్లోని మహిళలు కూడా ఆర్థికంగా నిలబడాలి
- మహిళల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, సూపర్ బజార్లు
- మహిళా సంఘాలు వడ్లు కొనుగోలు చేసి బియ్యం ప్రభుత్వానికి ఇచ్చేలా చర్యలు



హైదరాబాద్: 'రాష్ట్ర వ్యాప్తంగా రూ.800 కోట్లతో 8 వేల మహిళా సంఘాల భవనాలకు ఒకేసారి శంకుస్థాపన చేశాం. ఈ మేరకు ప్రభుత్వం దేశంలోనే ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ విధంగా మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాం. మహిళా సంఘాలకు మరిన్ని ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. మిగతా 2 లో



భక్తులతో పోటెత్తుతున్న తిరుమల..

## కిలోమీటర్ల మేర క్యూలైన్లు

- శ్రీవారి హుండీకి రూ.4.92 కోట్ల ఆదాయం
- వేసవి సెలవులు ముగుస్తుండటంతో తిరుమలలో భారీ రద్దీ
- శిలాతోరణం వరకు సర్వదర్శనం క్యూలైన్లు
- శ్రీవారిని దర్శించుకున్న 89,399 మంది భక్తులు

### మా కుమార్తె కేసులో న్యాయం చేయండి..

జగన్‌ను వేడుకున్న సుగాలి ప్రీతి తల్లిదండ్రులు!



2లో

2017లో హత్యాచారానికి గురైన సుగాలి ప్రీతి తమకు న్యాయం



## వికసిత భారత్ లక్ష్యానికి ఈ 12 ఏళ్ల పాలనే పునాది

- మోదీ సర్కార్‌కు 12 ఏళ్లు.. 'విజయాల' ప్రచారానికి బీజేపీ భారీ ప్రణాళిక
- కేంద్రంలో మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంకు 12 ఏళ్లు పూర్తి
- దేశవ్యాప్తంగా '22 విజయాలు' ప్రచారం చేసేందుకు బీజేపీ ప్రణాళిక
- ఇది సుపరిపాలన, అభివృద్ధి ప్రస్థానంగా అభివర్ణించిన కమలదళం మిగతా 2 లో

### కర్ణాటక సరిహద్దులో.. 2 బ్రిడ్జి కమ్ బరాజ్‌లు!



2లో

- కృష్ణాపై కొల్హార్, కొర్తుకుండ వద్ద 1.08 టీఎంసీలతో ఒకటి
- భీమాపై తంగడగి వద్ద 1 టీఎంసీతో మరొకటి

## కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లుగా ఎస్టీలను మోసం చేస్తోంది

### చిన్న తండాలను కూడా పంచాయతీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌దే



హైదరాబాద్: చిన్న తండాలను కూడా పంచాయతీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌దేనని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. లంబాడీల ఆత్మగౌరవం నిలబెట్టింది కేసీఆర్ అని తెలిపారు. సేవాలాల్ మహరాజ్ జయంతిని రాష్ట్ర పండుగగా జరిపామన్నారు. బంజ ారాహిల్స్‌లో బంజారాలకు ఆత్మగౌరవ భవనం కట్టించామని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "టీఎస్ ప్రైడ్ ద్వారా 13,200 మందికి ఉద్యోగాలిచ్చాం. ఎస్సీ, ఎస్టీ విద్యార్థినుల కోసం డిగ్రీ కళాశాలలు కట్టించాం. సేవాలాల్, కుమురం భీం, ఏకలవ్య కార్పొరేషన్లకు ఇప్పటి ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వలేదు. ఎస్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండున్నరేళ్లుగా మోసం చేస్తోంది" అని విమర్శించారు.

## వెలుగుమట్ల భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి: కవిత

### ఇళ్లు కోల్పోయిన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలి



హైదరాబాద్: ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కోరినట్లు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత తెలిపారు. లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. వెలుగుమట్లతో పాటు వికారాబాద్ జిల్లా కడ్లాపూర్, ట్రిపుల్ ఆర్ బాధితులతో కలిసి గవర్నర్‌ను కలిశామని చెప్పారు. వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని కోరామన్నారు. కడ్లాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు జారీ చేసిన భూసేకరణ నోటీసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు తదితర సమస్యలపై బాధితులతో కలిసి గవర్నర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. న్యాయం జరగకపోతే మళ్లీ పోరాట బాట పడతామని కవిత చెప్పారు.

## ప్రధాని మోదీకి సీఎం విజయ్ లేఖ..?

### కావేరీ నదిపై కొత్త వివాదం



2లో

తమిళనాడు: కావేరీ నది నీటి పంపకాల వివాదం మళ్లీ రాజుకుంది. కర్ణాటక కొత్త డ్యామ్ పనులకు సిద్ధమవడంతో తమిళనాడు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ప్రాజెక్టును ఆపాలని కోరుతూ ప్రధానమంత్రికి తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అత్యవసర లేఖ రాశారు. మేకెదాటు దగ్గర కర్ణాటక ప్రభుత్వం డ్యామ్



2లో

## రూ.వెయ్యి కోట్ల స్కామ్.. ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు

రూ.వెయ్యి కోట్ల స్కామ్ జరిగితే..

తహసీల్దార్‌ను బదిలీ చేసి చేతులు దులిపేసుకున్నారు

అంత ధైర్యం తహసీల్దార్‌కు ఎక్కడిది?

"పెద్దషాపూర్‌లో 170 ఎకరాలు ప్రభుత్వ భూమి అని ఆర్డీవో స్పష్టంగా హైకోర్టులో అఫిడవిట్ దాఖలు

భూభారతిలో ఎంట్రీ జరగాలంటే కలెక్టర్, సీసీఎల్ఏ అనుమతి ఉండాలి. దీని వెనుక ప్రభుత్వ పెద్దలు ఎవరున్నారు?



గోదావరి, కృష్ణమ్మ వెలవెల అని పాడుకోవాల్సిన దుస్థితి వచ్చింది

- మా తెలుగు తల్లి గేయంలో లిరిక్స్ మార్చాల్సిన దుస్థితి వచ్చింది
- గోదావరి నది కాలుష్య పరిస్థితిపై క్షేత్రస్థాయి పరిశీలన చేసిన పవన్
- పరిశ్రమల వ్యర్థాలతో నదులు మురికి కూపాలుగా మారుతున్నాయి

అమరావతి: రాజమండ్రిలో గోదావరి నది కాలుష్య పరిస్థితిపై క్షేత్రస్థాయి పరిశీలన చేసిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. నదుల ప్రస్తుత దుస్థితిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. "మన సంస్కృతిలో భాగమైన 'మా తెలుగు తల్లి' గేయంలో.. గోదావరి, కృష్ణమ్మల ' మిగతా 2 లో

## మే 27, 28 తేదీల్లో 'హైబ్రిడ్ పద్ధతిలో డిజిటల్ మహానాడు'

### టీడీపీ సరికొత్త మహానాడుకు సర్వం సిద్ధం

- మంగళగిరి కేంద్ర కార్యాలయం నుంచి 1,848 క్లస్టర్లకు అనుసంధానం
- 'స్త్రీశక్తి' ప్రధాన ఇతివృత్తంగా జరగనున్న ఈ ఏడాది మహానాడు
- ప్రధాని మోదీ పిలుపు మేరకు ఖర్చులు తగ్గించి, నిధులు పార్టీకి వినియోగం




అమరావతి: తెలుగుదేశం పార్టీ ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'మహానాడు' కార్యక్రమం ఈసారి సరికొత్త రూపంలో జరగనుంది. దేశ రాజకీయాల్లోనే ఒక వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుడుతూ, మే 27, 28 తేదీల్లో 'హైబ్రిడ్ మహానాడు' నిర్వహించనున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్ కేంద్ర కార్యాలయం వేదికగా జరగనున్న ఈ కార్యక్రమాన్ని, రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,848 క్లస్టర్లకు మిగతా 2 లో

## కర్ణాటక పీఠంపై ఉత్కంఠ.. డీకే శివకుమార్ వైపు ప్రియాంక మొగ్గు?

ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానం అత్యవసరంగా సమావేశం

సిద్ధరామయ్య వయస్సు, పాలనపై చర్చ జరిగినట్లు సమాచారం

72 గంటల్లో తుది నిర్ణయం వచ్చే అవకాశం

వొక్కలిగ సామాజిక వర్గం డీకేకు కలిసొచ్చే ఛాన్స్



కర్ణాటక : కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలు మళ్లీ జోరందుకున్నాయి. ప్రస్తుత సీఎం సిద్ధరామయ్య స్థానంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టాలని అధిష్ఠానం యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ఢిల్లీలో కీలక నేతల మిగతా 2 లో

## ఏమిటీ 'అబ్రహాం అకార్డ్స్'.. ఇరకాటంలో పాకిస్థాన్!

ఢిల్లీ: ఇజ్రాయెల్‌తో సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చే అబ్రహాం ఒప్పందాల్లో (అబ్రహాం అకార్డ్స్) చేరాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన పిలుపును పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ ప్రతిపాదన తమకు ఆమోదయోగ్యం కాదని, అది తమ దేశ మౌలిక సిద్ధాంతాలకు విరుద్ధమని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తేల్చిచెప్పారు. ఒక స్థానిక టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 1967కి ముందున్న సరిహద్దులతో, తూర్పు జెరూసలేం రాజధానిగా పాలస్తీనా దేశం ఏర్పడే వరకు ఇజ్రాయెల్‌ను గుర్తించే ప్రసక్తే లేదని ఆయన పునరుద్ఘాటించారు. "ఒక్క రోజు కూడా మాట మీద నిలబడలేని వ్యక్తులతో మీరు ఎలా కూర్చుంటారు?" అని ఆయన ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి సూటిగా ప్రశ్నించారు. ఇరాన్‌తో చర్చల్లో భాగమైన సౌదీ అరేబియా, ఖతార్, పాకిస్థాన్, టర్కీ వంటి దేశాలు అబ్రహాం ఒప్పందాల్లో చేరాలని ఇటీవల ట్రంప్ పిలుపునిచ్చారు. ఇప్పటికే యూఏఈ, బహ్రెయిన్ వంటి దేశాలు ఈ ఒప్పందాల్లో చేరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ తాజా ప్రతిపాదనకు పాక్ నుంచి గట్టి వ్యతిరేకత వ్యక్తమైంది. ట్రంప్ ప్రతిపాదన పాకిస్థాన్‌ను ఇరకాటంలో పడేసింది. ఏళ్లుగా దెబ్బతిన్న అమెరికాతో సంబంధాలను మెరుగుపరుచుకోవాలని ఇస్లామాబాద్ భావిస్తున్నప్పటికీ, ఇజ్రాయెల్ విషయంలో తమ వైఖరిని మార్చుకోవడం అసాధ్యమని స్పష్టం చేస్తోంది. పాకిస్థాన్ దేశంలో పాలస్తీనాకు బలమైన ప్రజా మద్దతు ఉండటమే దీనికి కారణం. 78 ఏళ్ల పాక్ చరిత్రలో ఇజ్రాయెల్‌ను ఎన్నడూ గుర్తించలేదు. ఆ దేశ పాస్‌పోర్టులపై కూడా 'ఈ పాస్‌పోర్ట్ ఇజ్రాయెల్ మినహా అన్ని దేశాలకు చెల్లుతుంది' అని స్పష్టంగా ఉంటుంది. ప్రస్తుతానికి, అమెరికా ఒత్తిడి కంటే తమ సంప్రదాయ వైఖరికే పాకిస్థాన్ కట్టుబడి ఉందని ఆసిఫ్ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

## మా కుమార్తె కేసులో న్యాయం చేయండి..
## జగన్‌ను వేడుకున్న సుగాలి ప్రీతి తల్లిదండ్రులు!

అమరావతి/కర్నూలు: గత తొమ్మిదేళ్లుగా తమ కుమార్తె కేసులో న్యాయం కోసం పోరాడుతున్న సుగాలి ప్రీతి తల్లిదండ్రులు పార్వతి, రాజు నాయక్‌లు వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ను కలిసి తమ ఆవేదనను పంచుకున్నారు. 2017లో తమ కుమార్తెపై అత్యంత దారుణంగా అత్యాచారం చేసి, హత్య చేశారని.. ఇన్నేళ్లు గడుస్తున్నా తమకు ఇంకా న్యాయం జరగలేదని వారు జగన్ ఎదుట కన్నీరు పెట్టుకున్నారు. ఆనాడు వైసీపీ ప్రభుత్వం తమ కుటుంబానికి కర్నూలులో 5 సెంట్ల ఇంటి స్థలం, 5 ఎకరాల వ్యవసాయ భూమితో పాటు ప్రీతి తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అండగా నిలిచిందని చెప్పారు. అయితే, ప్రస్తుతం ఈ కేసును పూర్తిగా పక్కనపెట్టేశారని ఆరోపించారు. అంతేకాకుండా, తమకు రావాల్సిన పెన్షన్‌ను కూడా స్థానిక అధికారులు నిలిపివేశారని, కేటాయించిన స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు సాయం అడిగినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జగన్ దృష్టికి తీసుకెళ్లారు. సీబీఐ విచారణ వేగవంతమయ్యేలా తమకు న్యాయ సహాయం అందించాలని వారు కోరారు. బాధిత తల్లిదండ్రుల గోడును సావధానంగా విన్న జగన్, సుగాలి ప్రీతి కుటుంబానికి అన్ని విధాలా న్యాయ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ తరపున లీగల్ సపోర్ట్ ఇస్తామని, భవిష్యత్తులోనూ ఆ కుటుంబానికి వైసీపీ అండగా ఉంటుందని జగన్ భరోసా కల్పించారు.

## అంతరిక్షంలోకి కృత్రిమ మానవ పిండాలను పంపిన చైనా

చైనా: మానవ భవిష్యత్తు, అంతరిక్ష పరిశోధనల చరిత్రలో చైనా ఒక కీలక ముందడుగు వేసింది. తొలిసారిగా మానవ కృత్రిమ పిండాలను అంతరిక్షంలోకి పంపి, వాటి అభివృద్ధిపై ఒక సంచలన ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. మే 10న లాంగ్ మార్చ్ 7 రాకెట్ ద్వారా ప్రయోగించిన తియాన్‌జౌ-10 మిషన్, ఈ కృత్రిమ పిండాలను తియాన్‌గాంగ్ స్పేస్ స్టేషన్‌కు విజయవంతంగా చేర్చింది. అంతరిక్ష కేంద్రంలో సూక్ష్మ గురుత్వాకర్షణ (మైక్రోగ్రావిటీ) వాతావరణంలో ఈ పిండాల నమూనాలు సుమారు 5 రోజుల పాటు అభివృద్ధి చెందాయి. అనంతరం, తదుపరి విశ్లేషణ కోసం వాటిని ప్రత్యేక పద్ధతిలో భద్రపరిచారు. ఇదే సమయంలో భూమిపై కూడా కొన్ని నమూనాలను పెంచి, అంతరిక్షంలోని వాటితో పోల్చి చూడనున్నారు. ఈ ప్రయోగంలో భాగంగా జెబ్రాఫిష్, ఎలుకల పిండాలను కూడా పంపారు. అయితే, ఇవి నిజమైన మానవ పిండాలు కావని చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ పరిశోధకులు స్పష్టం చేశారు. మానవ మూల కణాల నుంచి ప్రయోగశాలలో సృష్టించిన ఈ నమూనాలు, పిండం అభివృద్ధిలోని తొలి దశలను (సుమారు 14-21 రోజులు) మాత్రమే పోలి ఉంటాయని, ఇవి శిశువుగా మారే అవకాశం లేదని తేల్చి చెప్పారు. అంతరిక్షంలో ఉండే తీవ్రమైన రేడియేషన్, గురుత్వాకర్షణ లేకపోవడం వంటి పరిస్థితులు మానవ పునరుత్పత్తిపై ఎలాంటి ప్రభావం చూపుతాయో తెలుసుకోవడమే ఈ ప్రయోగం ముఖ్య ఉద్దేశం. భవిష్యత్తులో చంద్రుడు, అంగారకుడిపై మానవ కాలనీలు ఏర్పాటు చేయాలన్నా, సుదీర్ఘ అంతరిక్ష ప్రయాణాలు చేపట్టాలన్నా ఈ తరహా పరిశోధనలు అత్యంత కీలకం కానున్నాయి. ఈ ప్రయోగం ఫలితాలు, అంతరిక్షంలో మానవ మనుగడకు సంబంధించిన అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వగలవని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

## ప్రధాని మోదీతో కేరళ నూతన సీఎం సతీశన్ తొలి భేటీ

ఢిల్లీ: కేరళ నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వి.డి. సతీశన్ నేడు ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో తొలిసారి సమావేశమయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి ఘన విజయం సాధించిన తర్వాత కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు నెలకొల్పుకునే దిశగా ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ప్రధాని కార్యాలయంలో సుమారు 20 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరుతూ సీఎం సతీశన్.. ప్రధానికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సమావేశంలో కేరళ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. జయతిలక్ కూడా పాల్గొన్నారు. దశాబ్ద కాలం పాటు అధికారంలో ఉన్న పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్‌ను ఓడించి యూడీఎఫ్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ఈ భేటీ జరగడం రాజకీయంగా ఆసక్తి రేపింది. మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక సహాయం, పెండింగ్‌లో ఉన్న రైల్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. అయితే, భేటీ అనంతరం బయటకు వచ్చిన సతీశన్.. చర్చల వివరాలను వెల్లడించలేదు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీ వచ్చిన ఆయన, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, హోంమంత్రి అమిత్ షా, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లతో కూడా సమావేశం కానున్నారు.

## కర్ణాటక సరిహద్దులో.. 2 బ్రిడ్జి కమ్ బరాజ్‌లు!

హైదరాబాద్: తెలంగాణ--కర్ణాటక సరిహద్దులో రెండు బ్రిడ్జి కమ్ బరాజ్‌లను సంయుక్తంగా నిర్మించాలనే ప్రతిపాదనలపై ఉభయ రాష్ట్రాల మధ్య సంప్రదింపులు ప్రారంభమయ్యాయి. కొల్హార్, కొర్తకుండ వద్ద కృష్ణా నదిపై 1.08 టీఎంసీల సామర్థ్యంతో ఒక బ్రిడ్జి కమ్ బరాజ్.. తంగడగి గ్రామం వద్ద భీమా నదిపై 1 టీఎంసీ సామర్థ్యంతో మరో బ్రిడ్జి కమ్ బరాజ్ నిర్మించాలనే ప్రతిపాదనలపై రాష్ట్ర సచివాలయంలో రెండు రాష్ట్రాల మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కర్ణాటక చిన్న నీటిపారుదల శాఖ మంత్రి బోసురాజు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. జూరాల ప్రాజెక్టుకు సుమారు 30 కి.మీ.ల ఎగువన కొల్హార్, కొర్తకుండ వద్ద ఒక బరాజ్, కృష్ణా ప్రధాన పాయలో భీమా నది కలిసే ప్రాంతానికి ఎగువన తంగడగి వద్ద మరో బరాజ్ నిర్మించాలనే ప్రతిపాదనలపై కర్ణాటక అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ బరాజ్‌ల నిర్మాణంతో రెండు రాష్ట్రాలకు ప్రయోజనం కలుగుతుందని కర్ణాటక మంత్రి చెప్పారు. బరాజ్‌ల కుడి వైపు నుంచి కర్ణాటక, ఎడమ వైపు నుంచి తెలంగాణ.. నీళ్లను మళ్లించుకోవచ్చని, వేసవిలో తాగునీటి అవసరాల కోసం పంపింగ్ చేసుకోవచ్చని సూచించారు. అయితే ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రజా ప్రతినిధుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో సమగ్ర అధ్యయనం కోసం నీటిపారుదల శాఖ కార్యదర్శి, ఈఎన్‌సీ (జనరల్), ఇతర నిపుణులతో ఒక కమిటీ వేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. రెండు రాష్ట్రాలకు ప్రయోజనం కలిగించే నిర్ణయం తీసుకుంటామని, ఈ మేరకు ఒప్పందం చేసుకుంటామని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలగకుండా ప్రతిపాదనలను కర్ణాటక మంత్రికి వివరించామని ఉత్తమ్ మీడియాకు తెలిపారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే ప్రతిపాదనలను ఆ రాష్ట్రం ముందు ఉంచినట్టు వెల్లడించారు. ఈ చర్చల్లో సాధించిన పురోగతిని సీఎం రేవంత్‌రెడ్డికి వివరించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కృష్ణా, భీమా నదులపై బరాజ్‌లు నిర్మిస్తే దిగువన ఉన్న జూరాల ప్రాజెక్టుకు వరదలు లేనప్పుడు వచ్చే రీజనరేటెడ్ నీళ్ల ప్రవాహానికి అడ్డంకి ఏర్పడుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆందోళన వ్యక్తం చేసినట్టు తెలిసింది. ప్రధానంగా బీమా నదిపై ఇప్పటికే కర్ణాటక ఇబ్బడిముబ్బడిగా ప్రాజెక్టులు నిర్మించడంతో జూరాల ప్రాజెక్టుకు వరద తగ్గిపోయిందని ఆయన అన్నారు. కృష్ణా, భీమా నదులపై ఎగువన కర్ణాటకలో ఇప్పటికే కట్టిన ప్రాజెక్టులతో వర్షాభావ సంవత్సరాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు కరువు పీడిత మక్తల్ నియోజకవర్గానికి తాగు, సాగునీటి సరఫరా కోసం ఈ రెండు బరాజ్‌లను నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి వాకిటి శ్రీహరి కోరారు. కర్ణాటకలోని ఆల్మట్టి బరాజ్ ఎత్తు పెంచడానికి ఆ రాష్ట్రం తీసుకుంటున్న చర్యలతో తమ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోందని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు పలువురు కర్ణాటక మంత్రిని నిలదీసినట్టు తెలిసింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతాంగానికి కీలకమైన ఆర్డీఎస్ ఆధునికీకరణ ప్రాజెక్టుకు కర్ణాటక సహకరించడం లేదని ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేయగా, ఈ విషయంలో ఏపీ సహకరించడం లేదని కర్ణాటక మంత్రి బదులిచ్చారు. ప్రాజెక్టు పనులకు అవసరమైన నిధులు విడుదల చేస్తే సహకరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో రాయచూర్ ఎంపీ జి.కుమార్‌నాయక్, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, రాయచూర్ రూరల్ ఎమ్మెల్యే బసన్నగౌడ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మేఘారెడ్డి, శివకుమార్‌రెడ్డి, వంశీకృష్ణ, నీటిపారుదల శాఖ కార్యదర్శి ఇ.శ్రీధర్, సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తుతున్న తిరుమల..
## కిలోమీటర్ల మేర క్యూలైన్లు

తిరుపతి: వేసవి సెలవులు ముగుస్తుండటంతో తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. స్వామి వారి దర్శనం కోసం భక్తులు పోటెత్తుతున్నారు. ఈ ఉదయం 7 గంటల సమయానికే ఉచిత సర్వదర్శనం కోసం వచ్చిన భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోయి, క్యూలైన్లు శిలాతోరణం వరకు కిలోమీటర్ల మేర విస్తరించాయి. ఉదయం 8 గంటల తర్వాత క్యూలైన్లలోకి ప్రవేశించిన భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి దాదాపు 18 నుండి 24 గంటల సుదీర్ఘ సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. అలాగే రూ.300 శీఘ్రదర్శనానికి 3 నుండి 5 గంటలు, సర్వదర్శనం టోకెన్లు ఉన్న భక్తులకు 4 నుండి 6 గంటల సమయం పడుతోందని పేర్కొన్నారు. మరోవైపు, నిన్న ఒక్కరోజే మొత్తం 89,399 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారికి 49,985 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీకి రూ.4.92 కోట్ల ఆదాయం సమకూరింది. నిన్న రికార్డు స్థాయిలో భక్తులకు 4.88 లక్షల లడ్డూలను విక్రయించారు. అలాగే తిరుమలలోని టీటీడీ అంబులెన్స్, ఆసుపత్రి కేంద్రాలలో నిన్న 3,751 మంది భక్తులు వైద్య చికిత్సలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

## మే 27, 28 తేదీల్లో 'హైబ్రిడ్ పద్ధతిలో డిజిటల్ మహానాడు'

మొదటి పేజి తరువాయి

డిజిటల్ సాంకేతికత ద్వారా అనుసంధానించి, లక్షలాది మంది కార్యకర్తలను భాగస్వాములను చేయనున్నారు. 'స్త్రీశక్తి'ని ప్రధాన ఇతివృత్తంగా తీసుకుని ఈ మహానాడు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రధాని పిలుపుతో ప్రణాళికలో మార్పు

వాస్తవానికి ఈ ఏడాది మహానాడును నెల్లూరులో మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించాలని టీడీపీ మొదట ప్రణాళిక రచించింది. అయితే, పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దేశ పౌరులు ఖర్చులు తగ్గించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును స్ఫూర్తిగా తీసుకున్నట్లు పల్లా శ్రీనివాస రావు వివరించారు. దేశ యోగక్షేమాలను దృష్టిలో ఉంచుకుని, భారీ ఖర్చుతో కూడిన భౌతిక కార్యక్రమాన్ని రద్దు చేసుకుని, హైబ్రిడ్ విధానంలో నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మార్పు ద్వారా ఆదా అయిన నిధులను పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తామని తెలిపారు. ఈ నిర్ణయం దేశం కోసం టీడీపీ వేస్తున్న డిజిటల్ అడుగులకు నిదర్శనమని ఆయన అభివర్ణించారు.

లోకేష్ మార్క్.. డిజిటల్ విప్లవం

ఈ హైబ్రిడ్ మహానాడు ఆలోచన వెనుక పార్టీ యువ నాయకుడు, హార్వర్డ్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి నారా లోకేష్ దార్శనికత ఉందని పల్లా తెలిపారు. ఆయన అనుభవం, సాంకేతిక పరిజ్ఞానంతో తెలుగుదేశం పార్టీని డిజిటల్ యుగంలోకి నడిపిస్తున్నారని కొనియాడారు. సుమారు రెండు వేల క్లస్టర్ల ద్వారా లక్షలాది మంది కార్యకర్తలను ఏకకాలంలో అనుసంధానించడం ఒక ప్రాంతీయ పార్టీకి రికార్డు అని, ఇది దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మక ఘట్టంగా నిలిచిపోతుందని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ నిర్వహించనున్న ఈ హైబ్రిడ్ మహానాడుపై ఇతర రాజకీయ పార్టీల్లోనూ తీవ్ర ఆసక్తి నెలకొందని ఆయన వ్యాఖ్యానించారు.

హైబ్రిడ్ మహానాడు ఇలా..

మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు, నారా లోకేష్ సహా ముఖ్య నేతలు పరిమిత సంఖ్యలో భౌతికంగా పాల్గొంటారు. రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 1,848 క్లస్టర్ల వద్ద భారీ ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి, కేంద్ర కార్యాలయంలో జరిగే కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. ప్రతి క్లస్టర్ నుంచి ఎంపిక చేసిన కార్యకర్తలు, నేతలు నేరుగా చంద్రబాబు, లోకేష్‌లతో మాట్లాడే అవకాశం కల్పిస్తారు. దీనివల్ల ప్రతి కార్యకర్త నేరుగా మహానాడులో పాల్గొన్న అనుభూతి పొందుతాడని పార్టీ భావిస్తోంది. గతంలో వేలాది మంది మాత్రమే పాల్గొనే అవకాశం ఉండగా, ఈసారి లక్షలాది మందికి మహానాడు చేరువ కానుంది.

### స్త్రీశక్తి, ఇతర అంశాలపై చర్చ

ఈ ఏడాది మహానాడులో 'స్త్రీశక్తి' ప్రధాన అంశంగా ఉండనుంది. మహిళా సంక్షేమం కోసం టీడీపీ గతంలో చేసిన కృషి, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించనున్నారు. దీంతో పాటు 'కాక్రోచ్ జనతాపార్టీ' వంటి రాజకీయ అంశాలు, ఆరోగ్యకరమైన సోషల్ మీడియా వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలపై కూడా చర్చలు, తీర్మానాలు ఉంటాయని పల్లా శ్రీనివాస రావు తెలిపారు.

### సర్వం సిద్ధం.. కట్టుదిట్టమైన ఏర్పాట్లు

ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మహానాడు కార్యక్రమాలు జరుగుతాయి. ప్రతి క్లస్టర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి, 'మా తెలుగుతల్లికి మల్లెపూదండ' గీతాలాపనతో కార్యక్రమాలు ప్రారంభిస్తారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని, గత 10 రోజులుగా తాను కేంద్ర కార్యాలయం నుంచే ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నానని పల్లా వివరించారు. కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, తెలుగు జాతి గర్వించే ఈ పసుపు పండుగను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ఆడబిడ్డలతోనే మా ప్రభుత్వం ఏర్పడింది

మొదటి పేజి తరువాయి

స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీలు) మహిళలను పారిశ్రామిక రంగంలోకి తీసుకురావడంలో భాగంగా మహిళల ఆధ్వర్యంలో రైస్ మిల్లుల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ఇందుకోసం అవసరమైన భూమి, బ్యాంకు రుణాలు, ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తుంది. మహిళా సంఘాలు మండలాల్లో గోడౌన్లు, లాజిస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవాలి. వీటి కోసం వంద ఎకరాల వరకు భూములు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రైస్ మిల్లులు, గోడౌన్ల కోసం సున్నా వడ్డీతో బ్యాంక్ లింకేజీ ఏర్పాటు చేసి కావాల్సిన రుణాలను మంజూరు చేస్తాం. అలాగే మహిళా సంఘాలతో మహిళా శక్తి సూపర్ బజార్లు కార్పొరేట్ తరహాలో ఏర్పాటు చేస్తాం. ఈ బజార్లలో రాష్ట్ర ప్రభుత్వం కూడా వాటాదారుగా ఉంటుంది. వీటిల్లో నాణ్యమైన వస్తువులు దొరికేలా చూడాలి. పట్టణ ప్రాంతాల్లో వీటి కోసం ప్రభుత్వ భూములను చాలా తక్కువ ధరకు లీజుకు ఇస్తాం. ఇవి దేశంలోనే బెస్ట్ సూపర్ బజార్లుగా తయారు కావాలి. డీమార్ట్, బిగ్ బజార్‌ల కంటే బెస్ట్‌గా మహిళా శక్తి సూపర్ బజార్లు ఉండాలి..' అని సీఎం అన్నారు.

తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తమ ప్రభుత్వం ఏర్పడిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. మళ్లీ ఈ సర్కార్‌ను అధికారంలోకి తీసుకువచ్చే శక్తి మహిళలకు ఉందని అన్నారు. రాష్ట్ర మహిళా శక్తిని దేశానికి ఆదర్శంగా నిలబెట్టాలనేది తమ ప్రభుత్వ సంకల్పమని, మారుమూల గ్రామాల్లోని మహిళలు కూడా ఆర్థికంగా నిలబడాలన్నదే తమ ప్రయత్నమని చెప్పారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని అన్నారు. 'మహిళలు ఆర్థికంగా నిలబడితే కుటుంబం నిలబడుతుంది.. కుటుంబం నిలబడితే గ్రామం బలపడుతుంది, గ్రామం బలపడితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడు రాష్ట్రం ఆర్థికంగా నిలబడుతుంది. ఈ దిశలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తోంది..' అని అన్నారు. సోమవారం సచివాలయంలో..ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాల ప్రారంభం సందర్భంగా..8 వేల ఇందిరా స్త్రీ శక్తి భవనాల నిర్మాణానికి సీఎం స్విచ్ నొక్కి వర్చువల్‌గా శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

5వ తేదీన మహిళలకు మరో 553 బస్సులు

'మహిళలను బస్సుల యజమానులను చేయాలని వెయ్యి బస్సులు కొనుగోలు చేసి ఆర్?టీసీకి అద్దెకు ఇచ్చాం. అదే విధంగా జూన్ 5న పరేడ్ గ్రౌండ్స్‌లో మహిళా సంఘాల ద్వారా నడిచే మరో 553 బస్సులను ప్రారంభిస్తున్నాం.

మిల్లుల గోడౌన్లలో ధాన్యం నిల్వ చేయం

భవిష్యత్తులో మిల్లుల గోడౌన్లలో ధాన్యం నిల్వలు పెట్టం. మహిళా ఎస్‌హెచ్‌జీలు వద్దు కొనుగోలు చేసి బియ్యం ప్రభుత్వానికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. ఆడబిడ్డలు ప్రతి గింజకు జవాబుదారీగా ఉంటారు.

ఇకపై రూ.10 లక్షల వరకు బ్యాంక్ లింకేజీ రుణాలు

సోలార్ ఎనర్జీ అనగానే అదానీ, అంబానీ గుర్తుకు వస్తారు. అలాంటిది రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్లను మహిళా సంఘాలతో ఏర్పాటు చేయిస్తోంది. రిలయన్స్ వాళ్లు చేసే పెట్రోల్ బంక్ వ్యాపారాన్ని కూడా మహిళా స్వయం సహాయ సంఘాలతో చేయిస్తున్నాం. మహిళలకు సంబంధించి రూ. 5 లక్షల వరకున్న బ్యాంక్ లింకేజీ లోన్లను రూ.10 లక్షలకు పెంచుతున్నాం. మహిళలు తాము తీసుకున్న ప్రతి రూపాయిని నిక్కచ్చిగా చెల్లించి ముందుకు వెళ్తున్నారు. లోన్లు తీసుకున్న వ్యాపారులు మాత్రం ఎగ్గొట్టి పారిపోతున్నారు..' అని ముఖ్యమంత్రి అన్నారు.

## వికసిత భారత్ లక్ష్యానికి
## ఈ 12 ఏళ్ల పాలనే పునాది

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నిన్నటితో 12 సంవత్సరాలు పూర్తయింది. ఈ దశాబ్ద కాలానికి పైబడిన ప్రస్థానాన్ని సుపరిపాలన, అభివృద్ధి, జాతీయ పరివర్తనకు చిరునామాగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభివర్ణించింది. ఈ మైలురాయిని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా భారీ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. తమ ప్రభుత్వం సాధించిన '22 ముఖ్యమైన విజయాలను' ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు కేంద్ర మంత్రులు, బీజేపీ ముఖ్యమంత్రులు, ఎంపీలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ 12 ఏళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల విస్తరణ, ఆర్థిక సంస్కరణలు, డిజిటల్ పాలన, విదేశాంగ విధానంలో సాధించిన విజయాలు, సామాజిక రంగంలో చేపట్టిన కార్యక్రమాలను ఈ ప్రచారం ద్వారా ప్రజలకు వివరించనున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ 12 ఏళ్ల ప్రస్థానాన్ని 'సంకల్పం నుంచి సాఫల్యం వరకు' సాగిన యాత్రగా అభివర్ణించారు. "2014 మే 26న ప్రారంభమైన ఈ శకం కేవలం ప్రభుత్వ మార్పు కాదు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం తిరిగి పొందిన ఆత్మవిశ్వాసం, సాంస్కృతిక పునరుజ్జీవనానికి చారిత్రక ఘట్టం" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' అనే మంత్రంతో పాటు అంత్యోదయ స్ఫూర్తితో ప్రభుత్వం పాలన సాగించిందని, సామాన్యుడి జీవితంలో మార్పు తెచ్చిందని అన్నారు. 'వికాస్ భీ, విరాసత్ భీ' (అభివృద్ధి, వారసత్వం) రెండింటినీ సమతుల్యం చేశారని, ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపడం ద్వారా దేశం ఇప్పుడు మరింత సురక్షితంగా ఉందని తెలిపారు. 2047 నాటికి 'వికసిత భారత్' నిర్మాణానికి ఈ 12 ఏళ్ల పాలనే బలమైన పునాది అని ఆయన పేర్కొన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ.. 2014 మే 26న భారతదేశ అభివృద్ధి, నాగరిక ప్రస్థానంలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైందని అన్నారు. "ఆర్థికాభివృద్ధి, సామాజిక సంక్షేమం నుంచి ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ పరివర్తన వరకు, మౌలిక సదుపాయాల నుంచి బలమైన జాతీయ భద్రత వరకు ప్రతి రంగంలోనూ దేశం అపూర్వమైన వేగంతో పురోగమించింది" అని ఆయన వ్యాఖ్యానించారు. దేశ వృద్ధి ఇప్పుడు మరింత విస్తృతమైనదిగా, సమ్మిళితమైనదిగా మారిందన్నారు. దశాబ్దాలుగా తెరమరుగైన కోట్లాది మంది ప్రజలు దేశాభివృద్ధిలో భాగస్వాములయ్యారని, మోదీ ఒక నిజమైన 'ప్రధాన్-సేవక్' అని కొనియాడారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. గడిచిన 12 ఏళ్లు సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి అంకితమైనవని అన్నారు. ఒకప్పుడు దేశం ఎదుర్కొన్న 'విధానాల పక్షవాతం' నుంచి బయటపడి 'సంస్కరణ, పనితీరు, పరివర్తన' మంత్రంతో ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ కాలాన్ని భారతదేశ పునర్నిర్మాణానికి, ప్రజా సంక్షేమానికి ఒక 'స్వర్ణయుగం'గా అభివర్ణించారు. జన్ ధన్ ఖాతాల నుంచి ఆయుష్మాన్ భారత్ వరకు, పీఎం ఆవాస్ యోజన నుంచి డిజిటల్ ఇండియా వరకు ఎన్నో పథకాలతో ప్రధాని మోదీ అభివృద్ధి, సంక్షేమాలలో కొత్త అధ్యాయాన్ని లిఖించారని ప్రశంసించారు.

## ప్రధాని మోదీకి సీఎం విజయ్ లేఖ..?

మేకెదాటు దగ్గర కర్ణాటక ప్రభుత్వం డ్యామ్ నిర్మించాలని చూస్తోంది. ఈ ప్రతిపాదనను తిరస్కరించాలని సీఎం విజయ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. కర్ణాటక అక్కడ భూమి పూజకు ఏర్పాట్లు చేస్తోందని లేఖలో పేర్కొన్నారు. కావేరీ నీటి వివాద ట్రైబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను కర్ణాటక ఉల్లంఘిస్తోందని విజయ్ ఆరోపించారు. ఈ ఆదేశాలను గతంలో సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని తెలిపారు. ఎగువన ఉన్న రాష్ట్రాలు దిగువ రాష్ట్రాల అనుమతి లేకుండా కొత్తగా ఎలాంటి జలాశయాలు నిర్మించొద్దని పేర్కొన్నారు. తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల అంగీకారం కర్ణాటకకు తప్పనిసరని వివరించారు. ట్రైబ్యునల్ అనుమతించిన ప్రాజెక్టుల జాబితాలో మేకెదాటు లేదని సీఎం విజయ్ పేర్కొన్నారు. కావేరీ బేసిన్‌లో ఇప్పటికే నీటి కొరత ఉందని లేఖలో రాశారు. ఉన్న నీటిని ఇప్పటికే అన్ని రాష్ట్రాల కు కేటాయించారని తెలిపారు. ఇప్పుడు కొత్తగా భారీ జలాశయం నిర్మించడం సుప్రీంకోర్టు తీర్పును ధిక్కరించడమే అవుతుందని హెచ్చరించారు. కాగా, త్వరలోనే విజయ్ ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసే అవకాశం ఉంది.

## గోదావరి, కృష్ణమ్మ వెలవెల అని పాడుకోవాల్సిన దుస్థితి వచ్చింది

మొదటి పేజి తరువాయి

'మా తెలుగు తల్లి' గేయంలో.. గోదావరి, కృష్ణమ్మల 'గలగల'లు అని ఎంతో గర్వంగా పాడుకుంటాం. కానీ, నేడు పరిశ్రమల వ్యర్థాలతో నదులు మురికికూపాలుగా మారుతున్న తీరు చూస్తుంటే.. భవిష్యత్తులో గోదావరి, కృష్ణమ్మ 'వెలవెల' అని పాడుకోవాల్సిన దుస్థితి కనిపిస్తోంది" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. పవన్ కల్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అటు రాజకీయ, ఇటు సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. పరిశ్రమల నుంచి వెలువడుతున్న విష వ్యర్థాలు నేరుగా పవిత్ర గోదావరి నదిలో కలవడం పట్ల పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నదిలోని కలుషిత నీటి నమూనాలను (శాంపిల్స్) తక్షణమే సేకరించి ల్యాబ్ పరీక్షలకు పంపాలని అధికారులను ఆదేశించారు. ఆ నివేదికలు చేతికి వచ్చిన వెంటనే పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించిన ఫ్యాక్టరీలపై కఠినమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. నదులను కలుషితం చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు. దశాబ్దాలుగా నగరానికి శాపంగా మారిన ఈ కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని పవన్ తెలిపారు. ఇందులో భాగంగానే గోదావరి కాలుష్య నివారణ కోసం ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం అధికారికంగా ప్రకటించారు. ఈ టాస్క్‌ఫోర్స్ నదిలోకి వ్యర్థాల విడుదలను నిరంతరం పర్యవేక్షిస్తుందని, కాలుష్య నియంత్రణ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించినా పారిశ్రామికవేత్తలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేలా వ్యవస్థను బలోపేతం చేయనున్నట్లు స్పష్టం చేశారు.

## కర్ణాటక పీఠంపై ఉత్కంఠ..
## డీకే శివకుమార్ వైపు ప్రియాంక మొగ్గు?

కర్ణాటక : కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలు మళ్లీ జోరందుకున్నాయి. ప్రస్తుత సీఎం సిద్ధరామయ్య స్థానంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టాలని అధిష్ఠానం యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ఢిల్లీలో కీలక నేతల మధ్య సుదీర్ఘ చర్చలు నడుస్తున్నట్లు తెలుస్తోంది.

### ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతల హడావుడి

కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌లు ఢిల్లీ చేరుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ వీరితో విడివిడిగా సమావేశమైనట్లు సమాచారం. 2028 ఎన్నికల లోపు ఇద్దరు నేతల మధ్య విభేదాలు పార్టీని దెబ్బతీయకుండా చూడాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు టాక్. డీకే శివకుమార్‌కు సీఎం పదవి ఇవ్వాలని ప్రియాంకా గాంధీ గట్టిగా పట్టుబడుతున్నట్లు కాంగ్రెస్ వర్గాల ద్వారా తెలుస్తోంది. రాబోయే 72 గంటల్లో దీనిపై స్పష్టత వచ్చే ఛాన్స్ ఉందని భావిస్తున్నారు. ఊహాగానాలు సహజమేనని సిద్ధరామయ్య కొట్టిపారేయగా మంచి రోజులు వస్తాయని డీకే శివకుమార్ వ్యాఖ్యానించడం గమనార్హం.

### మార్పునకు కారణాలు

సిద్ధరామయ్య వయస్సు 2028 నాటికి 80 ఏళ్లకు చేరుకుంటుంది. ప్రభుత్వ పాలనపై అసంతృప్తి, వ్యతిరేకత పెరుగుతోందని సర్వేలు చెబుతున్నట్లు టాక్ నడుస్తోంది. సిద్ధరామయ్యకు అహింద (వెనుకబడిన, దళిత, మైనారిటీ) వర్గాల మద్దతు బలంగా ఉంది. అందుకే ఆయన్ను నొప్పించకుండా రాజ్యసభ సీటు ఇచ్చి కుమారుడికి మంత్రి పదవి ఇవ్వాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

### డీకే శివకుమార్‌కు ఉన్న బలాలు

డీకే శివకుమార్‌కు వొక్కలిగ సామాజికవర్గంలో మంచి పట్టు ఉంది. ఆయన్ను సీఎం చేస్తే జేడీఎస్, బీజేపీ ఓటు బ్యాంకును దెబ్బతీయొచ్చని కాంగ్రెస్ అంచనా వేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన కేపీసీసీ అధ్యక్షుడిగా, డిప్యూటీ సీఎంగా రెండు కీలక పదవుల్లో ఉన్నారు. అయితే ఆయనపై ఉన్న అవినీతి ఆరోపణలు ప్రతిపక్షాలకు ఆయుధంగా మారే ప్రమాదం కూడా ఉందనే చర్చ నడుస్తోంది.

## పుణ్యం మాట దేవుడెరుగు..
## రోగాలు మాత్రం కచ్చితంగా వస్తాయి: పవన్ కల్యాణ్

రాజమండ్రి: రాజమండ్రిలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రెండో రోజు కూడా క్షేత్రస్థాయిలో కాలుష్య పరిస్థితిపై తనిఖీలు చేపట్టారు. వెంకటనగరం సమీపంలోని ఆంధ్ర పేపర్ మిల్స్ నుంచి పారిశ్రామిక వ్యర్థాలు నదిలో కలిసే ప్రాంతాన్ని ఆయన బోటులో వెళ్లి స్వయంగా పరిశీలించారు. అక్కడ అధికారులతో నీటి నమూనాలను (శాంపిల్స్) సేకరింపజేశారు. ఈ సందర్భంగా పవన్ తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. "పవిత్ర గోదావరిలో పారిశ్రామిక వ్యర్థాలు కలవడం దారుణం. పుష్కరాల వేళ ఈ నీటిలో స్నానం చేస్తే పుణ్యం మాట దేవుడెరుగు... రోగాలు మాత్రం కచ్చితంగా వస్తాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఏలూరులో తాగునీటి కాలుష్యం కారణంగా జరిగిన ప్రమాదాలను గుర్తు చేస్తూ, రాష్ట్ర ప్రగతికి పరిశ్రమలు ఎంత అవసరమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ కాలుష్య సమస్యపై త్వరలోనే అసెంబ్లీ, కేబినెట్ సమావేశాల్లో చర్చిస్తామన్నారు. పుష్కరాల రేవులను కేవలం అందంగా తీర్చిదిద్దడమే కాదు, నది కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా ఉందని మంత్రి కందుల దుర్గేష్‌ను ఉద్దేశించి పవన్ అన్నారు. పేపర్ మిల్స్ కాలుష్యంపై తాము నిఘా ఉంచామని, అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నామని చెప్పారు.

## రూ.వెయ్యి కోట్ల స్కామ్.. ప్రభుత్వ భూములు
## ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు: హరీశ్‌రావు

హైదరాబాద్: రూ.వెయ్యి కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. శంషాబాద్ మండలం పెద్దషాపూర్‌లో 170 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదని ఆర్డీవో పేర్కొన్న నాలుగు రోజుల వ్యవధిలో అక్కడి తహసీల్దార్ పట్టా భూమిగా ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. రూ.వెయ్యి కోట్ల స్కామ్ జరిగితే.. తహసీల్దార్‌ను బదిలీ చేసి చేతులు దులిపేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, నేతలు ఎల్.రమణ, ముఠా గోపాల్‌తో కలిసి హరీశ్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు.

### అంత ధైర్యం తహసీల్దార్‌కు ఎక్కడిది?

"పెద్దషాపూర్‌లో 170 ఎకరాలు ప్రభుత్వ భూమి అని ఆర్డీవో స్పష్టంగా హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. దానికి భిన్నంగా పట్టా భూమిగా పేర్కొంటూ రాత్రికి రాత్రే భూభారతిలో ప్రైవేటు భూమిగా చేర్చారు. ఆర్డీవో ఆదేశాలను ధిక్కరించి ఆర్డర్ ఇచ్చే ధైర్యం తహసీల్దార్‌కు ఎక్కడిది? ప్రైవేటు వ్యక్తులకు భూములను ధారాదత్తం చేస్తే ఆయన్ను కాపాడుతోంది ఎవరు? తహసీల్దార్‌పై గతంలో ఏసీబీ దాడులు జరిగినా చర్యలు తీసుకోలేదు. దీని వెనుక ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన వ్యక్తి ఉన్నారు.

భూభారతిలో ఎంట్రీ జరగాలంటే కలెక్టర్, సీసీఎల్ఏ అనుమతి ఉండాలి. దీని వెనుక ప్రభుత్వ పెద్దలు ఎవరున్నారు? ఉన్నతాధికారుల ప్రమేయం లేకుండా శంషాబాద్‌లో రూ.కోట్ల విలువైన 170 ఎకరాల భూమిని కట్టబెట్టే చేసే ధైర్యం తహసీల్దార్‌కు ఉంటుందా? ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరిపించాలి. తహసీల్దార్‌ను డిస్మిస్ చేయాలి. ఆ భూములను వెంటనే భూభారతిలో నిషేధిత జాబితాలో చేర్చాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## నివాస ప్రాంతాల వద్ద చికెన్ వ్యర్థాల దుర్గంధంతో అల్లాడుతున్న ప్రజలు, అధికారులారా స్పందించండి!



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయప్రతినిధి )నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రం లో నివాస గృహాలకు, ఊరి మురికి కాలువకు అతి సమీపంలో చికెన్ సెంటర్ల నిర్వాహకులు కోడి వ్యర్థాలను విచ్చలవిడిగా పడేస్తుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం చికెన్ అమ్మగా మిగిలిన వ్యర్థాలను, వ్యర్థ పదార్థాలను తెచ్చి ఇక్కడ పారేసి వెళ్తుండటం వల్ల ఆ ప్రాంతమంతా ఘోరమైన దుర్గంధం (కుళ్లిపోయిన వాసన) వెదజల్లుతోంది.దీనివల్ల చుట్టుపక్కల ఇళ్లలో నివసించే ప్రజలు కనీసం ప్రశాంతంగా గాలి పీల్చలేని, ఇంట్లో ఉండలేని నరకప్రాయమైన పరిస్థితిని అనుభవిస్తున్నారు.ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు బహిరంగంగా పడేస్తున్న ఈ మాంసం వ్యర్థాల వల్ల పెద్ద ఎత్తున ఈగలు, దోమలు, కుక్కలు మరియు పందులు ఆ ప్రాంతానికి చేరుకుంటున్నాయి. వర్షాకాలం మరియు ఎండ తీవ్రతకు ఈ వ్యర్థాలు మరింత కుళ్లిపోయి, భయంకరమైన అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే ఈ ప్రాంతంలో చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్రమైన వాంతులు, విరేచనాలు, జ్వరాలు మరియు శ్వాసకోశ సంబంధిత రోగాల బారిన పడుతున్నారు.నిబంధనలకు విరుద్ధంగా, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ఇలా వ్యర్థాలను పడేస్తున్న చికెన్ సెంటర్ల యాజమాన్యాలపై స్థానిక అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.నివాస ప్రాంతాల వద్ద పేరుకుపోయిన ఈ వ్యర్థాలను వెంటనే తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలి.భవిష్యత్తులో ఎవరైనా ఇలా బహిరంగంగా వ్యర్థాలను పడేస్తే వారికి భారీ జరిమానా విధించడంతో పాటు, షాపుల లైసెన్సులు రద్దు చేయాలి.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పంచాయతీ/మున్సిపల్ అధికారులు, మరియు ఆరోగ్య శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు

## మాదాయిపల్లి ఆయిల్ విజయ్ కుమార్ గౌడ్ (రాగి అంబలి)పంపిణి

**-వేసవి కాలం(రాగి అంబలి)తో ఆరోగ్యం సుభిక్షం**

**మానవసేవ యే మాధవసేవ అంటు (రాగి అంబలి)పంపిణి**




నేటిశుభోదయ:తలకొండపల్లి:రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గర మాదాయిపల్లి గ్రామ ఆయిల్ విజయ్ కుమార్ గౌడ్ (విద్యుత్ శాఖ) (రాగి అంబలి) పంపిణి,చేసి వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ... వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆయిల్ శ్రీశైలం గౌడ్, రీపోటర్ విజయ్ యాదవ్,షఫీ,రాఘవేంద్ర ర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరకాల ఆర్డీఓ గా- డీఎస్ వెంకన్న...



హనుమకొండ జిల్లా ప్రతినిధి ( మౌళీ ఆర్షం) నేటి శుభోదయ( మే 26); పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో) గా సీనియర్ అధికారి డిఎస్ వెంకన్న సోమవారం నూతనంగా పదవి బాధ్యతలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా అధికారులను మర్యాదపూర్వకంగా కలిసినట్లు సమాచారం. నూతనంగా బదిలీపై పరకాల ఆర్డిఓ గా వచ్చిన డిఎస్ వెంకన్న ను ఆత్మకూర్ పరకాల దామెర నడి కూడా తాసిల్దార్లు కూడా కలిసినట్లు తెలిసింది. ఆర్డిఓ వెంకన్న గతంలో ఆత్మకూరు తాసిల్దారుగా, స్టేషన్ఘన్పూర్, మహబూబాద,ములుగు డిప్యూటీ కలెక్టర్ , గా పని చేశారు. ఈ అధికారి ఈ ప్రాంతంలో అనేకులకు సుపరిచితులు, ప్రజలతో చనువుగా, ప్రజల సమస్యలు క్షుణ్ణంగా అర్థం చేసుకొని పరిష్కరించే అధికారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆర్డిఓ,డి ఎస్ వెంకన్న పరకాల కు రావడం పై అనేకులు సంతోషిస్తున్నారు. వెంకన్న స్నేహ మిత్ర బృందం కారంపూడి రవీందర్ ,సుతారి మురళీధర్ , ఆకునూరీ మల్లయ్య, పరకాల డివిజన్లోని రేషన్ డీలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు కలిసి అభినందిస్తూ సన్మానిస్తున్నారు


## యువ షూటర్ తనిసికి - సీపీ అభినందనలు..!



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళి ఆర్షం) నేటి శుభోదయ: మే 26;హనుమకొండ జిల్లా కమలాపూర్ ప్రాంతానికి చెందిన యువ షూటర్ సంగేమ్ తనిసి నీ ,వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.క్రీడారంగంలో ప్రతిభ కనబరుస్తూ అందరి ప్రశంసలు అందుకుంటుంది. ఇటీవల పదో తరగతి పూర్తి చేసిన ఆమె షూటింగ్ క్రీడల్లో మరింత నైపుణ్యం సాధించేందుకు నూతన స్పోర్ట్స్ గన్నును కొనుగోలు చేసింది.స్పోర్ట్స్ గన్ వినియోగానికి పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరి కావడంతో సంబంధిత అధికారులతో కలిసి సోమవారం పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ యువ షూటర్ తనిసి కి కొన్ని సూచన చేశారుషూటింగ్ క్రీడ పై ఆమెకు ఉన్న ఆసక్తి ఇప్పటివరకు సాధించిన విజయాలు భవిష్యత్తు లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. చిన్నవయసులోనే క్రీడారంగంలో క్రమశిక్షణతో ముందుకు సాగుతూ ప్రతిభ చాటుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.క్రీడల ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, క్రమశిక్షణ పెరుగుతాయని సీపీ తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర జాతియ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి కమలాపూర్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు . కుటుంబ సభ్యులు, కోచ్ ల సహకారంతో మరింత కష్టపడి ఉన్న స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం యువ షూటర్ సంఘం అభినందిస్తూ ఆమె భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు

# పాలమూరు ప్రాజెక్టులపై సీఎం పర్యటన అంత డ్రామా కప్పటి. పాండురంగారెడ్డి

**పాలమూరు ప్రాజెక్టులపై సీఎం పర్యటన అంతా డ్రామా.. పదేళ్ల 'బీఆర్ఎస్' వంచన, రెండేళ్ల 'కాంగ్రెస్' నిర్లక్ష్యంపై - కప్పాటి పాండురంగా రెడ్డి నిలదీత!**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కపటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...?ఉమ్మడి పాలమూరు జిల్లాను కరువు రహిత జిల్లాగా మారుస్తామంటూ కాలయాపన చేస్తూ, ప్రాజెక్టుల పేరుతో రాజకీయ లబ్ధి పొందుతున్న ఇటు గత బీఆర్ఎస్, అటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల వైఖరిపై రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ నెల 30, 31 తేదీల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టబోయే పాలమూరు ప్రాజెక్టుల సందర్శన కేవలం వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తప్ప, జిల్లాపై ఉన్న ప్రేమతో కాదని స్పష్టమవుతోంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు అధికారంలో ఉండి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రీ-డిజైనింగ్ పేరుతో తొక్కిపెట్టింది మహా వంచన చేసింది. కమీషన్ల కోసం ప్రాజెక్టు అంచనాలను పెంచారే తప్ప, క్షేత్రస్థాయిలో పనులను పూర్తి చేయలేదు. ఆర్డీఎస్ ( ఆర్డీఎస్ ) వంటి కీలక ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి ఉమ్మడి జిల్లా రైతాంగాన్ని నిలువునా ముంచారు. ?కమీషన్ల కక్కుర్తి పడి కరవు జిల్లాకు తీవ్ర అన్యాయం చేసారు. పాలమూరు గుండె నిండా నీళ్లు నింపుతామని చెప్పి, పదేళ్ల పాటు ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకొని వలసల జిల్లాగానే మిగిల్చింది గత ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా గానీ, కేంద్రం నుండి పర్యావరణ, అటవీ అనుమతులు గానీ సాధించడంలో పూర్తిగా విఫలమైంది. గోర నిర్లక్ష్యం చేసింది. ప్రాజెక్టులకు బడ్జెట్లో సరైన నిధులు కేటాయించలేదు. భూసేకరణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. నిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారం ఊసే లేదు.ప్రాజెక్టుల సమగ్ర నివేదికల (డీపీఆర్ ) రూపకల్పనలో, సాంకేతిక లోపాలను సవరించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహించింది. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, శ్రీహరి, ఇప్పటివరకు కేవలం కాగితాల మీద, ఏసీ రూముల్లో సమీక్షలు నిర్వహించారే తప్ప, క్షేత్రస్థాయిలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.?అధికారంలోకి వస్తే శరవేగంగా పనులు పూర్తి చేస్తామని నిరుద్యోగులను, రైతులను నమ్మించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలను ముందు పంపి హడావుడి చేయడం హాస్యాస్పదం. ఇప్పటికైనా ఈ రాజకీయ డ్రామాలను పక్కనబెట్టి... తక్షణమే పాలమూరు ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి, భూసేకరణ పూర్తి చేయాలి, మరియు పెండింగ్ అనుమతులను సాధించాలి. లేనిపక్షంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు, రైతాంగం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయం అని పాండురంగా రెడ్డి హెచ్చరించారు.

## పహాడీ షరీఫ్ 64 డివిజన్‌లో ఘనంగా హెల్త్ కార్డ్, ఆరోగ్యశ్రీ కార్డ్‌ల పంపిణీలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి



( నేటి శుభోదయ మహేశ్వరం మే 26:)ప్రజలందరికీ మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం పహాడీ షరీఫ్ 64 డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ యూసుఫ్ ఖాద్రీ ఆధ్వర్యంలో హెల్త్ కార్డ్ మరియు ఆరోగ్యశ్రీ కార్డ్‌ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం భారంగా మారకూడదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, హెల్త్ కార్డుల ద్వారా ఉచిత వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తోందని అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , అఫ్జల్,భూపాల్ రెడ్డి, ఫాజిల్ ఖాద్రీ, భాను,వసీం, రజనీకాంత్ గౌడ్,నిసార్ హసన్,ఒమర్,హబీబ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద పాల్గొన్నారు....

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలం చింతకుంటపల్లి గ్రామంలో మంగళవారం బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సును గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువతులు, యువకులతో కలిసి బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృతంగా చర్చించారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతే అమ్మాయిలకు, 21 సంవత్సరాలు పూర్తైన తర్వాతే అబ్బాయిలకు వివాహాలు చేయాలని అధికారులు, గ్రామ పెద్దలు సూచించారు.బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు వారి విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. బాలికలకు చదువు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి సమాజంలో ఆత్మవిశ్వాసంతో ఎదగేలా చూడాలని సూచించారు. గ్రామస్థులు బాల్య వివాహాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్, ఉపసర్పంచ్ జిన్నారం సంధ్య, వార్డ్ సభ్యులు బైకని మల్లేష్ యాదవ్, గుండెల జంగయ్య, సల్మా బేగం, పల్లెమోని కళమ్మ, వట్టెల మనీష, గ్రామ సెక్రటరీ మురళి, ఆశ వర్కర్ జ్యోతి, వీవో పద్మతో పాటు గ్రామ మహిళలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై డీఎంహెచ్‌ఓకు బిజెవైఎమ్ వినతి



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట ప్రభుత్వ ఆసుపత్రిని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డీఎంహెచ్ఓ స్వర్ణకుమారి తనిఖీ చేసిన సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలను బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మల్తాంకర్ శివాజీ ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది లేకపోవడం వల్ల రోగులకు సరైన సమయంలో వైద్య సేవలు అందడం లేదని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు చిన్నచిన్న చికిత్సల కోసం కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.అదేవిధంగా ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాలు లేకపోవడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. చాలా కాలంగా అసంపూర్తిగా నిలిచిపోయిన 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. పూర్తి స్థాయిలో డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బందిని నియమించి ఆసుపత్రి సేవలను మెరుగుపరచాలని డీఎంహెచ్ఓ స్వర్ణకుమారిని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## మహేశ్వరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిహెచ్ యాదయ్య దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

**మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సిహెచ్ యాదయ్య**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య దంపతులకు 37వ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ...పెళ్లి అనే బంధంతో ఒక్కటై ఒకరినొకరు అర్థం చేసుకుంటూ కలకాలం హాయిగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ .. మరో వసంతం పూర్తి చేసుకున్న మీ అపురూప జంట మరెన్నో ఇలాంటి పెళ్లి రోజులు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ.. భార్యాభర్తల అనురాగానికి ప్రతిబింబాలు మీరు.. అన్యోన్యంగా, ఆదర్శమూర్తులుగా వెలుగొందాలని కోరుకుంటూ ముచ్చటైన మీ జంట"సంసారం అంటే ఒకరినొకరు అర్థం చేసుకుంటూ .. కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ .. సుఖ సంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. ఆదర్శ ప్రాయం మీ జంట.. నవ్వులే కురియాలి మీ ఇంట.. పండాలి మీ పంట.. ప్రేమానురాగాలతో ఒక్కటైన మీ అనురాగ జంటకి పెళ్లిరోజు శుభాకాంక్షలు ...కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య దంపతులకు సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ తరపున ప్రత్యేకంగా పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుంది

## గోదావరి జలాల తిమ్మరావుపేట మీద గా తరలింపు ఎస్కేప్ చేస్తున్న జిల్లా మంత్రులు

**- గోదావరి జలాల తరలింపు లో అన్యాయం చేస్తే సహించం**

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



ఏన్కూరు, నేటి శుభోదయ ::: సీతారామ ప్రాజెక్టు నుంచి వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాల తరలింపు అనేక మల్లుపుల తిరుగుతుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం తిమ్మరావుపేట రాయమాదరం మద్య ఉన్న సాగర్ లెఫ్ట్ కెనాల్ ఎస్కేప్ వద్ద రైతులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఏన్కూరు మండల కార్యదర్శి గుండా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాల తరలింపు కు సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ నుండి కేసుపల్లి ,బురధరాఘుపురం మీద గా సాగర్ లెఫ్ట్ కెనాల్ కు తిమ్మరావు పేట వద్ద అనుసంధానం చేయాలని ఇంజినీరింగ్ నిపుణులు డిజైన్ చేయగా జిల్లా మంత్రులు ఒత్తిడి మేరకు దానిని హినోభనగర్ నుంచి హిమామ్నగర్, పై నుంచి ఏన్కూరు, రేపల్లవాడ మధ్య నుంచి ఏన్కూరు దిగువ భాగంలో రాజీవ్ లింక్ కెనాల్ నిర్మాణం ద్వారా సాగర్ లెఫ్ట్ కెనాల్ కు అనుసంధానం చేయడం జరిగింది. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ ఏన్కూరు దగ్గర అనుసంధానం చేయడం ద్వారా తిమ్మరావుపేట మీద గా సాగర్ ఎస్కేప్ ద్వారా గోదావరి జలాల తరలింపు చేస్తామని గత వానాకాలం సీజన్లో మంత్రులు ఒకరోజు గోదావరి జలాల విడుదల చేశారు అని అన్నారు. ఈ సీజన్ నుంచి గోదావరి జలాల తరలింపు మరో మార్గం ద్వారా చేయుటకు జిల్లా మంత్రులు ప్రయత్నం చేయడం జరుగుతుంది అని అన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయింపులు చేయకుండా కేవలం మూడు వందల ముప్పై ఆరు కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని అన్నారు, ఆ నిధులు ఖర్చు కూడా మంత్రులు ఇష్టానుసారం చేయడం వల్ల పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేసే పనులు మాత్రం ముందుకు సాగడం లేదని అన్నారు, ప్రధాన కాలువలు నిర్మాణం కోసం భూ సేకరణ కూడా చేయకుండా గత ప్రభుత్వం లో పూర్తి చేసిన పనులు ఆధారంగా సాగర్ ఆయకట్టు పరిధిలో కొని మండలాలకు గోదావరి జలాల వర్షాకాలంలో తరలింపు చేసి రైతులను మోసం చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారు అని అన్నారు, తిమ్మరావపేట ఎస్కేప్ వద్ద నుంచి నీటి తరలింపు మూలంగా కొణిజర్ల మండలం లో, ఏన్కూరు మండలం లో సాగర్ ఆయకట్టు కు పూర్తి స్థాయిలో గోదావరి జలాల అందించే అవకాశం ఉందని అన్నారు, గోదావరి జలాల కామేపల్లి కారేపల్లి మండలాల్లో భూములకు అందించాలంటే చిమ్మలపాడు, పాపకొల్లు గుట్టల్లో అండర్ టేనల్ నిర్మాణం పనులు ప్రారంభం చేయాలని డిమాండ్ చేశారు, కేవలం ఆర్థిక లబ్ధి జరిగే మట్టి పనులు కు ప్రధాన ప్రాధాన్యం ఇస్తున్నారు అని అలాకాకుండా మొత్తం జిల్లా ప్రయోజనం దృష్టిలో ఉంచుకొని మంత్రులు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి గుండా సత్యనారాయణ రెడ్డి, రైతు సంఘం నాయకులు కాత్రాల బిక్షం, వేల్పల సంజీవరావు, మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్ కె జానీ, మాజీ సర్పంచ్లు కొడెం బిక్షం, ముక్తి లక్ష్మీనారాయణ, ,రాము, కృష్ణయ్య ,తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల రెడ్డి**




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల రెడ్డి అన్నారు. సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు ఇప్పటివరకు రెండు కోట్ల రూపాయల రుణాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీ లేని రుణాలను పూర్తిగా మహిళా సంఘాల సభ్యులకు అందించినట్లు తెలిపారు. పట్టణంలో 212 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో అనరులకు కేటాయించిందని విమర్శించారు. అధికారులు కూడా అందుబాటులో ఉండేవారు కాదని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని అధికారులు, ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజల మధ్య ఉంటున్నారని తెలిపారు. ఇందిరా శక్తి కింద 119 మందికి రుణాలను మంజూరు చేసినట్లు వివరించారు. చీరలు రెండు రంగుల్లో ప్రభుత్వం పట్టణంలో 29 వేల మంది మహిళా సంఘాల సభ్యులకు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనిత, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, టిఎంసి విజయభారతి, కౌన్సిలర్లు , మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు



# వరద విపత్తులు ఎదుర్కొనేందుకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి




**: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**


**- ప్రాణ, ఆస్తి నష్ట నివారణే ప్రధాన లక్ష్యం, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**

**- లోతట్టు ప్రాంతాలు, ముంపు రహదారులు, బలహీన చెరువు కట్టలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- ముంపు గ్రామాలు, కట్ ఆఫ్ ప్రాంతాలను ముందుగానే గుర్తించి పునరావాస కేంద్రాలు సిద్ధం చేయాలి**

**- విద్యుత్ ప్రమాదాలు, పాత భవనాల కూల్చివేతలు, చెట్ల విరుగుడు ఘటనలపై అప్రమత్తంగా ఉండాలి**

**- వరదల అనంతరం వ్యాధుల నివారణకు ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలి- వరద విపత్తుల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రానున్న వర్షాకాలంలో సంభవించే వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరద విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై సంబంధిత శాఖల అధికారు లతో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ గతంలో ఖమ్మం జిల్లాలో సంభవించిన భారీ వరదలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. విపత్తుల సమయంలో ముందస్తు సిద్ధతే ప్రాణ నష్టాన్ని తగ్గించే మార్గమని పేర్కొన్నారు. వరదలు ముందస్తు హెచ్చరికలు లభించే విపత్తులని, సరైన ప్రణాళికతో సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. వరదల సమయంలో ప్రధానంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడమే ముఖ్య బాధ్యత అని అన్నారు. మానవ ప్రాణాలు, పశువుల ప్రాణనష్టం జరగకుండా చూడడం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పరిస్థితిని ముందుగానే అంచనా వేసి దానికి అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్ శాఖలు కీలకంగా పనిచేయాలని పేర్కొన్నారు. మూడు షిఫ్టుల్లో సిబ్బందిని నియమించి నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. 1077 టోల్ ఫ్రీ నంబర్‌ను విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయాలని సూచించారు. అత్యవసర సమయాల్లో వెంటనే సమాచారాన్ని అందించేందుకు సంబంధిత అధికారుల కాంటాక్ట్ బుక్ సిద్ధంగా ఉండాలని తెలిపారు. నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.వరదల సమయంలో అవసరమైన నివేదికలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముంపుకు గురయ్యే గ్రామాలు, ప్రభుత్వ సంస్థలు, సంబంధాలు తెగిపోయే గ్రామాల జాబితా, కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇళ్ల వివరాలు ముందు గానే సిద్ధం చేయాలని సూచించారు. ఎన్ని కుటుంబాలను తరలించాల్సి వస్తుందో, ఎన్ని పునరావాస కేంద్రాలు అవసరమవు తాయో, అందులో అవసరమైన సౌకర్యాలు ఏమిటో అన్న వివరాలతో ముందస్తు నివేదికలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. సంబంధాలు తెగిపోయే గ్రామాల్లో అవసరమైన నిత్యావసర వస్తువులు ముందుగానే తగినంత నిల్వ ఉంచాలని సూచించారు. కమ్యూనికేషన్ కోసం ప్రత్యేక వ్యక్తిని నియమించాలని ఆదేశించారు. అన్ని పెట్రోల్ బంకులను అప్రమత్తంగా ఉంచాలని తెలిపారు. వరదల సమయంలో అత్యవసర ఖర్చుల కోసం సంబంధిత శాఖలకు జిల్లా యంత్రాంగం ముందస్తు నిధులు అందజేస్తుందని,వాటిని బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. ప్రతి మండలంలో ఎంపీడీవో, ఎంఈఓ, ఎంపీఓ, తహసీల్దార్, పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులు సభ్యులుగా మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా మండలాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు.పాత ఇళ్లు కూలిపోవడం వల్ల ప్రాణనష్టం సంభవిస్తున్నందున కూలిపోయే ప్రమాదంలో ఉన్న భవనాలను ముందుగానే గుర్తించి నోటీసులు జారీ చేయాలని సూచించారు. వరద నీరు ప్రవహించే కల్వర్టులు, క్రాస్ రోడ్లు, లోతట్టు రహదారుల వద్ద ప్రజలు దాటేందుకు ప్రయత్నించి ప్రమాదాలకు గురవుతున్నారని, అలాంటి ప్రాంతాలను ముందుగానే గుర్తించి వరదల సమయంలో పూర్తిగా మూసివేయాలని తెలిపారు. ప్రజలు దాటరాదని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం వల్ల కూడా ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రతి మండలంలో భారీ చెట్లను గుర్తించి కొమ్మలు తొలగించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మండలంలో వుడ్ కట్టింగ్ యంత్రం అందుబాటులో ఉండాలని తెలిపారు. అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రదేశాల్లో అవసరమైన డిమార్కేషన్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వర్షాకాలంలో పెచ్చులు ఊడిపోయే ప్రమాదంలో ఉన్న పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించి ప్రమాదకర గదులను వినియోగించరాదని సూచించారు. ముంపుకు గురయ్యే పాఠశాలల విషయంలో స్థానిక పరిస్థితులను బట్టి సెలవులు మంజూరు చేయాలని తెలిపారు.లోతట్టు, దూర ప్రాంత గ్రామాలు, కట్ ఆఫ్ గ్రామాలను ముందుగానే గుర్తించి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అవసరమయ్యే వారికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వరదల అనంతరం వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అవసరమైన స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అన్ని రహదారులపై గుంతలను పూడ్చాలని, తాగునీటి పైప్‌లైన్‌లకు నష్టం వాటిల్లితే వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. గత అనుభవాల ఆధారంగా ముంపు గ్రామాలు, ప్రమాద ప్రాంతాలను గుర్తించి సమీపంలోనే పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తాళ్లు, టార్చ్‌లైట్లు, బోట్లు వంటి అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచాలని,ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ఒక కేంద్రంలో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మండలంలో మంచి ఈత తెలిసిన వ్యక్తుల జాబితా సిద్ధంగా ఉంచాలని సూచించారు. విపత్తు సమయంలో హీరోలాగా ప్రవర్తించడం ప్రమాదాన్ని పెంచుతుందని, వాలంటీర్లు క్రమశిక్షణతో పనిచేయాలని తెలిపారు. ముందస్తు సిద్ధతతో 99 శాతం ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.వాగులు, చెరువులు, ఎగువ జిల్లాల నీటి మట్టాలు, ట్రిగ్గర్ పాయింట్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వాగులతో అనుసంధానమైన చెరువుల నీటి మట్టాలను కూడా క్రమం తప్పకుండా పరిశీలించాలని తెలిపారు. చెరువు కట్టల్లో బలహీనతలు ఉంటే వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులకు గండిపడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వరదల అనంతరం దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పు ఎక్కువగా ఉంటుందని, మున్సిపల్, పంచాయతీ శాఖలు వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పారిశుధ్య చర్యలు చేపట్టాలని, తాగునీటి లీకేజీలను అరికట్టాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ వరదల సమయంలో రాకపోకలు నిలిచిపోయే కట్ ఆఫ్ రహదారుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరమైనచోట్ల డైవర్షన్ బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సర్పంచులు, స్థానిక ప్రజా ప్రతినిధులను మరింతగా భాగస్వామ్యం చేయాలని తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు.నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాలను వెంటనే డిమార్కేషన్ చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, ముంపుకు గురయ్యే రహదారులను ట్రాక్టర్లతో పూర్తిగా మూసివేయాలని తెలిపారు. కీలక ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసు సిబ్బందిని నియమిస్తామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రక్షణ చర్యలకు అవసరమైన అన్ని సామగ్రిపై వెంటనే ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మండల స్థాయి బృందాల్లో స్థానిక యువత, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. దీంతో వరదల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం మరింత సులభమవుతుందని తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో కూడా వరదల సమయంలో సమస్యలు తలెత్తే అవకాశమున్నందున ప్రత్యేక సమావేశం నిర్వహించాలని సూచించారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు అన్ని గురుకుల విద్యాసంస్థలను పరిశీలించి ఎక్కడైనా నీటి ముంపు సమస్యలు ఉంటే ముందుగానే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వరదల సమయంలో ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు విడుదలయ్యే పరిస్థితుల్లో దిగువ మండలాలకు ఇరిగేషన్ శాఖ ముందస్తుగా సమాచారాన్ని అందించాలని తెలిపారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని సందర్భాల్లో వరద నీటి ప్రవాహ వేగం చాలా అధికంగా ఉంటుందని, దీనిని కూడా అంచనా వేసి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. రాబోయే గంటలో ఎంత మేర వరద వచ్చే అవకాశం ఉందో ముందుగానే అంచనా వేయాలని తెలిపారు. తరలించేందుకు ఇబ్బందిగా ఉండే వృద్ధులను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుందాం

**: ఎం పి వద్దిరాజు రవిచంద్ర పిలుపు**




ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన సింగరేణి బొగ్గు గనులు ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుందామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ వారికి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రయత్నించినప్పుడు కేసీఆర్ ఆదేశాల మేరకు కొత్తగూడెంలో మహాధర్నా నిర్వహించి అడ్డుకున్న సందర్భాన్ని గుర్తు చేశారు.తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)కార్యవర్గ సమావేశం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మంగళవారం జరిగింది.సంఘం గౌరవాధ్యక్షులు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యాన ఏర్పాటైన ఈ సమావేశానికి మిరియాల రాజిరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ బొగ్గు గనుల శాఖ పార్లమెంటరీ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఉన్న తాను సింగరేణి సంస్థను కాపాడేందుకు పోరాడుతానన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తీవ్ర నష్టాల్లో ఉన్న ఈ సంస్థను బీఆర్ఎస్ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లాభాల బాట పట్టించారని వివరించారు.సింగరేణి సంస్థ,ఇందులో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తనకు సంపూర్ణ అవగాహన ఉందని, సానుకూలంగా పరిష్కరించాల్సిందిగా సంబంధిత శాఖ మంత్రి కిషన్ రెడ్డి,సీఎండీ జ్యోతిబుద్ధ ప్రసాద్ లతో పలుమార్లు మాట్లాడడం జరిగిందని ఎంపీ రవిచంద్ర తెలిపారు.ఈ సంస్థకు 125 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉందని,ఇది ప్రైవేట్ పరం కాకుండా కాపాడేందుకు కేసీఆర్ మార్గనిర్దేశంతో పార్లమెంటులో పోరాడుతానని, ప్రధాని నరేంద్రమోడీతో మాట్లాడుతానని ఎంపీ వద్దిరాజు చెప్పారు.సింగరేణిలో పని చేస్తున్న యువ కార్మికులు సంఘంలో చురుకైన పాత్ర పోషించే విధంగా మరింత ప్రోత్సహిస్తూ,కేసీఆర్ ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు మనమందరం అంకితభావంతో ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు అన్నారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి,ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఎమ్మెల్యే కోవా లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్,పుట్టా మధుకర్,బాల్క సుమన్, దివాకర్ రావు,గండ్ర వెంకటరమణారెడ్డి,రేగా కాంతారావు,బానోతు హరిప్రియ,దుర్గం చిన్నయ్య,దిండిగల రాజేందర్,చిరుమళ్ల రాకేష్,కాపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమరులైన కార్మికులు,ఉద్యమకారులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు,"జై తెలంగాణ జైజై తెలంగాణ",జై సింగరేణి జైజై సింగరేణి","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి "అంటూ నినాదాలు చేశారు.

## ఎంపీ వద్దిరాజు సన్నిహితులు వేంకు కు పరామర్శ



హైదరాబాద్, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సన్నిహితులు వేం వాసుదేవ రెడ్డి అనారోగ్యానికి గురై హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లో ఉన్న బ్రినోవా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర సన్నిహితులు కూసం శ్రీనివాసులు తదితరులతో కలిసి వెళ్లి వాసుదేవ రెడ్డిని పరామర్శించి త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.

## రాత్రి సమయంలో కూడా మొక్కజొన్న అన్‌లోడింగ్ కొనసాగేలా చర్యలు చేపట్టాలి

**ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి-జిల్లా కలెక్టర్ అంకిత్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 26,నేటి శుభోదయ),లక్ష్మీదేవిపల్లి మండలంలోని బంగారు చిలక మొక్కజొన్న నిల్వ గోడౌన్‌తో పాటు ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు.బంగారు చిలక మొక్కజొన్న గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్, గోడౌన్‌కు చేరుతున్న మొక్కజొన్న లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గోడౌన్‌లో 2,500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సుజాతనగర్, కొత్తగూడెం, టేకులపల్లి, ఇల్లందు, చర్ల, సమ్మెట, బూర్గంపాడు, ఆళ్లపల్లి, గుండాల తదితర మండలాల నుంచి మొక్కజొన్న ఇక్కడికి వస్తోందని తెలిపారు.అన్‌లోడింగ్ ప్రక్రియ ఆలస్యం కాకుండా రాత్రివేళల్లో కూడా పనులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం తగిన లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు హమాలీలను నియమించాలని సూచించారు. గోడౌన్‌లో మొక్కజొన్న నిల్వల అన్‌లోడింగ్ తీరును, బస్తాలను భద్రపరుస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, పూర్తి నిల్వ సామర్థ్యాన్ని వినియోగించుకునేలా పంటను నిల్వ చేయాలని, ఎలాంటి నష్టం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిల్వ సామర్థ్యాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేలా మొక్కజొన్న బస్తాలను సాధ్యమైనంత ఎక్కువ ఎత్తులో పేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.హమాలీలతో మాట్లాడిన కలెక్టర్, ఒక్క లారీ అన్‌లోడింగ్ కు ఎంత సమయం పడుతోంది, ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. హమాలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, పూర్తి స్థితిపై సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం మే నెలలో ప్రారంభమైన పనులు ఇప్పటివరకు పూర్తికాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, పనుల ఆలస్యానికి గల కారణాలను వివరంగా నివేదించాలని ఆదేశించారు. పనుల అమలులో జాప్యం చోటుచేసుకున్న కాంట్రాక్టర్లకు మెమోలు జారీ చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.05 కోట్ల వ్యయంతో మహిళా సాధికారతకు వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్ణీత గడువు లోగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ ప్లాన్లు, గదుల నిర్మాణం, మౌలిక సదుపాయాల పనులను పరిశీలించిన కలెక్టర్, పనులు ఎప్పటిలోగా పూర్తి అవుతాయో అధికారులను ఆరాతీశారు. పనుల పురోగతిని ప్రతిరోజూ పర్యవేక్షించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన సంఖ్యలో కార్మికులను నియమించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.భవనంలోని ప్రతి బ్లాక్‌ను అన్ని సౌకర్యాలతో సిద్ధం చేయాలని, స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తుల ప్రదర్శన, మార్కెటింగ్ కార్యకలాపాలకు ఉపయోగపడే విధంగా భవనాన్ని తీర్చిదిద్దాలని సూచించారు.ఈ పరిశీలనలో తాసిల్దార్ శిరీష, పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ వ్యర్థలను ఊరికి దూరంగా వేయాలి



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )సిరికొండ మండల కేంద్రం లోని గ్రామపంచాయతీలో చికెన్ సెంటర్ యజమానులతో గ్రామ సర్పంచ్ మల్లెల సాయిచరణ్ అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో చికెన్ కోళ్ల వేస్టేజ్ ని కోళ్లబూరు మరియు ఆ యొక్క చెత్తను ప్రధానమైన రోడ్ల పక్కన కలవట్లా వద్ద హుస్సేన్ నగర్ పోయే దారిలో కల్వట్ల దగ్గర మరియు దోండ్ల వాగు బ్రిడ్జి దగ్గర ఎక్కడపడితే అక్కడ పారా వేయకుండా ఊరికి దూరంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆ యొక్క చెత్తను పారవేయాలి అని చికెన్ సెంటర్ యజమానుల అందరికీ చెప్పడం జరిగింది లేదంటే ఎవరైతే చెత్త రోడ్లపై కల్వర్టుల వద్ద వేస్తే వారిపై చట్టం ప్రకారం చర్య తీసుకోబడును అని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు భదనపురం నరసయ్య,(ఎల్లయ్య) కనగందుల మురళి, చిట్యాల రంజిత్,కారోబార్ ప్రవీణ్ పాల్గొన్నారు



## వరి రకాలపై రైతులకు అవగాహన సదస్సు



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయప్రతినిధి )నిజామాబాద్ రూరల్, సిరికొండ మండలంలోని విత్తన డీలర్లతో వానాకాలం ప్రభుత్వం గుర్తించిన వరి రకాల పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వం గుర్తించిన వివిధ రకాలకు, విత్తన డీలర్లు గుర్తింపు పొందిన విత్తన కంపెనీల నుండి విత్తనాలను తీసుకొని రైతులకు అమ్మాలి. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలి. రైతులు డీలర్ వద్ద విత్తనాలు కొనే ముందు విత్తన బ్యాగు పైన ఉన్న విత్తన వివరాలను పూర్తిగా తెలుసుకోవాలి. నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగును.ప్రభుత్వం గుర్తించిన వివిధ రకాల వరి విత్తనాలు అధిక దిగుబడి, చీడపీడలు తక్కువ మరియు నూర్పిడి శాతం తక్కువగా ఉండును. రైతులు వివిధ రకాల వైపు మొగ్గు చూపాలని వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నర్సయ్య విత్తన డీలార్లు మరియు రైతులు పాల్గొన్నారు..

## కుక్కకాటుతో మహిళ మృతి చెందడం అత్యంత బాధాకరం.

**వీధి కుక్కల నివారణకు అధికారులు తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలి.**

**ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.**



**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 26,నేటి శుభోదయ),కుక్కకాటుతో మహిళ మృతి చెందడం అత్యంత బాధాకరమని, బాధిత నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ఎస్సీ కాలనీ, చాటివారిగూడెం గ్రామపంచాయతీకి చెందిన మారె రాములమ్మ (50) అనే మహిళ కుక్కకాటుతో మృతి చెందగా, సోమవారం ఆమె భౌతికకాయాన్ని ఆయన సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వీధి కుక్కల సంచారం విపరీతంగా పెరిగిపోయిందని, కుక్కకాటు వల్ల ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాములమ్మ మృతి పట్ల తన గాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల నివారణకు గట్టి చర్యలు చేపట్టాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కోనంనేని సాంబశివ రావు మృతురాలి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. కాగా నివాళులర్పించిన వారిలో జ్యోతిబసు, పిచ్చయ్య, మిరియాల రాము, లక్ష్మయ్య, జాన్సన్, క్రాంతి, రాజేష్ కళ్యాణ్ జ్ఞానముత్యం తదితరులు ఉన్నారు.

## గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది

**ఆరోగ్య సంరక్షణలో- అంగన్వాడి కీలక పాత్ర..**

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**



హనుమకొండ జిల్లా ప్రతినిధి నేటి శుభోదయ (మే 26); గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న అంగన్వాడి కేంద్రాలు బాలింతల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా సంగెం మండలం గుంటూరుపల్లి గ్రామంలో మహిళా శక్తి వారోత్సవాలు సందర్భంగా నూతన అంగన్వాడీ భవనాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ కలెక్టర్ సత్య శారద తో తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మహిళలు, చిన్నారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధ్య ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పిల్లలకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించేందుకు ప్రీ ప్రైమరీ స్కూల్లో ఏర్పాటు చేపడుతున్నామని వెల్లడించారు. మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు ఆర్థికంగా సామాజికంగా మరింత బలపడేలా పలు సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యా ,వైద్యం పోషకాహారం వంటి అంశాలలో సమన్వయంతో పనిచేస్తూ గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అదేవిధంగా విద్యార్థులలో ఆధునిక ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని పిల్లలకు మెరుగైన పోషకాహారం అందించినందుకు డైట్ చార్జీలను పెంచుతున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.




## వేం నరేందర్ రెడ్డితో భద్రాచలం కాంగ్రెస్ నాయకుల భేటీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 26,(నేటి శుభోదయ), హైదరాబాద్‌లో ముమ్మర రాజకీయ సందడి వేం నరేందర్ రెడ్డితో భద్రాచలం కాంగ్రెస్ నాయకుల భేటీ తెలంగాణ ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు మరియు రాజ్యసభ సభ్యులు (ఎంపీ) వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డితో పాటు మరికొందరు ముఖ్య నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వేం నరేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు సంబంధించిన పలు రాజకీయ, స్థానిక అభివృద్ధి అంశాలు ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది.

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ముచ్చింతల శీను పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం మే 26:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామం యువ నాయకుడు ముచ్చింతల శ్రీను పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, మహేశ్వరం మండల ముదిరాజ్ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 11 వ వార్డు ఇంచార్జ్ గదగుటి జంగయ్య ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మహేశ్వరం గ్రామ కాంగ్రెస్ పార్టీ 2 వ వార్డు ఇంచార్జ్ గదగుటి మహేందర్ ముదిరాజ్,10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్, సీనియర్ నాయకులు మోతే యాదయ్య, గగనం ఆంజనేయులు తదితరులు హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

# పంట కొనరు కేంద్రంపై నెపం మోపుతారు

**- తుమ్మల ప్రచార యావ పాలకుల వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే- గ్రీన్ ఫీల్డ్ హైవే ఎగ్జిట్ల క్రెడిట్ కూడా కొట్టేయాలని చూస్తున్నారు- ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం ఘోర విఫలం వెంటనే కొనుగోళ్లు వేగవంతం చేయకపోతే మహా ఆందోళన - బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వరరావు ధ్వజం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రైతుల కష్టాలను గాలికొదిలేసి, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఘోరంగా విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంపై బురదజల్లుతోందని భారతీయ జనతా పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఖమ్మం జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు రవి రాథోడ్, ఆఫీస్ ఇన్‌ఛార్జి రవి గౌడ్‌లతో కలిసి ఆయన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను, రాష్ట్ర ప్రభుత్వ తీరును వారు తీవ్రంగా ఖండించారు.

### - ఓర్వలేకే ఎదురుదాడి

రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ, అన్నదాతల కళ్లు తెరిపించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎం. రామచంద్రరావు ఆధ్వర్యంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు 'రైతు గోస - బీజేపీ భరోసా' పేరుతో బస్సు యాత్ర చేపట్టారని రామలింగేశ్వరరావు తెలిపారు. అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్న ఈ యాత్రకు విశేష స్పందన వస్తుండటంతో, అది చూసి తట్టుకోలేకనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఎదురుదాడికి దిగిందని మండిపడ్డారు. 'కేంద్రం ధాన్యం కొనడం లేదు. అందుకే మేము తీసుకోవడం లేదు' అంటూ అడ్డగోలు అసత్య ప్రచారానికి తెరలేపిందని విమర్శించారు. నిన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వంపై చేసిన విమర్శలు పూర్తిగా వాస్తవ విరుద్ధమని స్పష్టం చేశారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేయాల్సిన పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని, ఎఫ్‌సీఐ ద్వారా కేంద్రం అవసరమైన మద్దతు ఇస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణ, మిల్లింగ్, రవాణా వ్యవస్థల నిర్వహణలో సర్కారు ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. రైతులు రోజుల తరబడి కల్లాల వద్ద పడిగాపులు కాస్తుంటే, మంత్రులు మాత్రం ప్రెస్‌మీట్లు పెట్టి రాజకీయాలు చేయడం శోచనీయమన్నారు.

### - తుమ్మల నైజం ప్రజలకు తెలుసు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీరుపై బీజేపీ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పార్టీలు మారడం, పూటకో మాట మాట్లాడటం తుమ్మల కి కొత్తేమీ కాదని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఒకలా, అధికారంలోకి వచ్చాక మరోలా మాట్లాడటం ఆయన రాజకీయ శైలిగా మారిపోయిందని విమర్శించారు. ఫ్లెక్సీలు కట్టుకోవడంపై పెట్టిన శ్రద్ధ, రైతుల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలుపై పెట్టి ఉంటే అన్నదాతలకు ఈ దుస్థితి దాపురించేది కాదని చురకలంటించారు. రైతు పండించిన గింజను కొనలేని ప్రభుత్వం, ఇప్పుడు కేంద్రంపై విమర్శలు చేయడం అంటే తన వైఫల్యాలను దాచుకునే ప్రయత్నమేనని మండిపడ్డారు. రాజకీయంగా ఎన్ని రంగులు మార్చినా ప్రజలు నిజాన్ని గమనిస్తున్నారని, రైతుల కష్టాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం సరికాదని హితవు పలికారు.

### ఆ క్రెడిట్ బీజేపీదే.. ఫ్లెక్సీలు చూసి జనం నవ్వుకుంటున్నారు

అభివృద్ధి పనుల విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేస్తోందని బీజేపీ నేతలు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవేకు సంబంధించి సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు, పెనుబల్లి, వేంసూరు మండలాల్లో ఎగ్జిట్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. ఈ విషయాన్ని గమనించి, అప్పటి ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బీఎల్ వర్మను స్వయంగా గ్రీన్ ఫీల్డ్ హైవే వద్దకు తీసుకెళ్లి పరిస్థితి వివరించామని గుర్తుచేశారు. స్పందించిన బీఎల్ వర్మ వెంటనే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడి ఆ మూడు మండలాలకు ఎగ్జిట్లు మంజూరు చేయించారని స్పష్టం చేశారు. వాస్తవం ఇలా ఉంటే ఈ ఎగ్జిట్లు తానే మంజూరు చేయించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అక్కడ భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవడం చూసి జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోలు కేంద్రాల్లోని ప్రతి రైతూ వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఖమ్మం జిల్లా బీజేపీ డిమాండ్ చేస్తోందని రామలింగేశ్వరరావు స్పష్టం చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# పార్లమెంటులో ప్రశంసా పత్రం అందుకున్న ప్రదీప్

వరంగల్ ప్రతినిధి : మే 26 (నేటి శుభోదయ):ఢిల్లీ పార్లమెంటులో లోక్‌సభ లెజిస్లేవ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అర్షం ప్రదీప్ ప్రశంసాపత్రాలను అందుకున్నారు.అర్షం ప్రదీప్ ఉత్తమ ఉద్యోగిగా అవార్డు ను లోకసభ సెక్రటేరియట్, జాయింట్ సెక్రటరీ ఐపీఎస్ అధికారుల చేతుల మీదుగా తీసుకున్నారు.



### ప్రశంసలు మరియు పురస్కారాలు

ప్రతి సంవత్సరం లోక్‌సభ సెక్రటేరియట్ వ్యవస్థాపక దినోత్సవాలు లేదా ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా స్పీకర్ మరియు సెక్రటరీ జనరల్ సిబ్బందిని అభినందిస్తారు.ప్రత్యేకంగా విధులు నిర్వహిస్తున్న అధికారులకు పార్లమెంటు సమావేశాల నిర్వహణ, కమిటీ సమావేశాలు మరియు ఇతర అత్యవసరమైన అధికారిక బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా పూర్తి చేసిన అధికారులకు ఈ గుర్తింపు లభిస్తుంది. ఇందులో భాగంగా..ఆదాయపు పన్ను బిల్లు 2025 డ్రాఫ్ట్ తయారీలో ఎంతగానో కృషి చేసినందుకు గాను గుర్తించి లోకసభ సెక్రటేరియట్, జాయింట్ సెక్రటరీ ఐపీఎస్ గౌరవ్ గోయల్ ప్రత్యేకంగా మంగళవారం ఒక సమావేశంలో ప్రదీప్ ను అభినందిస్తూ ఉత్తమ ఉద్యోగిగాను ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ నేపథ్యంలో పార్లమెంటులో అధికారులు తోటి ఉద్యోగులు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

### గల్లి నుండి ఢిల్లీకి ప్రయాణం..

**ప్రశంసలు అందుకున్న ప్రదీప్**




తెలంగాణ రాష్ట్రంలో హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామం మారుమూల ప్రాంతానికి చెందిన మాజీ గ్రామ సర్పంచ్ అర్షం ప్రభలత -మొగిళి సీనియర్ జర్నలిస్ట్ దంపతులకు జన్మించిన ముగ్గురి సంతానంలో రెండవ కుమారుడు ప్రదీప్.. చిన్న వయసులో చదువుతో పాటు చురుకుతనంగా ఉండేవారు. పై చదువులలో భాగంగా సివిల్ సర్వీస్ కోసం ప్రిపేర్ అవుతున్న సమయంలో ఒకేసారి మూడు ఉద్యోగాలు సాధించారు. దేశానికి సేవా చేసే ఆలోచనతో ప్రదీప్ గ్రామానికో, ప్రాంతానికో కాకుండా, భారతదేశానికి సేవ చేయాలనే దృక్పథంతో పార్లమెంట్ లోకసభ ఉద్యోగానికి ఎంపిక చేసుకుని ఉద్యోగంలో చేరాడు. ఇతను గత ఆరు సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్రం నుండి ఒకే ఒక ఉద్యోగం కోసం నోటిఫికేషన్ పడింది. ఆ ఉద్యోగం కోసం ప్రిలిమ్స్, మెన్ పరీక్షలు జరుగుతే, అందులో ఆ ఉద్యోగం కోసం ప్రదీప్ ఎంతో కష్టపడి చదివి, ఉన్నత స్థాయి ఎదిగి భారత పార్లమెంట్ లోకసభలో ఉన్నతమైన ఉద్యోగం సంపాదించుకున్నాడు.ఢిల్లీ లోని లోకసభ సచివాలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారిగా రిక్రూట్మెంట్ అయ్యారు. ఆ తర్వాత ఐదు ఏండ్ల కు ఎగ్జిట్ అధికారిగా ప్రమోషన్ పొందారు.నూతన పార్లమెంట్ భవనం నిర్మాణ పనులలో కూడా ప్రదీప్ పనిచేసి పలువురి ప్రశంసలు అందుకున్నాడు.

### యువత చెడు మార్గానికి దూరం ఉండాలి

ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీ నుండి అర్షం ప్రదీప్ నేటి శుభోదయ తెలుగు దినపత్రికతో మాట్లాడుతూ, కష్టపడి చదివితే ఆ చదివే మనల్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చని అన్నారు. డబ్బుతో ఏవి సాధించలేమని యువతీ, యువకులు చెడు మార్గంలో ప్రమాదంలో పడకుండా..యువత కష్టపడి చదివి కుటుంబానికి, మనం పుట్టిన గ్రామానికి సమాజానికి,దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.


## హైదరాబాద్‌లో నిర్మాణంలో ఉన్న భవనంలో పాఠశాల ఏర్పాటు




కూకట్పల్లి, (నేటి శుభోదయ )మే 26:ఆరు అంతస్తులతో కొనసాగుతున్న నిర్మాణం.. నిబంధనలు పాటిస్తున్నారా అనే సందేహాలు హైదరాబాద్ నగరంలోని అంజనేయ నగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఓ బహుళ అంతస్తుల భవనం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఆరు అంతస్తులతో నిర్మాణం కొనసాగుతున్న ఈ భవనంలో పాఠశాల ఏర్పాటు చేయనున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది.స్థానికుల ఆరోపణల ప్రకారం, ఈ నిర్మాణం సంబంధిత అధికారుల ఆమోదానికి విరుద్ధంగా కొనసాగుతోందని తెలుస్తోంది. ముఖ్యంగా భవనం చుట్టూ తప్పనిసరిగా ఉండాల్సిన ఖాళీ ప్రదేశాలు సరైన విధంగా లేవని వారు చెబుతున్నారు.అలాగే, విద్యాసంస్థ నిర్వహణకు అవసరమైన భద్రతా ప్రమాణాలు పూర్తిగా అమలు చేశారా అనే అంశంపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన అనుమతులు, భద్రతా ఏర్పాట్లు ఉన్నాయా లేదా అనే విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.భవనం ఎత్తు, నిర్మాణ విధానం దృష్ట్యా విద్యార్థుల భద్రతకు సంబంధించిన అన్ని నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఈ వ్యవహారంపై సంబంధిత శాఖలు పరిశీలన చేపట్టి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వం స్వీకరించిన లయన్ గాదె మాధవరెడ్డి.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 26,( నేటి శుభోదయ),ప్రముఖ వైద్య నిపుణులు, మారుతీ నర్సింగ్ కాలేజ్ కరస్పాండెంట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి లయన్ గాదె మాధవరెడ్డికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాన్ని డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ చేయడంలో గాదె మాధవరెడ్డి సేవలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.సభ్యత్వాన్ని ఆహ్వానించి అందజేసిన డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావుకి లయన్ గాదె మాధవరెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సమాజ సేవా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సెక్రటరీ మోర్తాల సిద్ధారెడ్డి , సామాజిక సేవకులు మరియు రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన మద్దెల దినేష్ దంపతులు



పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, మే -26, నేటి శుభోదయ: కులాంతర వివాహం చేసుకొని మూడు సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ తన సతీమణి సౌజన్య తో కలిసి గోదావరిఖనిలోని మున్సిపల్ టి జంక్షన్ వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల వ్యవస్థ నిర్మూలనకు కులాంతర వివాహాలు అత్యంత అవసరమని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భావించారని, ఆ స్ఫూర్తితో అనేక మంది నూతన దంపతులు కులాంతర వివాహం చేసుకున్న తర్వాత తమ జీవితాన్ని ప్రారంభిస్తున్న తరుణంలో అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఆదర్శ వివాహాలను ప్రోత్సహించడానికి మరియు కులరహిత సమాజ స్థాపనకు అడుగులు వేస్తున్న దంపతులకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తిదాయకమని అన్నారు. కులాలు, మతాలకు అతీతంగా వివాహాలు చేసుకోవడం వల్ల సామాజిక ఐక్యత పెరుగుతుందని అంబేద్కర్ సూచించారని గుర్తు చేశారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వ భద్రత కరువుతోందని, పరువు హత్యల పేరుతో దేశంలో, రాష్ట్రంలో మారణహోమం జరుగుతోందని ఆయన ఆరోపించారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వాలు నూతన చట్టాలు తీసుకొచ్చి సరైన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదర్శ వివాహాలు చేసుకున్న వారికి ఆర్థిక ప్రోత్సాహకాల కింద ప్రవేశపెట్టిన "డాక్టర్ అంబేద్కర్ స్కీమ్ ఫర్ సోషల్ ఇంటిగ్రేషన్ త్రూ ఇంటర్ క్యాస్ట్ మేరేజెస్" పథకాన్ని పూర్తిగా మరచిపోయినట్లుందని దినేష్ పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కులాంతర వివాహం చేసుకుంటున్న వారికి భద్రతతో పాటు ప్రోత్సాహకాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రామగుండం నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ. గౌస్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ పాల్గొని సౌజన్యదినేష్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మహేశ్వరం ఎంపీడీవో ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య



( నేటి శుభోదయ మహేశ్వరం మే 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని ఎంపీడీవో శారదమ్మని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య...మహేశ్వరం ఎంపీడీఓ నూతన బాధ్యతలు చేపట్టిన శారదమ్మని,మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆవుల యాదయ్య మాట్లాడుతూ ప్రజాసేవలో ప్రభుత్వ పథకాలపై స్కీములు కొత్త పింఛన్లు గుడిసెలు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లు,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ జీరో' బిల్లులు మహేశ్వరం మండలంలో ఉన్న ప్రతి గ్రామాలలో అందించాలని మరియు ఈ యొక్క ప్రభుత్వ స్కీములు ప్రతి గ్రామంలో అర్హులైన అందరూ వినియోగించుకోవాలని కోరారు,ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమ్మరి యాదయ్య ,మరియు తదిరులు పాల్గొన్నారు

## మే 31 వరకు ఉపకార వేతనాలు దరఖాస్తు గడువు పొడిగింపు


### జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్




పెద్దపల్ స్టాఫ్ రిపోర్టర్, మే -26, నేటి శుభోదయ: ఉపకార వేతనాలు దరఖాస్తు గడువు మే 31, 2026 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మండల. రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సీ, విద్యార్థిని, విద్యార్థులు, 2025 -2026 సంవత్సరానికి ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలకు దరఖాస్తులు గడువు పొడగిస్తున్నట్లు కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార వేతనాలను ఝఝ్.వశ్రీఖఅస్త్రుఋవజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని, మరిన్ని వివరాల కొరకు 8790153484 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

### : దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:పట్టుదలతో ముందుకు సాగితే దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించగలరు : టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డిదివ్యాంగుల సంక్షేమం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి,తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యలు దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలు, స్కూటీలు, బ్యాటరీ వీల్ చైర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 30 మందికి స్కూటీలు, 15 మంది లబ్ధిదారులకు బ్యాటరీ వీల్ చైర్లు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దివ్యాంగులు స్వయం ఆధారితంగా జీవించేందుకు అవసరమైన సహాయ ఉపకరణాలు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకువస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల దివ్యాంగులు కూడా ప్రభుత్వ సేవలు సులభంగా పొందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.టీజీఐసీ



చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, పట్టుదల, మనోధైర్యం ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. దివ్యాంగులు సవ్యాంగులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారని కొనియాడారు. లక్ష్య సాధనకు కృషి, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని చెప్పారు.దివ్యాంగులు తమలో ఉన్న ప్రతిభను వెలికితీసుకుని సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.తాను స్టాఫ్ నర్స్‌గా పనిచేసిన రోజుల్లో లెప్రసీ వార్డులో సేవలు అందించిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ, చేసే పనిలో సేవాభావం, నిబద్ధత ఉంటేనే నిజమైన సంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు.జిల్లా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం జిల్లా సంక్షేమ శాఖ ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. వారికి అత్యుత్తమ సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంతరావు, షఫీ, నర్సింలు, రాయకోటి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క పెన్షన్ దారుడు తప్పనిసరిగా ఆధార్ అప్డేషన్ చేసుకోవాలన్న 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెంక్షన్ లబ్ధిదారులకు నిర్వహించిన ఆధార్ అప్డేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు.సదాశివపేట పట్టణంలోని 12 వ వార్డు నందు కాంగ్రెస్ కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు ప్రతి ఇంటిలోని చేయూత పెంక్షన్ ద్వారా లబ్ధిపొందుతున్నటువంటి పెన్షన్ దారులకు ఆధార్ కార్డు అప్డేషన్ కార్యక్రమాన్ని పిఎంఆర్ గణేష్ మండపంలో ప్రతేక క్యాంపును విజయవంతంగా నిర్వహించారు. ఆధార్ అప్డేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినపులిమామిడి మమతకు వార్డు ప్రజలు ప్రతేకంగా హృదయపూర్వక అభినందనలు తెలియ జేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి తమ వంతు సహాయాన్ని అందిస్తూ అంకితభావంతో కార్యక్రమాన్ని పూర్తి చేయడం అభినందనీయమన్నారు . వృద్ధులు, మహిళలు, వికలాంగులు, చేనేత పెన్షనర్లు, దివ్యాంగులు సహాఅందరికీ సులభంగా సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం గొప్ప విషయం.12వ వార్డు అభివృద్ధి మరియు ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండే నాయకత్వాన్ని మమత గారు మరోసారి నిరూపించారు.ప్రజల అవసరాలను గుర్తించి సకాలంలో స్పందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయం. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామన్నారు. ఈ అప్డేషన్ కార్యక్రమం ఈ ఒక్కరోజు కాకుండా జూన్ 2 వరకు ఉంటుందని, అందుబాటులో లేని ప్రజలు కూడా తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే మళ్ళీ వార్డ్ ఆఫీసర్ ను పిలిచి అప్డేట్ చేయిస్తామన్నారు. మన ప్రభుత్వం జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారు తెలంగాణ ప్రజలకు కొత్త పింఛన్ల పథకాన్ని ప్రారంభిస్తారని, అప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరూ కొత్తగా అప్లై చేసుకోవచ్చని ప్రజలకు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రజలకు ఇచ్చిన మాటలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని ఎవ్వరూ కూడా బాధ పడొద్దని పులిమామిడి మమత అన్నారు. ఈ కార్యక్రమంలో 12 వ వార్డు ఆఫీసర్ బోడగామా రజనీకాంత్, వార్డు ప్రజలు చీలం సురేష్, పద్మమాణిక్యం, పరమదాసు తాలెల్మ రాము, ఫయాజ్, ఫహీం, చోటు, నీలి శ్రీనివాస్, మేకల సంగన్న, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ,పిఎం సూర్య ఘర్ యోజన అవగాహన సదస్సు



వరంగల్ ప్రతినిధి, మే 26 (నేటి శుభోదయ): సౌరశక్తి వినియోగం నిరంతరం పెరగడం వల్ల పారిశ్రామిక వృద్ధి పెరిగింది మరియు భవిష్యత్తులో ఇది మరింత వేగంగా వృద్ధి చెందుతుందని రెడ్కో డిఈ..గంధం రాజేందర్ అన్నారు.మంగళవారం వరంగల్ జిల్లా పురపాలక మున్సిపాలిటీ సంఘం నర్సంపేట పట్టణ కేంద్రంలో సిటిజన్ క్లబ్ నందు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పిఎం సూర్య ఘర్ యోజన అవగాహన సదస్సు నిర్వహించారు.పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్ అధ్యక్షతన..టీజీ రెడ్కో డిఈ..గంధం రాజేందర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులో మాట్లాడుతూ..ప్రతి కుటుంబం తమ ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుని సూర్యశక్తిని విద్యుత్ శక్తిగా మార్చుకుని స్వయంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ యోజన కింద 1 కిలోవాట్‌కు రూ.30 వేల,2 కిలోవాట్లకు రూ.60 వేల,3 కిలోవాట్లకు రూ.78 వేల వరకు సబ్సిడీ అందిస్తున్నట్లు వివరించారు..పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులు తమ వ్యవసాయ భూముల్లో సోలార్ విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేసుకుని స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు..ఒక మెగావాట్ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సుమారు 3.5 నుంచి 4 ఎకరాల భూమి అవసరమవుతుందని,ఆ భూమి సమీప సబ్‌స్టేషన్‌కు 5 కిలోమీటర్ల పరిధిలో ఉండాలని చెప్పారు.ఒక మెగావాట్ ప్లాంట్ ఏర్పాటు వ్యయం సుమారు రూ.3.5 కోట్ల వరకు ఉంటుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను 25 ఏండ్ల పాటు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు,అలాగే రుణ సదుపాయాలు కూడా కల్పించనున్నట్లు తెలిపారు.ఈ పథకం ద్వారా రైతులు సంవత్సరానికి రూ.50 లక్షల నుంచి రూ.52 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. పీఎం కుసుమ్ రెండో విడత మార్గదర్శకాలు విడుదలైన వెంటనే రైతులు దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఇందులో భాగంగా శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ..సోలార్ వ్యవస్థల వినియోగంతో విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అవుతుందని పేర్కొన్నారు. అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించి ఆదాయం పొందే అవకాశం కూడా ఉందన్నారు..అదేవిధంగా వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా మాట్లాడుతూ..సౌర విద్యుత్ వినియోగం ద్వారా బొగ్గు వంటి శిలాజ ఇంధనాల వినియోగం తగ్గి పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు..థర్మల్ పవర్ ప్లాంట్ల ద్వారా విడుదలయ్యే కార్బన్ డైఆక్సైడ్,బూడిద వంటి హానికర కాలుష్యాలను తగ్గించడంతో పాటు పెట్రోల్,డీజిల్ వినియోగాన్ని కూడా ఆదా చేయవచ్చన్నారు..విదేశీ ఇంధనాలపై ఆధారపడుతున్న దేశానికి సౌర విద్యుత్ వినియోగం ద్వారా విదేశీ మాదక ద్రవ్య ఆదా సాధ్యమవుతుందని తెలిపారు.. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ భాస్కర్ మాట్లాడుతూ..ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు..ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందడమే కాకుండా,స్వచ్ఛమైన మరియు పర్యావరణ హిత భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.

### అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా లో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఐసిడిఎస్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ...బాల్య వివాహ రహిత తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు..బాల్య వివాహం జరిగితే బతుకు ఆగమవుతుంది అనే నినాదం ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు.బాల్య వివాహం చేయడం వల్ల తల్లి మానసిక శారీరక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తల్లి బిడ్డలకు తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అరుణ,పారిజాతం,మున్సిపల్ కౌన్సిలర్స్ బాణాల ప్రసన్న, రజిత, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి,మెప్మా సిఎల్ ఆర్పిలు రామగిరి మాధవి, డి.సుమలత, అర్పిలుఅంగన్వాడీ టీచర్స్ డి. రమాదేవి, గౌసియా, వాణి,అన్నపూర్ణ, మాధవి, మున్సిపల్ పరిధిలోని అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు అగ్రనేత నరహరి లొంగుబాటు

### - టెక్నికల్ వింగ్‌లో నిపుణుడు
### - గణపతికి డీజీపీ సీవీ ఆనంద్ కీలక పిలుపు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉంటూ పార్టీలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న కేంద్ర కమిటీ సభ్యులు పసునూరి నరహరి అలియాస్ విశ్వనాథ్, ఆయన భార్య, స్టేట్ కమిటీ మెంబర్ మెడారి ధనమ్మ అలియాస్ లత తెలంగాణ పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయారు.హైదరాబాద్‌లోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ సమక్షంలో వారు లొంగిపోగా, పోలీసులు వీరిని మీడియా ముందు ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున ప్రకటించిన పునరావాస ప్యాకేజీ కింద నరహరికి రూ. 25 లక్షలు, ఆయన భార్య ధనమ్మకు రూ. 20 లక్షల విలువైన చెక్కులను డీజీపీ అందజేశారు.

### - టెక్నికల్ వింగ్‌లో నిపుణుడు

ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ పసునూరి నరహరి ప్రస్థానాన్ని వెల్లడించారు. హన్మకొండ జిల్లా కాజీపేట మండలం సోమిడి గ్రామంలో 1962లో జన్మించిన నరహరి, స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లోనే పదో తరగతి వరకు చదివారని తెలిపారు. అనంతరం ఎల్బీ డిగ్రీ కాలేజీలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న రోజుల్లో ర్యాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ ఎస్ యు) నాయకులతో ఏర్పడిన పరిచయం ఆయనను అజ్ఞాతంలోకి నడిపించిదన్నారు. మావోయిస్టు పార్టీలో చేరిన తర్వాత ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా కుంట దళంలో ప్రస్థానాన్ని ప్రారంభించిన నరహరి, ఆ తర్వాత గోపన్న దళం, రామన్న స్క్వాడ్‌లలో దండకారణ్యంలో చురుగ్గా పనిచేశారని వెల్లడించారు. 1986లో హైదరాబాద్ సిటీ ఆర్గనైజర్‌గా, బెంగళూరులో డెన్ కీపర్‌గా వ్యవహరించారని డీజీపీ తెలిపారు.

### - ఆయుధాల తయారీలో దిట్ట

సౌత్ బస్తర్‌లో 10 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ టెక్నికల్ టీమ్‌లో సప్లయ్ అండ్ ఆర్మ్స్ ఆర్గనైజర్‌గా నరహరి పనిచేశారు. ఫైర్ ఆర్మ్స్, మోటార్లు, రాకెట్ ప్రొపెల్డ్ గ్రెనేడ్లు (ఆర్ పిజి), బూబీ ట్రాప్‌లు, క్లేమోర్ మైన్స్, ఐఈడీ (ఐఈడి) లను అను సంధానించడంలో, తయారు చేయడంలో ఆయన నిష్ణాతుడు. వందలాది మంది కేడర్‌కు ఆయనే స్వయంగా శిక్షణ ఇచ్చారని డీజీపీ ఆనంద్ తెలిపారు. పార్టీలో ఆయన సేవలను గుర్తించిన అగ్రనాయకత్వం రీజినల్ కమిటీ మెంబర్‌గా ప్రమోషన్ ఇచ్చి నాగ్‌పూర్ పంపింది. అనంతరం 2005లో ఝార్ఖండ్‌కు, 2006లో బిహార్-ఝార్ఖండ్ స్టేట్ కమిటీ మెంబర్‌గా బదిలీ చేసిందని పేర్కొన్నారు. 2017లో ఈస్ట్రన్ సెంట్రల్ బ్యూరో ఆయన్ను అత్యున్నతమైన కేంద్ర కమిటీ సభ్యుడిగా (సిసిఎం) నియమించగా ఝార్ఖండ్‌లోని కోల్హన్ ఏరియాలో స్టేట్ మిలటరీ కమిటీ మెంబర్‌గా, మూడేళ్ల పాటు టెక్నికల్ హెడ్‌గా నరహరి కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. ఇటీవల కాలంలో తీవ్ర అనారోగ్య సమస్యల కారణంగానే ఆయన జనజీవన స్రవంతిలోకి రావాలని నిర్ణయించున్నారని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

### - జైలుకెళ్లినా తగ్గని భార్య ధనమ్మ

గుంటూరు జిల్లా దాచెపల్లి మండలం గాములపాడు గ్రామానికి చెందిన మెడారి ధనమ్మ అలియాస్ లత అలియాస్ పూనం 1988లో నరహరిని వివాహం చేసుకున్నారని డీజీపీ తెలిపారు. పెళ్లయిన నాటి నుంచి భర్తతో పాటే ఉద్యమంలో కొనసాగారని వెల్లడించారు. 2004లో ఆమెను నాగ్‌పూర్ పోలీసులు అరెస్ట్ చేయగా, ఏడేళ్ల పాటు సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించారు. 2011లో బెయిల్‌పై బయటకు వచ్చినప్పటికీ, మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లి ఉద్యమ బాట పట్టారని పేర్కొన్నారు. 2018 నుంచి బిహార్, ఝార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీలో ఉంటూ టెక్నికల్ టీమ్‌కు సపోర్ట్ అందిస్తూ, స్టేట్ కమిటీ మెంబర్‌గా బాధ్యతలు నిర్వహించారని డీజీపీ వెల్లడించారు.

## మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

### : ఎమ్మెల్యే రేవూరి

### -మహిళా శక్తి వారోత్సవాలలో మహిళా భవనాలకు శంకుస్థాపన



వరంగల్ ప్రతినిధి, మే 26 (నేటి శుభోదయ) :ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా సంగెం మండలంలోని గవిచర్ల గ్రామ రైతు వేదికలో మహిళా శక్తి వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గవిచర్ల, తీగరాజు పల్లి, సోమ్లా తండా, పెద్ద తండా గ్రామాలలో నిర్మించనున్న మహిళా సమైక్య భవనం లకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. తొలుత రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళా సంఘాల వ్యవస్థ ప్రారంభమైనదని, దేశం రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల ద్వారా సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలోని మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేసిందన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పరిమితిని రూ” 5 లక్షల నుండి రూ”10 లక్షల వరకు పెంచి, బ్యాంకు రుణాల వడ్డీని ప్రభుత్వమే భరిస్తుంది అన్నారు. మహిళలకు ఉచితబస్ ప్రయాణం, పెట్రోల్ బంకులు,సోలార్ విద్యుత్ ఉత్పత్తి, రైస్ మిల్లులు, మహిళా శక్తి సూపర్ బజార్లు, మహిళా ఉత్పత్తుల మార్కెటింగ్కు అనుగుణంగా



ఆధునిక వసతులతో గ్రామ మహిళా భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.సంగెం మండల మహిళా సమైక్యకు బస్సు కొనుగోలు ద్వారా నెలకు దాదాపు 65 వేల ఆదాయం వస్తుందని అన్నారు. పరకాల మహిళా డైరీ ఏర్పాటు మహిళలపై పూర్తి నమ్మకంతో ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి మహిళా భాగస్వామ్యం కావాలని కోరారు.రేవంత్ అన్న నాయకత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో శంకుస్థాపనలు మేమే చేస్తాం, ప్రారంభోత్సవాలు మేమే చేస్తాం అని అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.మహిళల ఆర్థిక స్వావలంబన, సామాజిక అభివృద్ధికి తోడ్పడే మహిళా సమైక్య భవనాలు ఉపయోగపడతాయన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

## నందుపల్లి గ్రామంలో.. బాల్య వివాహాల అవగాహన సదస్సు

### = బాల్య వివాహాలు చట్టరీత్య నేరం దేశపాగ నరసింహ




( నేటి శుభోదయ మహేశ్వరం మే 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ ఆధ్వర్యంలో.. బాల్య వివాహాల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది 18 సంవత్సరాలలోపు బాలికలకు, 21 సంవత్సరాలలోపు బాలుడికి పెళ్లి చేయటం చట్ట విరుద్ధం అన్నారు బాల్యవివాహం జరిపించిన లేదా పాల్గొన్న ఏ వ్యక్తికైనా రెండు సంవత్సరాల కార్యగర శిక్ష మరియు లక్ష రూపాయల వరకు చేరినామా ఉంటుందని పేర్కొన్నారు.. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే ఈ నెంబర్ లకి 1098 100 112 181 ఫోన్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ యొక్క కార్యక్రమంలో... ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## షేక్ అబ్దుల్ రెహమాన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన షేక్ హాజీ బాబా

### మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా



( నేటి శుభోదయ మహేశ్వరం మే 26:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం ముస్లిం కమిటీ దివంగత ప్రధాన కార్యదర్శి లేట్ షేక్ ఇబ్రహీం కుమారుడు షేక్ అబ్దుల్ రెహమాన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ శంషాబాద్ ఎయిర్పోర్ట్ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ షేక్ ఇస్మాయిల్, డాక్యుమెంట్ రైటర్ మహమ్మద్ సమీరుద్దీన్, మిస్టర్ ఫ్యాషన్ రెడీమేడ్ షోరూం ప్రొప్రైటర్ మొహమ్మద్ సల్మాన్ ఖాన్, పెయింటింగ్ ఆర్టిస్ట్ షేక్ అబ్దుల్లా, షేక్ అబ్దుల్ రహీం, మహమ్మద్ పరాన్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు...

## జాతీయ సదస్సులో రంగారెడ్డి జిల్లా ఎస్సీ చైర్మన్‌గా క్యారగారి శ్రీధర్‌కు నియామక ఉత్తర్వులు



( నేటి శుభోదయ మహేశ్వరం మే 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కి చెందిన క్యార గారి శ్రీధర్ మాట్లాడుతూ.....న్యూఢిల్లీ లో ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్ ఆధ్వర్యంలో 15 రాష్ట్రాల ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ల జాతీయ సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధినాయకుడు,భారత ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరై,ఎస్సీ వర్గాల సాధికారత,సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబాటును పునరుద్ఘాటించారు. కార్యక్రమం అనంతరం ఎస్సీ డిపార్ట్మెంట్ నూతన జిల్లా చైర్మన్లకు నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా నియమితులైన క్యారగారి శ్రీధర్ కి రాజేంద్ర పాల్ గౌతమ్,ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ నగరిగారి ప్రీతం, అలాగే టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్, మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ఉత్తర్వులు అందజేశారు. ఈ నియామకం పట్ల జిల్లా నాయకులు,పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ,క్యారగారి శ్రీధర్ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి పార్టీకి మరింత బలం చేకూరుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఎవరి కులం ఎంతో.. వారికంత వాటా సభ విజయవంతం చేయాలి

**సామాజిక న్యాయం కోసం ప్రజలు ఐక్యంగా రావాలి : జేఏసీ కోఆర్డినేటర్ మహిపాల్**



కేశంపేట, నేటి శుభోదయ:"జై భీమ్.. జై భారత రాజ్యాంగం" నినాదాలతో కేశంపేట మండల జేఏసీ కోఆర్డినేటర్ మహిపాల్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నెల 28వ తేదీన షాద్‌నగర్‌లో నిర్వహించనున్న "ఎవరి కులం ఎంతో.. వారికంత వాటా" బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు బీసీ, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో 90 శాతం జనాభా కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వారి జనాభాకు అనుగుణంగా రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో వాటా కల్పించాలనే లక్ష్యంతో ఈ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు అందరికీ సమానంగా అందాలంటే ప్రజలు చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్య వాదులు, యువత, మహిళలు, సామాజిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని మహిపాల్ విజ్ఞప్తి చేశారు.

## గాజుల లీలమ్మకు ఘన నివాళి అర్పించిన నేతలు



కొణిజర్ల, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామ వాస్తవ్యులు దివంగత మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ గాజుల కృష్ణమూర్తి సతీమణి లీలమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల మున్నూరుకాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు సంతాపం ప్రకటించారు. రంగారావు మంగళవారం ఉదయం దివంగత లీలమ్మ భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఆమె కుమారులు రాజేష్, సురేష్,నరేష్, కూతురు నిర్మలను రంగారావు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి లక్ష్మీనారాయణ,యాస సత్యనారాయణ, గడల భాస్కర్ రావు, సర్పంచ్ గడల కళావతి, ఆకుల సురేష్, గడల సూర్యనారాయణ,యాస మునేశ్వర్ రావు,యాస రామారావు,గడల సాగర్, గడల శ్రీనివాస్,పీ.వీ.రావు తదితరులు స్వర్గీయ లీలమ్మ పార్థివదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మృతి పట్ల సంతాపం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## గాయపడిన చిన్నారికి రూ.20 వేల ఆర్థిక సహాయం



కేశంపేట,నేటి శుభోదయ :కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇరుకుల రాజు కుమార్తెకు కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు. చిన్నారి వైద్య ఖర్చుల కోసం గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇలాంటి క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా కాంగ్రెస్ నాయకుల సేవాభావాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి, డిప్యూటీ సర్పంచ్ రవి నాయక్, వార్డు సభ్యులు గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పీసీసీ చీఫ్, రాష్ట్ర మంత్రులన కలిసిన జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు కలిసి తెలంగాణ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, ప్రజాసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ లని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ భేటీలో నల్లా సంజీవ్ రెడ్డి , యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు , చైర్మన్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ , వీరేందర్ గౌడ్ , శ్రీదేవి , గిరి , శశిధర్ పట్వార్, గౌస్, రేణుక , శేఖర్ ముదిరాజ్, అలీ, జహంగీర్, రాములు గౌడ్ , నరేందర్ గౌడ్ , వంశీ , శివ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక వసతుల విస్తరణ, యువత , మహిళల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అభినందించారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న బృహత్తర కార్యక్రమాలను ప్రజలకి తెలియజేస్తూ పార్టీ నీ పటిష్టంగా తయారు చేయాలని వారు సూచించారు.




## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంపై బిఆర్ఎస్ ధ్వజం

**రైతుల పక్షాన గజ్వేల్‌లో 'కొనుగోలు దీక్ష' కు వంటేరు ప్రతాప్ రెడ్డి పిలుపు**

**వచ్చే నెల 1 నాటికి కొనుగోళ్లు బంద్ పెడితే ఊరుకోం : మంత్రి ఉత్తమ్‌కు హెచ్చరిక. సమస్యలు పరిష్కరించకుంటే రాజీవ్ రహదారి ముట్టడి**



గజ్వేల్, మే 26 : నేటి శుభోదయ:రైతు సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికొదిలేశాయని తెలంగాణ ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ధాన్యం నిల్వ ఉంచుకోవడానికి సరిపడా గోదాములు లేకపోవడం వల్లే రైతులు పండించిన పంటను రోడ్లపైనే ఉంచాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు గత 25 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క గోదాం కూడా నిర్మించలేకపోయారని మండిపడ్డారు. ఎర్రటి ఎండల్లో కుటుంబాలతో సహా రైతులు వడ్ల కుప్పల దగ్గర పడిగాపులు కాస్తున్నా కాంగ్రెస్ పాలకులకు పట్టింపు లేదన్నారు. పంటల కొనుగోలుపై బీజేపీ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని, కొనుగోలు చేయాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ 'దొంగే దొంగ అన్న చందంగా' ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వచ్చే నెల ఒకటో తేదీ నాటికి ధాన్యం కొనుగోళ్లు బంద్ చేస్తామంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేసి రైతును ఆదుకుందని గుర్తు చేశారు. ప్రస్తుత ఐకేపీ కేంద్రాల్లో, కల్లాల్లో వడదెబ్బతో చనిపోయిన రైతు కుటుంబాలకు రూ. ఒక కోటి ఎక్స్‌గ్రేసియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కుటుంబం ల్యాండ్ మాఫియాలో కూరుకుపోయిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు "దీపం ఉన్నప్పుడే ఇల్లు దోచుకోవాలి" అనే సిద్ధాంతాన్ని పాటిస్తూ ప్రజా సమస్యలను గాలికొదిలేశాయని ఆరోపించారు. రైతుల సమస్యలపై గజ్వేల్ మార్కెట్ యార్డు ముందు బుధవారం నాడు దీక్షా శిబిరం ఏర్పాటు చేసి 'వంట-వార్పు' కార్యక్రమంతో పాటు 'రైతు కొనుగోలు దీక్ష' చేపడుతున్నట్లు వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రకటించారు. జిల్లా కలెక్టర్, ఆర్డీవో, మరియు ఆయా మండలాల తహశీల్దార్లు పంట కొనుగోళ్లపై రైతులకు పూర్తి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో రాజకీయాలకు అతీతంగా, రైతు సానుభూతిపరులు, అన్ని పార్టీల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పఅధికారులు స్పందించి పూర్తి వివరణ ఇవ్వకుంటే రాజీవ్ రహదారిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు, అంబరి రామచంద్రం, అనంతుల ప్రశాంత్, పిఎసిఎస్ చైర్మన్లు బట్టు అంజిరెడ్డి, ఆలేటి ఇంద్రసేనారెడ్డి, యూత్ వింగ్ నాయకుడు జుబేర్ పాషా ఎంపీపీలు పాండుగౌడ్, రమేష్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, అమరేందర్, మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్, మాజీ ఎంపీటీసీ పొట్టోల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అర్జున్ గౌడ్ , మరియు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎముకలు, కీళ్ల సంరక్షణపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి

**- ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం -ఫారర్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి- ఫార్మా -- హెల్త్ డొమైన్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన- 200 మందికి పైగా ఉద్యోగులకు ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ**




విశాఖపట్నం: ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి అన్నారు. ఉద్యోగుల ఆరోగ్యం, భద్రతకు తమ సంస్థ అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. విశాఖపట్నం స్పెషల్ ఎకనామిక్ జోన్ లోని లీ ఫార్మా, లీ హెల్త్ డొమైన్ సంస్థలు హోబెల్ బెల్లోస్ కంపెనీ సహకారంతో ఉద్యోగుల కోసం ఉచిత ఎముకలు, కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ శిబిరానికి ఉద్యోగుల నుంచి విశేష స్పందన లభించగా, సుమారు 200 మందికి పైగా ఉద్యోగులు పాల్గొని వైద్య సేవలు పొందారు. శిబిరంలో భాగంగా ఉద్యోగులకు ఎత్తు, బరువు, నడుము-నెలవు నిష్పత్తి, హిమోగ్లోబిన్, రాండమ్ బ్లడ్ షుగర్, రక్తపోటు, హ్యాండ్ గ్రిప్ స్ట్రెంత్, శరీర ఉష్ణోగ్రత, బాడీ కంపోజిషన్, బోన్ మినరల్ డెన్సిటీ వంటి పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్యులు, న్యూట్రిషనిస్ట్‌లు పరీక్షల నివేదికలను పరిశీలించి ఆరోగ్య పరిరక్షణపై సూచనలు అందించారు. అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ, శరీరంలో ఎముకలు, కీళ్ల సంరక్షణకు ప్రతి ఒక్కరూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.



ముఖ్యంగా ఉద్యోగులు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, సరైన ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని కోరారు. వైద్య శిబిరానికి జయలక్ష్మి, సరోజిని సమన్వయకర్తలుగా వ్యవహరించగా, డాక్టర్ రాధిక వైద్య సేవలు అందించారు. న్యూట్రిషనిస్ట్‌లు మాధురి, క్రాంతి, జీఎన్ఎమ్ సిబ్బంది భాగ్యలత, పవని, హోబెల్ బెల్లోస్ సీఓఓ వర్మతో పాటు లీ ఫార్మా, హోబెల్ బెల్లోస్ బృందాలు చురుగ్గా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశాయి.

## ఆకాల వర్షం కు నష్టపోయిన వారికి న్యాయం చేయాలి

**- కాంగ్రెస్ పాలేరు డివిజన్ నాయకులు రావెళ్ల కృష్ణారావు**



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఆకాల వర్షం కు దెబ్బతిన్నందుకు బాధితులకు నష్టపరిహారం అందించాలని పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు కోరారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఆకాల వర్షం కు దెబ్బతిన్న ఇళ్ల ను పరిశీలించారు. మంగాపురంతండా లో రైస్ మిల్లు ను సందర్శించారు. నష్టం ను పరిశీలించారు. బాధితులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రకృతి వలన అనేక మంది తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ఒక్క రైస్ మిల్లులో దాదాపు రూ. 10 లక్షల కు పైగా నష్టం వాటిల్లిందని అన్నారు. ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో సమగ్ర సర్వే చేసి బాధితులకు నష్టపరిహారం అందించాలని కోరారు. అదే విధంగా నాచేపల్లి, బైరవునిపల్లి, మంగాపురంతండా లో ఆకాల వర్షం కు నష్టపోయిన వారిని ఆదుకోవాలని కోరారు. స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితుల వివరాలు నమోదు చేయించాలని సూచించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి బాధితులకు అండగా నిలుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పాల్గొన్నారు.



## మంగాపురం లో క్షుద్రపూజలు - చేతబడి చేశారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: అర్ధరాత్రి పసుపు, కుంకమ్మ, నిమ్మకాయలు నాటు కోడి, ఎర్రటి అన్నం ముద్దలు, ఇంట్లో నుంచి తాంత్రిక పూజలు, తమ కు చేతబడి చేశారని బాధితులు స్థానిక పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా లో తేజావత్ కళ్యాణి-గిరి దంపతులకు గ్రామంలో ఓ మహిళ చేతబడి చేయించిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటి ముందు మంత్రించిన నిమ్మకాయలు, పసుపు, కుంకమ, నల్లకోడి తో ఓ తాంత్రికుడు క్షుద్ర పూజలు చేశారు. గ్రామానికి చెందిన ఓ మహిళ కూసుమంచి మండలం లోని ఓ తాంత్రికుడు కు తమ ఫోటోలు, మా వివరాలు అందించి వారికి చేతబడి 'చేయాలని తాంత్రికుడు కు రూ.20 వేలు ను అందించినట్లు సమాచారం. ఈ మేరకు ఇటీవల తాంత్రికుడు పూజలు వినిపిస్తుండటంతో భయమేస్తోందని తాంత్రికుడు చేతబడి విషయం ను వారి కి అనుకూలమైన, వారితో సన్నిహితంగా ఉన్న వ్యక్తి తమకు వివరాలు అందించారని ఫిర్యాదు లో పేర్కొన్నారు. క్షుద్ర పూజల పై సమగ్ర విచారణ చేసి తమకు న్యాయం చేయాలని, తేజావత్ కళ్యాణి దంపతులు స్థానిక పోలీస్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు.

## గ్రామదీపికల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: గ్రామదీపికల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో గ్రామదీపికలు నిరవదిక సమ్మె లో భాగంగా మంగళవారం దీక్ష శిభిరం ను సందర్శించారు. సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామ దీపికల సమస్యల ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఏ ఒక్క వర్గం కు న్యాయం చేయటం లేదన్నారు. వారి న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించే వరకు వారు చేస్తున్న ఆందోళన లకు తమ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీరు మార్చుకుని 'వెంటనే వారి డిమాండ్ల ను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సూరయ్య, మాదాసు ఆదాం, టీడీపీ నాయకులు గోగినేని వెంకట సీతారాంబాబు, సీపీఎం మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి, పగిడికత్తుల నాగేశ్వరరావు పలువురు గ్రామదీపికలు పాల్గొన్నారు.

## సంకరబోయిన వీరన్న కుటుంబాన్ని పరామర్శించిన

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్**



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో అకాల మరణం తో కన్నుమూసిన కాంగ్రెస్ అభిమాని సంకరబోయిన వీరన్న కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ పరామర్శించారు. వీరన్న నివాసానికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముఖ్యంగా వీరన్న భార్యను ధైర్యం చెప్పి, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ,"వీరన్న మరణం వ్యక్తిగతంగా నాకు తీరని లోటు. చిన్ననాటి నుంచి ఎంతో ఆప్యాయతతో కలిసిమెలిసి పెరిగిన మంచి మిత్రుడిని కోల్పోయాను" అని భావోద్వేగానికి గురయ్యారు."కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలపై వీరన్నకు అపారమైన మక్కువ ఉండేది. పార్టీ కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండి పనిచేసేవాడు. నాయకుల కంటే కార్యకర్తలే పార్టీకి బలం అని నమ్మిన నిజమైన కాంగ్రెస్ సైనికుడు వీరన్న" అని కొనియాడారు. అలాగే," మనిషి వెళ్లిపోయినా ఆయన మంచితనం, సేవాభావం, స్నేహం ఎప్పటికీ గుర్తుండి పోతాయి. వీరన్న లాంటి వ్యక్తులు సమాజానికి ఆదర్శం" అని పేర్కొన్నారు. వీరన్న కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, వారి కుటుంబానికి తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ప్రెసిడెంట్ బండారు సత్తిరెడ్డి, మోటపోతుల శ్రీనివాస్, అన్న బత్తుల సత్తిబాబు కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వి.ఓ.ఏల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

**- సమ్మెకు మద్దతు ప్రకటించిన చొప్పకట్లపాలెం ఉప సర్పంచ్ పల్లా కొండలరావు**




బోనకల్, నేటి శుభోదయ ::: ఐ.కె.పి వి.ఓ.ఏల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని చొప్పకట్లపాలెం ఉప సర్పంచ్ పల్లా కొండలరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జే.ఏ.సీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వి.ఓ.ఏలు సమ్మె బాట పట్టారు. రెండో రోజు మంగళవారం బోనకల్ తహశీల్దార్ కార్యాలయం ముందు వి.ఓ.ఏల సమ్మె శిబిరం వద్ద కూర్చుని వారికి మద్దతు ప్రకటించారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కనీస వేతనం, అర్హులైన వారిని సి.సిలుగా పదోన్నతి కల్పించడం, సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్.ఆర్ పాలసీ అమలు చేయడం, ఇరవై లక్షల ఆరోగ్య భీమా కల్పించడం, పని భారం తగ్గించుకోవడానికి ట్యాబ్ ఇచ్చి దానికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం, జి.ఓ 58 ను సవరించాలన్న వి.ఓ.ఏల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేసి నిరవధిక సమ్మెను విరమింపజేయాలని కోరారు. మండుటెండలో మండలంలోని వివిధ గ్రామాల వి.ఓ.ఏలు ఐక్యంగా, పట్టుదలతో సమ్మె కొనసాగించడం అభినందనీయమని పల్లా కొండలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వి.ఓ.ఎలు బోయినపల్లి దివ్య, విజయ, ఉష , మీరాబీ, ప్రమీల, రాజకుమారి, కృషచణవృా, ఫర్జానా, రమాదేవి, ప్రసునాంబ, ఖాసిం, నాగరాజు లు పాల్గొన్నారు.

## రహదారులపై విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ఎండ తీవ్రత నుండి రక్షణకు తగిన జాగ్రత్తలు పాటించాలి

- కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన నేర సమీక్ష సమావేశంలో ఎస్పి రోహిత్ రాజు




కొత్తగూడెం, నేటి శుభోదయ ::: జిల్లా ఎస్పీ కార్యాలయం నందు మంగళవారం నేర సమీక్ష సమావేశం కొత్తగూడెం సబ్ డివిజన్ అధికారులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని రహదారులపై పెట్రోలింగ్, గస్తీ ఇతర విధులను నిర్వహించు అధికారులు సిబ్బంది వేసవికాలంలో ఎండ తీవ్రత నుంచి రక్షణ పొందడానికి తగిన జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు. విధులు నిర్వహించు సిబ్బంది సమ్మర్ కిట్లను క్యారీ చేయాలని డిహైడ్రేషన్కు గురికాకుండా తరచుగా మంచినీటిని తీసుకుంటూ ఉండాలని ప్రజా సేవతో పాటు ఆరోగ్యం పట్ల కూడా తగిన జాగ్రత్త వహించాలి అని సూచనలు చేశారు. అదేవిధంగా రానున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకునే విధంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా భద్రత ఏర్పాట్లును చూడాలని, పశువుల అక్రమ రవాణా జరగకుండా చెక్పోస్టుల వద్ద గస్తీ పెంచాలని సూచనలు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు అడిగి



తెలుసుకుని సమగ్ర దర్యాప్తు చేసి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, శ్రీలక్ష్మి,కరుణాకర్, ప్రతాప్, ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దుబాయ్‌లో ఉద్యోగ అవకాశాలు....

**జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్**



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , మే - 26, నేటి శుభోదయ:తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ద్వారా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (దుబాయ్) లో వివిధ ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతున్నట్లు పెద్దపల్లి జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ రిక్రూట్‌మెంట్‌ను తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ద్వారా నిర్వహిస్తున్నారు.యు.ఏ.ఇ లో టైల్ మేసన్స్, షట్టరింగ్ కార్పెంటర్, ఆర్‌సిసి వర్కర్, స్టీల్ ఫిక్సర్, స్కాఫోల్డర్, జనరల్ హెల్పర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు అవసరమని పేర్కొన్నారు.టెక్నికల్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు ~ాజుణ 1453 (సుమారు ×చీ= 37,800/-) జీతం, ఫుడ్ అలవెన్స్, అటెండెన్స్ బోనస్ కల్పించబడుతుందని, జనరల్ హెల్పర్ పోస్టులకు ~ాజుణ 1200 (సుమారు ×చీ= 31,200/-) జీతం అందించబడుతుందని, అభ్యర్థులకు కనీసం 1 సంవత్సరం అనుభవం ఉండాలి ఫ్రెషర్స్ కూడా జనరల్ హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండాలని, కంపెనీ వారే వసతి, రవాణా సదుపాయాలను కల్పిస్తారని, ప్రారంభ ఒప్పంద కాలం (కాంట్రాక్ట్) 2 సంవత్సరాలు ఉంటుందని,ఆసక్తి గల అభ్యర్థులు తమ నవీకరించిన రెజ్యూమేను శీఎశీఎ.తీవంబఎవఏస్త్రఖఅశ్రీ.ఎశీఎ కు పంపాలని సూచించారు.మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ ని సందర్శించవచ్చని, 8328602231, 9440050951 , 9440051452 ఫోన్ నంబర్ల నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సత్తుపల్లి నియోజక వర్గం రైతులకు శుభవార్త





సత్తుపల్లి, నేటి శుభోదయ ::: ఉద్యాన పంటలైనా మిరప తోటలు , మొక్కజొన్న కూరగాయలు,మామిడి,నిమ్మ,జామ,పామాయిల్ పంటలు వేసే రైతులకు బిందు, తుంపర్ల సేద్యం పథకం ద్వారా రైతులకు డ్రిప్ పరికరాలు సబ్సిడీ పద్ధతి లో మంజూరు చెయ్యడం జరుగుతుంది. మెరక పంటలు వేసే రైతులు నీటి వసతి అనగా పొలం లో బోర్ లేదా బావి ఉండి కరెంట్ కలెక్షన్ కలిగి, భూమి కి పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులు అర్హులు కాబట్టి పైన తెలిపిన పంటలకు దరఖాస్తు చేసుకోవడానికి సంప్రదించ వల్సిన ఫోన్ నెంబర్ బిందు సేద్యం ఫీల్డ్ ఆఫీసర్ టి.సుమన్ 7893777631కి సంప్రదించగలరు అని తెలిపారు.

## గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ని కలిసిన వెలుగుమట్ల బాధితులు



ఖమ్మం, నేటి శుభోదయ :: భూదాన భూమిలో నివాసం ఉంటున్న పేదల ఇళ్లను కూల్చి వారిని రోడ్డున పడవేసిన సంగతి ఈ ప్రపంచానికి తెలిసినదే ఆ విషాదకరమైన ఘటన చూసి డాక్టర్ విశారదన్ మహరాజ్, కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నా అమర నిరాహారదీక్షల అనంతరం 311 మందికి అదే వెలుగుమట్లలో ఇళ్ల పట్టాలు ఇవ్వటం జరిగింది. ఇంకా 500 మందికి ఇల్లు ఇవ్వకుండా రకరకాల కారణాల చేత వారిని మోసం చేసింది. అందుకు విశారదన్ మహరాజ్, కవిత ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ ని కలిసి వెలుగుమట్ల అంశాన్ని వివరంగా తెలియపరచడం జరిగింది, గవర్నర్ కూడా అదే స్థాయిలో న్యాయం చేస్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. ఇదివరకే జస్టిస్ చంద్రకుమార్, బాధితులు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి తమ బాధను వేల్లపుచ్చుకున్నారు . శ్రీనివాస్ రెడ్డి తక్షణమే అందరికీ అదే స్థలంలో ఇల్లు నిర్మిస్తా అని మాటిచ్చారు కానీ ఇంతవరకు ఏమి చేయలేదు . ఈ సందర్భంగా విశారదన్ మారాజు మాట్లాడుతూ గవర్నర్ మీద మాకు పూర్తిగా నమ్మకం ఉందని బాధితులకు న్యాయం చేస్తారని అన్నారు . ప్రభుత్వం ఇంకా మొండి వైఖరిగా వెళితే అత్యంత భయంకరమైన ఉద్యమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తోట ముదిరాజ్ రాఘవేంద్ర , రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు , భూదాన బాధితుల కమిటీ కన్వీనర్ కె వి కృష్ణారావు , వట్టే ఉదయ్ కిరణ్ , మట్ట నవ్య , సోమ ఉమారాణి , షేక్ హమిద్ పాషా , శివరాత్రి కృష్ణ తదితరులు గవర్నర్ ని కలవడం జరిగింది.

## బాల్య వివాహాల నిర్మూలనకు ఏకగ్రీవ తీర్మానం



కేశంపేట, నేటి శుభోదయ్యా:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా అల్వాల గ్రామపంచాయతీలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిరోధక చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించారు.గ్రామపంచాయతీ పరిధిలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని, చట్టబద్ధ వయస్సు పూర్తికాని బాలబాలికల వివాహాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వహించరాదని సమావేశంలో నిర్ణయించారు. గ్రామస్థాయి సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎం లు, ఉపాధ్యాయులు, స్వయం సహాయక సంఘ సభ్యులు, వార్డు సభ్యులు ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అనుమానాస్పద బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే అధికారులకు తెలియజేయాలని స్పష్టం చేశారు.అదేవిధంగా గ్రామంలో అవగాహన ర్యాలీలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించి బాలల హక్కులు, బాలికల విద్యాభివృద్ధి, చట్టబద్ధ వివాహ వయస్సుపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లంకాల సురేష్ రెడ్డి, ఉపసర్పంచ్ మల్లేష్, వార్డు సభ్యులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి, ఏపీవో అజీజ్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, కిశోర బాలికల స్నేహ గ్రూపు సభ్యులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాం

- కూనంనేని సహకారంతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడతాం
- ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం మా బాధ్యత
- 12వ డివిజన్లో తాగునీటి సమస్యలు పునరావృతం కాకుండా ఒకేదఫా మూడు బోర్లు మంజూరు- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం, ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తాం- కార్పొరేషన్ పరిధిలోని ప్రజల సేవ చేయడమే ఏకైక ధ్యేయం- కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కార్పొరేషన్ ప్రజలకు తాగునీటి సమస్యల నుంచి శాశ్వత ఉపశమనం కల్పించే దిశగా కీలక చర్యలు కొనసాగుతున్నాయని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని 12వ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లో మంగళవారం ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ఏర్పాటు చేసిన మూడు నూతన బోర్లను మేయర్ మూడ్ గణేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సహకారంతో కొత్తగూడెం పట్టణ అభివృద్ధికి మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతున్నామని, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ముఖ్యంగా 12వ డివిజన్, భగత్‌సింగ్‌నగర్ ప్రజలకు తాగునీటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. అలాగే తాము ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజాసేవే తమ ధ్యేయమని, ఇందుకోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని, ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను సమకూరుస్తామని వివరించారు. కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి కంచర్ల జమలయ్య, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, నాయకులు భవాని ప్రసాద్, సాంబిరెడ్డి, 12వ డివిజన్ కార్పొరేటర్ నాగలక్ష్మి, 53వ డివిజన్ కార్పొరేటర్ బండి నరసింహారావు, 49వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్, 12వ డివిజన్ భగత్‌సింగ్‌నగర్ ప్రజలు, కొత్తగూడెం కార్పొరేషన్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం... సొంత నిధులతో బోర్ వేయించిన చిలుక ఉపేందర్ రెడ్డి



( నేటి శుభోదయ మహేశ్వరం మే 26::) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం:ఉమ్మడి ఆర్కే పురం డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో వేసవి కాలంలో తీవ్ర నీటి కొరత నెలకొంది.కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కాలనీ అసోసియేషన్ సభ్యుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి వెంటనే స్పందించారు.నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో స్వంత నిధులతో కొత్త బోర్ వేయించి కాలనీ ప్రజలకు తాగునీటి సమస్యకు ఉపశమనం కల్పించారు.ఈ చర్యపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముప్పిడి లింగా స్వామి గౌడ్,శ్రీకృష్ణ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యాదగిరి యాదవ్,ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్,పెద్దవూర సైదులు,జెనిగే శ్రీశైలం యాదవ్,తిరుపతయ్య, యాదయ్య,శాంతమ్మ,నరసింహా యాదవ్,నర్సింగ్ యాదవ్,జంగయ్య యాదవ్,రవి,యాదయ్య గౌడ్,దోతీ రాజు,ముత్యాలు, సత్యనారాయణ,సత్తయ్య, శ్రీనివాస్ గౌడ్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ ఏఎన్ఎంలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి


- ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నర్సింహా
- ఘనంగా రెండవ ఏఎన్ఎంల జిల్లా మహాసభ




ఖమ్మం అర్బన్, నేటి శుభోదయ :: గ్రామీణ స్థాయిలో ప్రజల ఆరోగ్యం కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న రెండవ ఏఎన్ఎంలకు ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం బైపాస్ రోడ్డులోని గిరిప్రసాద్ భవన్లో రెండవ ఏఎన్ఎం యూనియన్ (ఏఐటియుసి) ఖమ్మంజిల్లా రెండవ మహాసభ జిల్లా అధ్యక్షులు తమ్మారపు జయమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన నర్సింహా మాట్లాడుతూ రెండవ ఏఎన్ఎంలు వ్రాత పరీక్ష రాసి రెండేళ్లు దాటినా ప్రభుత్వం పోస్టులు నింపడంలో నత్తను తలపిస్తుందని విమర్శించారు. తక్షణమే పోస్టుల సంఖ్యను పెంచి ఎంపిహెచ్ఎ (ఫ్) భర్తీ ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నిత్యం ప్రజల ఆరోగ్యం కోసం పనిచేసే ఏఎన్ఎంలకు హెల్త్ ఇన్సూరెన్స్ కూడా లేకపోవడం తీవ్ర అన్యాయమన్నారు. ప్రభుత్వానికి వైద్య రంగంలో పునాదిగా ఉన్నటువంటి రెండవ ఏఎన్ఎంల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపి - న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రెండవ ఏఎన్ఎంలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వ్రాత పరీక్షలో ఉద్యోగం రాకుండా మిగిలిన పోయిన వారికి 100 శాతం గ్రాస్ శాలరీ, రూ.10 లక్షల హెల్త్ - ఇన్సూరెన్స్, రూ.10 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్, రూ.10 లక్షల రిటైర్మెంట్ బెన్ఫిట్ అమలు చేయాలని - డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. భవిష్యత్ పోరాటాలకు రెండవ ఏఎన్ఎంలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గాదె - లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం (ఏఐటియుసి) రాష్ట్ర నాయకురాళ్లు సుమతి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కకాటుతో మహిళ మృతి చెందడం అత్యంత బాధాకరం

- బాధిత నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి
- వీధి కుక్కల నివారణకు అధికారులు తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలి
- ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా



లక్ష్మీదేవిపల్లి, నేటి శుభోదయ ::: కుక్కకాటుతో మహిళ మృతి చెందడం అత్యంత బాధాకరమని, బాధిత నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ఎస్సీ కాలనీ, చాటివారిగూడెం గ్రామపంచాయతీకి చెందిన మారె రాములమ్మ (50) అనే మహిళ కుక్కకాటుతో మృతి చెందగా, మంగళవారం ఆమె భౌతికకాయాన్ని ఆయన సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వీధి కుక్కల సంచారం విపరీతంగా పెరిగిపోయిందని,



కుక్కకాటు వల్ల ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాములమ్మ మృతి పట్ల తన గాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల నివారణకు గట్టి చర్యలు చేపట్టాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కోణంనేని సాంబశివరావు మృతురాలి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. కాగా నివాళులర్పించిన వారిలో జ్యోతిబసు, పిచ్చయ్య, మిరియాల రాము, లక్ష్మయ్య, జాన్సన్, క్రాంతి, రాజేష్ కళ్యాణ్ జ్ఞానముత్యం తదితరులు ఉన్నారు.

## కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు మారాలి

**"మీడియా అకాడమీ చైర్మన్"**




హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళీ ఆర్యం) మే 26; కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు మారాలని తెలంగాణ రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నాడు హైదరాబాదులోని తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో అనుమకొండ జిల్లా నూతన టియుడబ్ల్యూజె కమిటీ ప్రతినిధులు ఆయనమర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశవరెడ్డి కార్యదర్శి ఉటుకూరు సాయిరాం కోశాధికారి విష్ణువర్ధన్లు మీడియా అకాడమీ చైర్మన్ శాలువా పుష్పగుచ్ఛంతో సత్కరించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను అకాడమీ చైర్మన్ వృత్తి నైపుణ్యంపై ప్రత్యేక శిక్షణ అవసరం : అభినందించిన తర్వాత ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వృత్తి నైపుణ్యాన్నిమరింతమెరుగుపరుచుకోవాలని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. అనంతరం టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ నీ జిల్లా నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా నాయకులను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. యూనియన్‌పై ప్రతి సభ్యుడికి నమ్మకం కలిగే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. క్రమశిక్షణతో పని చేస్తూ సంఘం పటిష్టతకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బోల్లారపు సదయ్య, కోశాధికారి అమర్, రాష్ట్ర నాయకులు గాడిపెల్లి మధు, కంకణాల సంతోష్ పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ లో ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

- పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ శిక్షణతో రాణిస్తున్న పోలీస్ పిల్లలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 23,24 తేదీల్లో నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన అండర్ - 11,13 జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ - 2026 సింగిల్స్, డబుల్స్ పోటీలలో ప్రతిభ చూపి 12వ యోనెక్స్- సన్‌రైజ్ తెలంగాణ రాష్ట్ర సీనియర్, సబ్-జూనియర్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్లకు అర్హత సాధించిన క్రీడాకారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఇటీవల రాష్ట్ర డీజీపీ నూతనంగా ప్రారంభించిన పోలీస్ స్పోర్ట్స్ కంప్లెక్స్ లో బ్యాడ్మింటన్ శిక్షణ పొందిన పోలీస్ సిబ్బంది పిల్లలు ఇస్లావత్ కీర్తిష్, వి.నిశాంత్, వి శ్రీ మేధాన్షా,( టి మనోజ్, వి రోహిత్ సీనియర్ విభాగం కోచ్ లు ) జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ లో ప్రతిభ చూపటం అభినందనీ యమన్నారు.క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని అన్నారు. బ్యాడ్మింటన్ వంటి క్రీడలకు మరింత ప్రోత్సాహం అందించి క్రీడల్లో రాణిస్తున్న పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


# కేబుల్ టీవీ ఛానళ్ల సమస్యలు పరిష్కరించాలి

### ఐడపీఆర్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన తెలంగాణ కేబుల్ టీవీ జేఏసీ



నేటి శుభోదయ హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రంలో కేబుల్ టీవీ ఛానళ్లు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కేబుల్ టీవీ జేఏసీ ప్రతినిధులు ఐడపీఆర్ కమిషనర్ ముకుంద రెడ్డి ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా కేబుల్ టీవీ ఛానల్ నిర్వాహకులు ఎదుర్కొంటున్న ఆర్థిక, సాంకేతిక, పరిపాలనా సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ ప్రకటనల పంపిణీలో చిన్న మరియు స్థానిక కేబుల్ టీవీ ఛానళ్లకు కూడా సమాన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాలు మరియు స్థానిక స్థాయిలో ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో కేబుల్ టీవీ ఛానళ్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అయినప్పటికీ ప్రభుత్వ ప్రకటనలు ప్రధానంగా పెద్ద మీడియా సంస్థలకే పరిమితం కావడం వల్ల స్థానిక మీడియా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేబుల్ టీవీ రంగాన్ని పరిరక్షించేందుకు ప్రత్యేక విధానాలు రూపొందించి, స్థానిక మీడియా సంస్థలకు ప్రోత్సాహం అందించాలని కోరారు.వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ ముకుంద రెడ్డి, జేఏసీ ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ సమన్వయకర్త బి. నరసింహాచారి, కన్వీనర్ డాక్టర్ మహ్మద్ యాసిఫ్ పాషా, పొదిల వెంకట్, కే. కోటేశ్వరరావు, మహేష్ కుమార్ ఉపాధ్యాయ, భరత్, కిరణ్, కిషోర్, బాలు, రవి, బ్రహ్మం, శ్రీనివాస్, బసవరాజు, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత సూసైడ్



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి) నిజామాబాద్ రూరల్ ధర్పల్లి మండలంలోని గోవింద్ పల్లి గ్రామం లో వివాహిత సూసైడ్ చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. మోస్రాకు చెందిన పిట్ల మోహన్ కుమార్తె లక్షిత/కవిత(22)కు గోవిందపల్లికి చెందిన నెహ్రూతో ఏడాది క్రితం పెళ్లైంది. ఈక్రమంలో కవిత ఇవాళ ఇంట్లో ఉరేసుకుంది. కాగా పెళ్లి అనంతరం నుంచి రూ.2 లక్షల అదనపు కట్నం కోసం భర్త, అత్తమామలు వేధిస్తున్నారని మృతురాలి కుటుంబీకులు ధర్పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై విచారణ చేపట్టారు

# ఈపీఎఫ్ఓ నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### : ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం, ఖమ్మం వారు మే 27న (బుధవారం) ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు "నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని ఖమ్మం లలిత జ్యూవెలరీ వద్ద నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు వివిధ సేవలు, అవగాహన కార్యక్రమాలు అందించ బడతాయి అని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్ లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

# సామినేని హత్య నిందితులపై చర్యలు తీసుకోవాలి

### : నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సి పి ఎం పార్టీ నాయకులు సామినేని రామారావు హత్య నిందితులను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ ని కలిసి వినతి పత్రం అందజేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, చింతకాని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి తో కలిసి చింతకాని మండలంలోని పాతర్లపాడు గ్రామంలో సి పి ఎం నాయకులు సామినేని రామారావు హత్య గావించిన దోషులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గత నాలుగు పర్యాయాలు మధిర నియోజక ప్రజలు ఆదరించి విజయానికి తోడ్పడ్డారని, భట్టి విక్రమార్క శాంతి కాముకూలని కొనియాడారు. అంతే గాక భట్టి విక్రమార్క ఏనాడు హింసా రాజకీయాలను ప్రోత్సహించలేదని,రాజకీయంగా కక్ష్య రాజకీయాలు చేయలేదని అన్నారు. అదే విధంగా నాలుగు పర్యాయాలు గెలిపించిన ప్రజల అభివృద్ధికొరకు అహర్నిశలు పాటుపడుతున్నారని అన్నారు. అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో అల్లకల్లోలంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ పథకాల అమలకు రూపకల్పన గావించి, రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్నారని అన్నారు.

# విజయవాడ నడిబొడ్డున స్వర్గీయ వంగవీటి రంగా విగ్రహ ఏర్పాటుకు తోడ్పాటు

### : ఎం పి వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నగరం నడిబొడ్డున స్వర్గీయ వంగవీటి మోహన రంగారావు భారీ విగ్రహాలను నెలకొల్పేందుకు తోడ్పాటు అందిస్తానని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హామీనిచ్చారు. కాపు జాగృతి అధ్యక్షులు చందు జనార్ధన్ ఆధ్వర్యాన రాధా-రంగా మిత్రమండలి ప్రముఖులు హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో మంగళవారం ఎంపీ రవిచంద్రను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చెన్నుపాటి శ్రీనివాసరావు, చింతల రామారావు (బాబీ), చింతల శ్రీనివాసరావు, సుంకర రవికుమార్ (చంటి), అడబాల సాంబశివరావు, సత్యనారాయణ తదితరుల విజ్ఞప్తి మేరకు ఎంపీ రవిచంద్ర సానుకూలంగా స్పందించారు. విజయవాడ నగరం నడిబొడ్డున దివంగత నేత రంగా రెండు భారీ విగ్రహాలను నెలకొల్పేందుకు బ్లాక్ గ్రానైట్ అందజేయాల్సిందిగా ఎంపీ రవిచంద్రను వారు కోరారు.ఈ సందర్భంగా ఆయన వెంటనే సానుకూలంగా స్పందిస్తూ ఢిల్లీలోని నేషనల్ పోలీస్ మెమోరియల్ కు 370 మెట్రిక్ టన్నుల,కర్తవ్యపథ్ వద్ద నెలకొల్పిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ఖమ్మం క్వారీ నుంచే బ్లాక్ గ్రానైట్ పంపించానని పేర్కొన్నారు. దివంగత నేత రంగా విగ్రహాలను నెలకొల్పేందుకు ఎంపిక చేసుకున్న గ్రానైట్ అందజేస్తానని ఎంపీ రవిచంద్ర హామీనిచ్చారు. ఈ సందర్భంగా వారు ఎంపీ వద్దిరాజు, మున్నూరుకాపు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన శీలంశెట్టి వీరభద్రంలను శాలువాతో సత్కరించారు.

# బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం

### సర్పంచ్ దండేవేనా సంధ్యా బానేష్



మంథని, మే-26,నేటి శుభోదయ: బాల్య వివాహాలను నిర్మూలించాలని ఇందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని గుంజపడుగు గ్రామ సర్పంచ్ దండేవేనా సంధ్య భానేష్ కోరారు. మంగళవారం మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన అమ్మాయిలకు 21 సంవత్సరాలు నిండిన అబ్బాయిలకు వివాహాలు చేయాలనే చట్ట నిబంధనను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. బాల్య వివాహాల వల్ల ఆడపిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయని చిన్న వయసులోనే వివాహాలు చేయడం వలన తల్లి శిశువుకు ఆరోగ్యం ప్రమాదకరమన్నారు. అలాగే కుటుంబ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. ఈ మేరకు గుంజపడుగు గ్రామంలో అందరి సహాయ సహకారాలతో బాల్యవివాహాలను అడ్డుకోవాలని సర్పంచ్ గ్రామ ప్రజలను కోరారు. పిల్లలను చదివించాలని చట్టాలను గౌరవించాలని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ అరుణ, ఉప సర్పంచ్ ఎలుక లక్ష్మీ సదానంద, వార్డు సభ్యులు భోగే రాజేశ్వరి, దేవళ్ళ లక్ష్మీ, దొడ్డిపట్ల శంకర్, బోగే సంపత్తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం..

### క్రీడా స్ఫూర్తి ముఖ్యం .

### -బిఆర్ఎస్ పార్టీ వైరా సభ్యత్వ ఇంచార్జ్ ఆర్జెసి కృష్ణ.



ఏన్కూరు, నేటి శుభోదయ::గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలని బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ సభ్యత్వ ఇన్చార్జ్ ఆర్ జె సి కృష్ణ అన్నారు. ఏన్కూరు క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 5 నుండి 9 మండలాల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. మంగళవారం జరిగిన ముగింపు క్రికెట్ పోటీల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తి ముఖ్యమని తెలిపారు. గెలుపు,



ఓటమిల నుండి గుణ పాఠ ల ను నేర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బానోత్ మనీషా లక్ష్మి, లాకావత్ గిరిబాబు, బాదావత్ బాలాజీ, కట్టా కృష్ణార్జున్, కిలారు కిరణ్, వనమా విశ్వేశ్వరరావు, కొత్త వెంకటేశ్వరరావు, మండలం నాయకులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, రైలు, ఎంద్రాతి మోహన్రావు, చీటీ కోటేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు, చీటీ ముత్తయ్య, జారా సాంబయ్య, కడియాల బాబు, భానోత్ వెంకన్న, షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.ఈనెల ఐదు నుండి 26 వరకు జరిగిన 9 మండలాల స్థాయి క్రికెట్ పోటీల్లో ఏన్కూరు జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది, కొనిజర్ల ద్వితీయ స్థానం, పూసలపాడు తృతీయ, అంజి 11, నాలుగో బహుమతి గెలుపొందాయి. గెలుపొందిన జట్లకు నగదు ప్రోత్సకాలతో పాటు, షీల్డ్ లను అందజేశారు. ఏన్కూరు జట్టు ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలు వీరే. ధర్మపురి నరేష్, నజీర్, అవినాష్, వంశీ ,బుచ్చుల నరేష్, ఉపేందర్ ,నర్సి, ఖాసిం, పెదబాబు, శేఖర్, అంజి, రాంబాబు ,కేకే ,సచిన్, రవి, ప్రదీప్, నాగి, మొదటి స్థానంలో నిలిచిన విజేతలు.

# బీజేపీ యాత్రతో కదులుతున్న ప్రభుత్వం

### నెల రోజులుగా ధాన్యం కొనుగోలు లేదు.. రైతుల గోస వర్ణనాతీతం..

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 26 నేటి శుభోదయ :బిజెపి చేపట్టిన బస్సు యాత్రతో రాష్ట్ర ప్రభుత్వం కదులుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.రైతు గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా రెండో రోజు భువనగిరి,ఆలేర్,జనగాం మార్కెట్ యార్డులోని ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఇప్పటికే ధాన్యం కొనుగోలు పూర్తి కావాల్సి ఉన్నా..నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు.రాష్ట్రంలోని పలుచోట్ల సుమారు 40 రోజులుగా ధాన్యం కొనుగోలు చేయని పరిస్థితి నెలకొంది అన్నారు.అనేకచోట్ల రైతులు తమ గోడును



వెళ్ళబోసుకుంటున్నారని పేర్కొన్నారు.తాము వెళ్తున్న మార్కెట్ యార్డ్ పేరును తెలుసుకొని ముందస్తుగానే లారీలను పంపుతున్నారన్నారు.ప్రభుత్వం ఇలాగే స్పందిస్తుందంటే తాము గ్రామ గ్రామాన వెళ్లి రైతులకు అండగా నిలుస్తామన్నారు.ఒకవైపు వాతావరణ శాఖ ఎండలపై హెచ్చరికలు జారీ చేస్తే...రైతులు మాత్రం అదే ఎండలో రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారన్నారు.

# బాల్య వివాహాల వద్దు! వెల్జాల్ సర్పంచ్

### -18 ఏళ్లు నిండిన తర్వాతే అమ్మాయిలకు, 21 ఏళ్లు నిండిన తర్వాతే అబ్బాయిలకు వివాహాలు -సర్పంచ్ వానరాశి రాములమ్మ




నేటిశుభోదయ: తలకొండపల్లి :బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ పంచాయతీ భవనంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, మగపిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు జరిపించాలని అధికారులు మరియు గ్రామ పెద్దలు సూచించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ, ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్, కార్యదర్శి మహేందర్,వార్డు సభ్యులు శేఖర్ యాదవ్, శ్రీరాముల యాదవ్, మాజీ వార్డు సభ్యుడు విజయ్ కుమార్ గుప్తా,పల్లె దవాఖాన సిస్టర్,సంధ్య,అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు మరియు గ్రామపంచాయతీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# మంత్రి పొంగులేటి సొంత ఇలాఖా లో మత్స్యకారులకు అన్యాయం

### శాఖ ఏడిని కలిసి వినతి పత్రం సమర్పించిన సంఘం బాధ్యులు

### - చేతులు ఎత్తిసిన శాఖ ఏడీ స్థాయి అధికారి



ఖమ్మం, నేటి శుభోదయ ::: గ్రామీణ ప్రాంతాల్లో తమకు ఉన్న చెరువులు, కుంటలు, వాగులను నమ్ముకుని జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా, కల్లూరు మండల పరిధిలోని గల పేరువంచ, ముగ్గ వెంకటాపురం మత్స్య సొసైటీ పరిధిలో సుమారు 209 మంది సభ్యులు ఉన్నారు. మొత్తంగా పరిశీలన చేస్తే పేరువంచ, ముగ్గ



వెంకటాపురం, నారాయణపురం, కొర్లగూడెం,ముత్తగూడెం, కొండ్రపాడు, తుమ్మలపల్లి పరిధిలో సుమారు 340 మంది సభ్యులు ఉన్నారు. ఈ పరిధిలో ఉన్న చెరువులను విడదీసి సభ్యులకు తీరని అన్యాయం చేస్తున్నారని మంగళవారం శాఖ ఏడీ కి సొసైటీ సభ్యులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడారు. గత అనేక సంవత్సరాలుగా తమ సొసైటీ పరిధిలో గల సభ్యులను విడదీసి స్వార్థం ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తమకు అన్యాయం చేయడం తగదని అన్నారు. తక్షణమే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే స్పందించి తమకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని కోరుతున్నారు. లేని పక్షంలో తామంతా ఐక్యంగా ఆందోళన చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఏడి ని కలిసి వినతి పత్రం సమర్పించిన మత్స్య సొసైటీ సంఘం సభ్యులు సిహెచ్ వీరభద్రరావు, సి హెచ్ రామకృష్ణ, పి విశ్వనాథం, సి హెచ్ పుల్లారావు, ఎం నరసింహారావు, పి నాగరాజు, ఎం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాజా సమాచారం

# ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూములు ఇచ్చాం

### మాకు ఉపాధి కావాలి... పర్యావరణానికి ముప్పు కలిగించే "ఎకో టౌన్" మాకొద్దు

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 26:ఇండస్ట్రియల్ పార్కు కోసమని పేదలు భూములు ఇచ్చారు.. ఇక్కడ ఉపాధి దొరుకుతుందని భావించారు.. తీరా పర్యావరణంతో పాటు ప్రజల జీవితాలను నాశనం చేసే ఏకో టౌన్ మాకొద్దని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" జిహెచ్ఎంసి కమిషనర్ తో అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం సిద్దాపూర్ గ్రామంలో ఎకో టౌన్ ను ఏర్పాటు చేయవద్దని స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ను కలిశారు. స్థానిక నాయకుడు తాండ్ర కాశీనాథ్ రెడ్డితో కలిసి కమిషనర్ ను ప్రత్యేకంగా కలుసుకున్నారు. మేము ఎకో టౌన్ ప్రతిపాదనకు పూర్తిగా వ్యతిరేకం, మా ప్రజలు ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పడితే ఇక్కడి ప్రజలకు ఉపాధి దొరుకుతుందని భూములు ఇచ్చారు కానీ ఎకో టౌన్ లాంటి ప్రతిపాదన తెచ్చి మా ప్రాంతాలలో పర్యావరణ సమస్యలను కొని తెచ్చుకోవడానికి సిద్ధంగా లేమని ఎమ్మెల్యే కమిషనర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ.. ఎకో టోన్ ఏర్పాటు కోసం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 4 చోట్ల ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. ఏకో టౌన్ లో కేవలం చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి ( వేస్ట్ టు ఎనర్జీ) అనేది మున్సిపల్ ఘన వ్యర్థాలను (మురికి చెత్త) ఇంధనంగా మార్చి విద్యుత్తును తయారు చేస్తారు. అలాగే రీసైక్లింగ్ ప్రక్రియ చేస్తారు అని తెలిపారు. సిద్దాపూర్ లో ఏకో టౌన్ ప్రతిపాదన వద్దని ఎమ్మెల్యే కోరుతున్నందున ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ప్రజలకు అనుకూలంగా నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.

## దోస్త్ ఎన్ సి సి,స్పోర్ట్స్ ధ్రువపత్రాల పరిశీలన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 26 నేటి శుభోదయ :డిగ్రీ కళాశాలల ప్రవేశాలకు నిర్వహిస్తున్న దోస్త్ 2026-27 రెండవ విడతలో ఎన్ సి సి,స్పోర్ట్స్ విభాగాల ధ్రువపత్రాల పరిశీలన మంగళవారం నిర్వహించడం జరిగింది.తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ఎన్ సి సి 06,స్పోర్ట్స్ 03,వికలాంగులు 01,మొత్తం పది మంది దృవపత్రాల పరిశీలనకు హాజరైనట్లు యూనివర్సిటీ దోస్త్ సమన్వయకర్త డాక్టర్ వాసం చంద్రశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ సి సి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.ఆర్.నేత,నరేష్,రవీందర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డంప్ యార్డ్ ఏర్పాటుకు ససేమిరా ఒప్పుకోం..!

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టీకరణ**

**షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి సిద్ధపూర్ తదితర ప్రాంతాల రైతులు**

**ఎమ్మెల్యేను కలుసుకుని గోడు వెళ్ళబోసుకున్న ప్రజలు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 26: ఘన ద్రవ వ్యర్ధాల నిర్వహణ యూనిట్ (డంప్ యార్డ్) ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసే ప్రసక్తే లేదని దీనికి తను ససే మీరా ఒప్పుకునే పరిస్థితి లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యవహారంలో భాగంగా ఆయా గ్రామాల రైతులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. కొత్తూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, ఎస్ బి పల్లి అంబటి ప్రభాకర్, సురేష్, ఆగిర్ రవికుమార్ గుప్తా ఇంకా తదితర నాయకులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను కలిసి డంపింగ్ యార్డ్ వ్యవహారాన్ని ఆయన ముందు ప్రస్తావించారు. ఇదివరకే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తదితర సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్టు ఎమ్మెల్యే శంకర్ వారికి వివరించారు. తప్పకుండా ఇక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం తరపున పూర్తిస్థాయిలో తన వంతు కృషి చేస్తానని ఇందులో ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కొంత సమయమును పాటించి ఆలోచించాలని ఎట్టి పరిస్థితుల్లో ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా వ్యవహరించే ప్రసక్తి ఉండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయం వద్ద ప్రజలు నినాదాలు చేశారు

## నందిమేడారం కోర్టుకు
## లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా ఆకారి రాజేశం నియామకం



పెద్దపల్లి/ధర్మారం, నేటి శుభోదయ: నందిమేడారం జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టుకు లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా బోట్లవనపర్తి గ్రామానికి చెందిన న్యాయవాది ఆకారి రాజేశం నియమితులయ్యారు. తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్‌పర్సన్ సునీత కుంచాల నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదవీకాలం మూడు సంవత్సరాల పాటు కొనసాగనుంది.ప్రస్తుతం ఆకారి రాజేశం నందిమేడారం అడ్వకేట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా కొనసాగుతున్నారు. ఆర్థిక స్థోమత లేని నిరుపేదలు, అట్టడుగు వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించడమే ఈ నియామకం ప్రధాన ఉద్దేశమని కోర్టు వర్గాలు తెలిపాయి. అర్హులైన వారు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ద్వారా ఉచిత న్యాయ సలహాలు, సేవలు పొందవచ్చని పేర్కొన్నాయి. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని సూచించాయి. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన నందిమేడారం జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత, నందిమేడారం అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి బోట్ల లక్ష్మీనర్సయ్యతో పాటు అసోసియేషన్ సీనియర్, జూనియర్ అడ్వకేట్లకు ఆకారి రాజేశం కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి
## అభినందనలు తెలిపిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 26:ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గ సభ్యుల పనితీరుపై కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి సోమనాథ్ ప్రకటించిన మంత్రుల పనితీరు, ఫైల్స్ క్లియర్ చేయడం, అభివృద్ధి ర్యాంకుల జాబితాలో కేంద్ర మంత్రి శ్రీ జి కిషన్ రెడ్డి దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం అభినందనీయమని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలో వారి నివాసంలో జి కిషన్ రెడ్డిను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సేవలో కిషన్ రెడ్డి గారు చూపుతున్న నిబద్ధత, నిజాయితీ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో సమర్థత, ప్రజలతో నిరంతర అనుసంధానం వల్లే ఈ గుర్తింపు లభించిందని అన్నారు. దేశవ్యాప్తంగా ఉత్తమ ర్యాంకు సాధించిన మంత్రుల జాబితాలో తొలి వరుసలో నిలవడం తెలుగు ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కిషన్ రెడ్డి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## మహిళల భద్రతనే పోలీస్ ప్రాధాన్యత...

**వరంగల్ సీపీ -సన్ ప్రీత్ సింగ్:**




హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళి ఆర్షం) నేటి శుభోదయ(మే26); మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.హనుమకొండలో మహిళల భద్రతపై అవగాహన పెంపొందించేందుకు మరో ముందడుగు పడింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా భద్రతకు సంబంధించిన సందేశాలతో రూపొందించిన గోడ పత్రికను వరంగల్ సిపి-సన్ ప్రీత్ సింగ్ మంగళవారం హనుమకొండ పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. "మహిళల రక్షణ కోసం భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళలు ఎక్కడైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. సమాజంలో మహిళలపై జరిగే వేధింపులు, నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన అవసరమని తెలిపారు. గోడ పత్రిక ద్వారా మహిళా హక్కులు, భద్రతా చర్యలు, అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన హెల్ప్ లైన్ వివరాలను ప్రజలకు చేరవేయడం లక్ష్యం అన్నారు.పోలీస్ శాఖతో పాటు వివిధ ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పని చేస్తే మహిళలకు మరింత భద్రత కల్పించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని సూచించారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేక బృందాలు, షీ టీమ్స్ సమర్థంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డీసీపీ దార కవిత, అదనపు డీసీపీ రవి తదితర అధికారులు పాల్గొన్నారు.

# విదేశీ వాణిజ్యాన్ని అందిపుచ్చుకునేలా రైతులకు తోడ్పాటును అందించాలి

**వాణిజ్య,పరిశ్రమల మంత్రిత్వ శాఖ అధికారులను**

**కోరిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**కలెక్టరేట్‌లో మెగా ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమం**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 26 నేటి శుభోదయ :వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లా రైతాంగానికి మరింత ప్రయోజనం కలిగేలా వాణిజ్య,పరిశ్రమల మంత్రిత్వ శాఖ ద్వారా తోడ్పాటును అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను కోరారు.జిల్లా రైతాంగం తమ వ్యవసాయ ఉత్పత్తులను దేశ,విదేశాలకు ఎగుమతి చేసేలా వాణిజ్యపరంగా వారికి అనుసంధానం ఏర్పరచాలని అభిలషించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం వాణిజ్య,పరిశ్రమల మంత్రిత్వ శాఖ(డీ.జీ.ఎఫ్.టీ),ఎ.పీ.ఈ.డీ.ఎ,జాతీయ పసుపు బోర్డు,నాబార్డు,ఇండియా పోస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించారు.నూతన ఎగుమతిదారులను ప్రోత్సహించడం,ఎం.ఎస్.ఎం.ఈల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం,జిల్లాల స్థాయిలో ఎగుమతులను గణనీయంగా పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈ-కామర్స్ ఎగుమతుల ప్రదర్శన,ట్రేడ్ కనెక్ట్ పోర్టల్,పసుపు, వరి, సోయాబీన్, మొక్కజొన్న, పత్తి తదితర పంటల మార్కెట్ వైవిధ్యీకరణ అంశాలపై డీ.జీ.ఎఫ్.టీ అధికారులు,వ్యవసాయ విశ్వవిద్యాలయ అధ్యాపకులు,శాస్త్రవేత్తలు విచ్చేసి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. నాణ్యమైన,అధిక దిగుబడులను అందించే పంటల సాగు,సస్య రక్షణ చర్యలు,పంట ఉత్పత్తుల మార్కెటింగ్,విదేశాలకు ఎగుమతులు,ఎరువులు,క్రిమిసంహారక మందుల వాడకం,సాగు నీటి యాజమాన్య పద్ధతులు తదితర అంశాల గురించి వివరిస్తూ,రైతుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ....నిజామాబాద్ జిల్లా రైతాంగం సేద్యపు రంగంలో ఆధునిక విధానాలు,శాస్త్రీయ పద్ధతులను అవలంభిస్తూ ఆదర్శ రైతులుగా పేరు పొందారని అన్నారు.ముఖ్యంగా ఆర్మూర్ ప్రాంత రైతులు అత్యధిక విస్తీర్ణంలో పసుపు సాగు చేస్తారని,వ్యవసాయ ఉత్పత్తులు,నూతన వంగడాల విషయంలో అంకాపూర్ ప్రాంత రైతులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో జిల్లా రైతాంగానికి ఆధునిక పద్ధతులలో పంటల సాగుపై అవగాహన కల్పిస్తూ,విదేశీ వాణిజ్యంతో అనుసంధానం కలిగిస్తే ఈ ప్రాంత రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ ఆకాంక్షించారు.పురాతన,సంప్రదాయ పద్ధతుల స్థానంలో ఆధునిక సాగు విధానాలను తెలియజేయడం, కూలీల కొరతను అధిగమించేందుకు వీలుగా యంత్రీకరణను వినియోగించడం,దమార్కెటింగ్ మెలుకువలు, పసుపు పంట నాణ్యతను పెంపొందించే ప్రాసెసింగ్ విధానాలపై తోడ్పాటును అందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ సూచించారు.ఈ దిశగా నిజామాబాద్ జిల్లాను ఎగుమతి కేంద్రంగా ప్రకటిస్తూ,పసుపు,వరి రైతులకు అవగాహన పెంపొందించేందుకు వాణిజ్య,పరిశ్రమల మంత్రిత్వ శాఖ మెగా ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించడం ఈ ప్రాంత రైతాంగానికి మేలు చేకూరుస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.డీ.జీ.ఎఫ్.టీ ప్రాంతీయ సంచాలకులు ఎస్.ఎ.చవాన్ మాట్లాడుతూ....రైతులు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని అన్నారు.అప్పుడే వారికి గణనీయమైన లాభాలు సమకూరడంతో పాటు విదేశీ మారకద్రవ్యం పెరిగి రూపాయి మారకం బలపడుతుందని,ఇది ఒక రకంగా దేశానికి సేవ చేసినట్లు అవుతుందని సూచించారు.ప్రస్తుతం తెలంగాణ నుండి ఔషధాలు,ఇంజినీరింగ్ విడి భాగాలు ఎక్కువగా విదేశాలకు ఎగుమతి జరుగుతున్నాయని,ఇదే కోవలో పసుపు,వరి,ఇతర వ్యవసాయ ఉత్పత్తులను కూడా అధిక మొత్తంలో ఎగుమతి చేయవచ్చని అన్నారు.ఫారిన్ ట్రేడ్ పాలసీని అనుసరిస్తూ విదేశీ ఎగుమతులకు ప్రభుత్వం తగిన రాయితీలు వర్తింపజేస్తూ,అనేక విధాలుగా ప్రోత్సహిస్తోందని అన్నారు.నేటి పరిస్థితుల్లో ఈ-కామర్స్ ప్రాధాన్యతను గుర్తెరిగి,అవగాహనను పెంపొందించుకోవాలని, తద్వారా తాము ఉంటున్న ప్రాంతం నుండే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ ఉత్పత్తుల ఎగుమతులు,వ్యాపార లావాదేవీలు జరపవచ్చని సూచించారు.డీ.జీ.ఎఫ్.టీ ద్వారా జిల్లా రైతాంగానికి తగిన తోడ్పాటు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు అధికారులు కేవీఎస్.శైలజ, ప్రత్యూష్, వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు విద్య,కే.జనార్ధన్ రెడ్డి,ఎ.పీ.ఈ.డీ.ఎ అధికారి నాయుడు, నాబార్డు డీ.జీ.ఎం ఎస్.ప్రవీణ్ కుమార్,పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ సురేష్




కుమార్,జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీనివాస్,వివిధ శాఖల అధికారులు, రైతులు, ట్రేడర్లు పాల్గొన్నారు.

# సిద్దాపూర్ మరో "లగచర్ల" అవుతుంది..

**చెత్త పనులు మానండి .. దంపు కంపు ఆపండి..**

**షాద్ నగర్ ఆర్డీవోకు సిద్దాపూర్ పరిసర గ్రామాల ప్రజల వినతి పత్రం.. నిర్ణయం ఆపకపోతే ఆమరణ దీక్ష తప్పదని హెచ్చరిక.. అధికారులకు స్పష్టత లేకపోవడం బాధాకరమని వాఖ్య.. ప్రభుత్వ పెద్దల ప్రకటన విన్నాకే ఆందోళన విరమిస్తాం: సిద్దాపూర్ ప్రజలు. షాద్ నగర్ కు చేరిన సిద్ధాపూర్ డంప్ యార్డ్ పంచాయతీ**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 26:పరిశ్రమలు అన్నారు.. ఉపాధి అన్నారు.. చివరికి రైతుల పొట్ట కొట్టి భూములు లాక్కున్నారు.. ఆ భూముల్లో ఇప్పుడు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి మా జీవితాలను నాశనం చేయాలనుకుంటున్నారు.. సరే.. రండి.. తేల్చుకుందాం.. దీనిపై ఆమరణ దీక్షకు కూడా సిద్ధం.. సిద్ధాపూర్ మరో లగచర్ల అవుతుంది అంటూ సిద్దాపూర్ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ గ్రామాల పరిధిలో వ్యర్థాల నిర్వహణ యూనిట్ల ఏర్పాటు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆర్డీవో సరితకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పరిసర గ్రామాలలో ఉన్న ప్రజలను ఇబ్బంది పెట్టేలా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే భారీ ఎత్తున ఆందోళనకు తమ సిద్ధమని ప్రకటించారు. ఇంతకుముందే సర్పంచులు రాజీనామా చేస్తామని హెచ్చరించిన సంగతి తెలిసిందే కాగా, ఇప్పుడు గ్రామస్తులు కూడా ఒక తాటి మీదికి వచ్చి పోరాటం చేయడంతో ఆందోళన రోజురోజుకు ఉధృతం అవుతుంది. ఇక్కడ నిజానికి ఆ యూనిట్ ను ఏర్పాటు చేస్తున్నారా.. లేదా.. అన్న దానిపై అధికారులు కూడా స్పష్టత ఇవ్వకపోవడంపై ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతుంది. దీనిపై ఒక అధికారిక ప్రకటన వస్తే తప్ప ఆందోళన విరమించేది లేదని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించిన గ్రామస్తులు ఆర్డీవోకు ఈ వినతి పత్రాన్ని అందజేశారు.



### ఆమరణ దీక్షకు సిద్ధం..
### మహిళా నాయకురాలు నుస్రత్ బేగం..

రైతులకు న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం ఆపేది లేదనీ మహిళ నాయకురాలు నుస్రత్ బేగం హెచ్చరించారు.ఇప్పుడు వీళ్లు అనుకుంటున్న చెత్త సేకరణ యూనిట్ సమీపంలోనే పవిత్రమైన జాంగిర్ పీరు దర్గా ఉంది. అదేవిధంగా 1500 మందికి పైగా పిల్లలు చదువుతున్న ట్రైబల్ స్కూల్, గురుకుల పాఠశాలలు ఉన్నాయి. అధికారులు దీనిపై స్పష్టత ఇవ్వడం లేదు.. అందుకే పోరాటం మొదలుపెట్టాం. రేపటి నుంచి అమరణ దీక్ష కూడా చేస్తాం. ప్రజా పాలన పేరిట ఇంకా ఎంతకాలం మోసం చేస్తారు.. మీ ప్రజా పాలనలో ప్రామాణికత ఎక్కడ ఉంది.., దీనిపై నిర్ణయం ప్రకటించకపోతే సిద్దాపూర్, రహీం తాండ, చింతకుంట, ఇనుముల నర్వ ఎస్బి పల్లి, కొడిచెర్ల తదితర గ్రామాల ప్రజలందరం ఆందోళనకు సిద్ధంగా ఉన్నాం.

### ఎవరు వచ్చినా అడ్డుకుంటాం.. మరో లగచర్ల చేస్తాం. అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ నేత

15 రోజులుగా పార్టీలకు అతీతంగా యూనిట్ విషయంలో పోరాటం చేస్తున్నాం. దీనికి ఎవరు అడ్డు వచ్చినా ఆగేది లేదు. సిద్దాపూర్ ను మరో లగచర్ల చేస్తాం ఎవరు అడ్డు వచ్చినా ఊరుకునే పరిస్థితి లేదు.. అంటూ అంబటి ప్రభాకర్ హెచ్చరించారు. దీని కాలుష్యం వల్ల పిల్లల ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. భూములు అమ్మిన ఎవరూ కొనని పరిస్థితి ఏర్పడుతుంది. విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుంది. గత 15 రోజులుగా తాము ఎంత పోరాటం చేస్తున్నా, దానికి మీడియా మద్దతుతో పోరాటం వెలుగులోకి వస్తున్న అధికారులు ఎవరూ కనీస వివరణ కూడా ఇవ్వడం లేదు. ఈ యూనిట్ ఏర్పాటు పై స్పష్టత వచ్చేదాకా ఈ పోరాటం కొనసాగుతుంది.

### పార్టీ లేదు.. గీర్టీ లేదు.. పోరాటమే..
### శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు

రాజకీయంగా పార్టీలకు సేవలు అందిస్తాం.. కానీ సమస్య మా దాకా వచ్చినప్పుడు పార్టీ లేదు గెర్టీ లేదు.. పోరాటమే.. అంటూ కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి హెచ్చరించారు. దీనిపై ఇప్పటికి జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మెల్యే లకు వినతి పత్రాలు ఇచ్చాం. ఇక్కడ జేపీ దర్గా, పింజెర్ల అనంత పద్మ స్వామి లాంటి పవిత్ర ఆలయాలు ఉన్నాయి. ఇలాంటి చోట డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసుకోవాలనుకోవడం దారుణం. ఎమ్మెల్యే శంకరన్న కొత్తూరు మండల ప్రజలు ఎంతో ఆదరించి గెలిపించారు. ఈ సమస్యపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఆయన ప్రకటనను బట్టి చర్యలు తీసుకుంటారని నమ్మకం ఉంది. నమ్మినోళ్లను మోసం చేయొద్దు. గత ప్రభుత్వం పరిశ్రమలు పెడతామంటూ ఈ భూములు సేకరించింది. అలాంటి భూమిలో ప్రస్తుత ప్రభుత్వం చెత్త నింపాలనుకోవడం సరైన నిర్ణయం కాదు. ఎమ్మెల్యే దీనిపై పోరాడితే ఆయన వెంట నడుస్తాం. ఎస్ టి ఎస్ సి ల పట్ల చులకన భావం వీడి పది తండాల పరిధిలో ఉన్న ఈ సమస్య పట్ల పాలకులు స్పందించాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా దీనిపై అధికారులకు కూడా సరైన స్పష్టత లేదని గ్రామస్తులు ఆందోళనకారులు అధికారుల తీరుపై మండిపడ్డారు..

## మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య

,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, మే 26:రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల పరిధిలోని పులిచెర్లకుంట తండాలో విషాద ఘటన చోటుచేసుకుంది కొత్తూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పులిచెర్లకుంట తండాకు చెందిన పత్లావత్ తులచ్య (36) అనే వ్యక్తి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు మృతుడి తల్లి శ్రీమతి పత్లావత్ ధర్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తులచ్యకు సుమారు 16 సంవత్సరాల క్రితం శంషాబాద్ మండలం పెద్దతూప్ర తండాకు చెందిన మూడవత్ శారదతో సాంప్రదాయ పద్ధతిలో వివాహం జరిగింది వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు అయితే తులచ్య మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో భార్య శారద పిల్లలను తీసుకుని తన పుట్టింటికి వెళ్లిపోయిందని తెలిసింది అప్పటి నుంచి తులచ్య కూలి పనులు చేస్తూ వచ్చిన డబ్బులతో ప్రతిరోజూ మద్యం సేవించేవాడని ఆరోగ్యం కూడా క్షీణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు భార్యా పిల్లలు దూరంగా ఉండటంతో తరచూ మనస్తాపానికి గురయ్యేవాడని సమాచారంఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తులచ్య ఇంటి సిమెంట్ కప్పుకు ఉన్న చువ్వాకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు ఉదయం సుమారు 9:55 గంటలకు ఇంటికి వచ్చిన తల్లి కుమారుడు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించడంతో చుట్టుపక్కల వారిని పిలిచింది స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని మృతదేహాన్ని కిందికి దించారు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా కొత్తూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు,

## సంపులో పడి మహిళ మృతి

**కేసు నమోదు చేసిన కొత్తూరు పోలీసులు,**

,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, మే 26:రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని ఎస్‌బీ పల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది గ్రామానికి చెందిన ఎమ్మె సంతోష (41) అనే మహిళ ఇంట్లో ఉన్న నీటి సంపులో పడి మృతి చెందిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది కొత్తూరు పోలీసుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎమ్మె రమేష్ (52) మంగళవారం తెల్లవారుజామున సుమారు 5:30 గంటల సమయంలో పాలు పిండేందుకు బయటకు వెళ్లాడు ఆ సమయంలో అతని భార్య సంతోష ఇంట్లోనే ఉన్నట్లు తెలిపారు అనంతరం ఉదయం సుమారు 7:30 గంటలకు తన చిన్న కుమారుడు నాగచైతన్య ఫోన్ చేసి తల్లి ఇంట్లోని నీటి సంపులో పడి ఉండటాన్ని గమనించినట్లు తెలిపాడు దీంతో వెంటనే ఇంటికి చేరుకున్న రమేష్, తన భార్య సంపులో పడి మృతి చెందినట్లు గుర్తించాడు మృతురాలు గత పది సంవత్సరాలుగా మానసిక అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు వివరించారు మానసిక స్థితి సరిగా లేకపోవడంతో ప్రమాదవశాత్తు సంపులో పడి మృతి చెందినట్లు భర్త ఫిర్యాదులో పేర్కొన్నారు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న కొత్తూరు పోలీసులు దర్యాప్తు చేపట్టారు,

## కొత్తూరులో ఇంటి తాళం
## పగులగొట్టి బంగారం, వెండి ఆభరణాల చోరీ,



,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి మే 26:రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి బంగారం వెండి ఆభరణాలు మరియు మొబైల్ ఫోన్‌ను అపహరించిన ఘటన కలకలం రేపింది ఈ ఘటనకు సంబంధించిన వివరాలను కొత్తూరు పోలీసులు వెల్లడించారు పోలీసుల కథనం ప్రకారం కొత్తూరు గ్రామంలోని రైల్వే స్టేషన్ రోడ్‌కు చెందిన శ్రీ గొల్ల కుమార్ (32), వృత్తిరీత్యా డ్రైవర్, తేదీ 26.05.2026 న ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేశారు ఫిర్యాదులో పేర్కొన్న వివరాల మేరకు ఆయన తేదీ 23.05.2026 న మధ్యాహ్నం డ్రైవింగ్ డ్యూటీకి వెళ్లగా తన భార్య శ్రీమతి శృతి కాంతి ఇంట్లోనే ఉన్నారని తెలిపారు అనంతరం ఆమె తేదీ 24.05.2026 న సాయంత్రం ఇంటికి తాళం వేసి తమ స్వగ్రామమైన వికారాబాద్ జిల్లా మొమిన్‌పేట్ మండలం చక్రంపల్లి గ్రామానికి వెళ్లినట్లు పేర్కొన్నారు తేదీ 26.05.2026 న ఉదయం సుమారు 05:00 గంటల సమయంలో డ్యూటీ ముగించుకొని ఇంటికి వచ్చిన గొల్ల కుమార్, ఇంటి తాళం పగులగొట్టబడినట్లు గమనించారు ఇంటి తలుపు కొద్దిగా తెరిచి ఉండటంతో అనుమానం వచ్చి లోపలికి వెళ్లి చూడగా బెడ్‌రూమ్‌లోని బీరువా తాళం చెవి బయట పడిఉండగా బీరువా తెరిచి చూసే సరికి అందులో ఉన్న బంగారు వెండి ఆభరణాలు అలాగే డ్రెస్సింగ్ టేబుల్ డ్రార్ లో ఉంచిన పాత ఐఫోన్ మొబైల్ ఫోన్ కనిపించలేదు చోరీకి గురైన బంగారు వస్తువుల్లో పెద్ద చెవిపోగులు చిన్న చెవిపోగులు గొలుసు వంకీ ముక్కుపుడక చిన్న ఉంగరం ఉండగా మొత్తం సుమారు రెండు తులాల బంగారం అపహరించబడినట్లు తెలిపారు అలాగే వెండి వస్తువుల్లో కాళ్ల పట్టీలు వెండి నాణేలు చిన్న పిల్లల నడుము గొలుసు ఉండగా మొత్తం సుమారు 30 తులాల వెండి వస్తువులు చోరీకి గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారుఈ ఘటనపై గుర్తు తెలియని వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరగా కొత్తూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు,

# జానపద కళోత్సవ్- 2026 నిర్వహణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 26 నేటి శుభోదయ :ఇందూరు సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జానపద కళోత్సవ్ -- 2026 ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా జానపద కళాకారులను సన్మానించి,వారి కళా సేవలను అభినందించారు.తెలుగు సంస్కృతి,సంప్రదాయాలు,జానపద కళలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించడంలో కళాకారుల పాత్ర ఎంతో గొప్పదని మేయర్ ఉమారాణి రమేష్ పేర్కొన్నారు.మన సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించే జానపద కళలను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు, కళాకారులకు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# కొల్లాపూర్‌లో ఘనంగా బీఎస్పీ నూతన పార్టీ కార్యాలయ ప్రారంభం

**బహుజన రాజ్యాధికార సాధనే బీఎస్పీ లక్ష్యం, రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువు – బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుఇబ్రాం శేఖర్. మాజీ డిప్యూటీ మేయర్ బడంగ్పేట్**



నాగర్ కర్నూల్ జిల్లా నేటి శుభోదయ కొల్లాపూర్:కొల్లాపూర్ అసెంబ్లీ కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నూతన పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో మహిళలకు సరైన రక్షణ లేకపోవడం ఆందోళనకర విషయమని అన్నారు. మహిళలపై పెరుగుతున్న వేధింపులు, దాడులు, అత్యాచార ఘటనలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. మహిళల భద్రత, గౌరవాన్ని కాపాడేలా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే దళితులు, బీసీలు, ఎస్టీలు, మైనారిటీల హక్కుల పరిరక్షణకు బీఎస్పీ నిరంతరం



పోరాటం చేస్తోందని తెలిపారు. బహుజనుల రాజకీయ సాధికారత, సామాజిక న్యాయం, సమానత్వం కోసం పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సంస్థాగతంగా మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. కొత్త కార్యాలయం పార్టీ కార్యకర్తలకు మార్గదర్శక కేంద్రంగా, ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో కొల్లాపూర్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసి బహుజనుల గొంతుకగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరామకృష్ణ ,జోన్ ఇన్‌చార్జీలు బీసమోళ్ళ యోసేఫ్, బండి పృథ్వీరాజ్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇన్‌చార్జీలు మిద్దె మహేష్, కల్యాణ్, జిల్లా అధ్యక్షుడు బోనాసి రాంచందర్, పార్టీ కొల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ మునిస్వామి, విష్ణు, అసెంబ్లీ కమిటీ నాయకులు,బాలకృష్ణ, అంజి, ప్రశాంత్, జై భీమ్ శంకర్, మండల అధ్యక్షులు రామకృష్ణ, బంకల లక్ష్మణ్, హరిబాబు, నాయకులు, విధాత, నాగ శేషు, కోళ్ల మధు, ప్రకాష్, విక్రమ్, మైబుష్ స్వామి, దానయ్య, శ్యామ్, అశోక్, మహిళ నాయకురాలు, సరస్వతి,పారిజాత, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంగారెడ్డి ప్రభుత్వ కీ నిధులు కేటాయించాలి ఖాళీగా ఉన్న లెక్చలర్ పోస్టులు భర్తీ చేయాలి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలి సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: సంగారెడ్డి ప్రభుత్వ కీ ప్రత్యేక నిధులు కేటాయించి ని అభివృద్ధి చేయాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను కోరారు. నేడు సంగారెడ్డి లో ఉన్న స్థానిక ని సందర్శించి విద్యార్థుల తో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి ప్రభుత్వ కీ కలెక్టర్ గారు నిధులను ప్రత్యేకశీ గా కేటాయించి అభివృద్ధి చేయాలనీ కోరారు.ఖాళీగా ఉన్న లెక్చలర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.విద్యార్థుల కు హాస్టల్ సౌకర్యం కల్పించాలని అన్నారు.కొత్తగా బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలని అన్నారు. ల్యాబ్ ఇతర సౌకర్యాలకు నిధులు కేటాయించాలని అన్నారు. సుమరు 700 మంది విద్యార్థులు ఉండే ఇక్కడ కనీసం మంచినీటి సౌకర్యం కూడా సరిగా లేదంన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ాూజ లపై ప్రత్యేకంగా ద్రుష్టి పెట్టిన నేపథ్యంలో తక్షణమే ఇక్కడ ఉన్న సమస్య పరిష్కారం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం ంటఱ జిల్లా అధ్యక్షులు రాజేష్,కార్యదర్శి సతీష్ లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**: ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 26 నేటి శుభోదయ :ప్రభుత్వం కల్లాల్లో ఉన్న మక్కలు,వడ్లు వెంటనే కొనాలి అని అన్నందుకు ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను ఉద్యోగం నుండి తొలగించాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.రైతుల సమస్యలను ప్రస్తావించినందుకు ఒక సాధారణ ఆర్టీసీ డ్రైవర్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు.రైతులు పండించిన పంటలను వెంటనే కొనుగోలు చేయాలని కోరడం తప్పు కాదని,ప్రజల సమస్యలను ప్రశ్నించే వారిపై చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు.వెంటనే ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని,ఆయనపై తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.ప్రశ్నిస్తే ఉద్యోగాలు తొలగించే ఈ నియంతృత్వపు కాంగ్రెస్ పాలనకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

# పెట్రోల్,డీజిల్ ధరలు పెంచిన కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**ధరలు పెంచిన ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడం ఖాయం సిపిఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 26 నేటి శుభోదయ:మంగళవారం సిపిఎం ఆర్మూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో పెట్రోల్,డీజిల్ ధరలు పెంచిన కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయటం జరిగింది.అనంతరం సిపిఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్,పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్యలు మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం గత పది రోజులలోనే పెట్రోల్,డీజిల్ ధరలు నాలుగు సార్లు పెంచి సామాన్య ప్రజలపై భారాలు వేయటం సిగ్గుచేటని అన్నారు.ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ముందు పెట్రోల్,డీజిల్ ధరలు పెంచబోమని ప్రగల్బాలు పలికి ఐదు రాష్ట్రాల ఎన్నికల అయిపోగానే సామాన్య ప్రజలపై బాణాలు వేసి పేదల నడ్డి విరుస్తున్నారని అన్నారు.పెంచిన ధరల వల్ల నిత్యవసర వస్తువుల ధరలను కూడా పెరుగుతూ ఉన్నాయి.కానీ పేద ప్రజలకు పని లేకుండా పనికి తగిన వేతనం పెంచకుండా పెట్టుబడిదారులకు పేదల యొక్క శ్రమను దోచి పెట్టే విధంగా పని చేస్తున్నారని అన్నారు.అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగినాయి అని ధరలు పెంచుతున్నామని చెప్పటం సిగ్గుచేటని అన్నారు.పేదలు కూలి పని చేసుకుంటూ తమ కుటుంబాన్ని పోషించుకోవడం భారమవుతున్న సందర్భంలో ప్రభుత్వ మరింత ధరలు పెంచి మరింత పేదరికంలో నెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు.పెట్టుబడిదారులు నుండి వేలాది కోట్ల రూపాయలు ప్రభుత్వానికి రావలసిన బకాయిలను వసూలు చేయకుండా సామాన్యులపై భారాలు వేయడమే పనిగా పెట్టుకున్నారని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి సాగనంపడం ఖాయమని అన్నారు.ప్రధాని అనేక కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం తప్ప మరొకటి కాదు గత పది రోజులలో పెట్రోల్,డీజిల్ ధరలు ఏడు రూపాయలకు పెంచటం అంటే ఎవరి శ్రేయస్సు కోసం పని చేస్తున్నారని మోడీ ఆలోచించుకోవాలని అన్నారు.పేద ప్రజలపై భారాలు వేస్తూ ఆదానీ అంబానీలను నెత్తిన ఎక్కించుకోవడం వారికి లాభాలు తీసుకురావడానికి ఈ రకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.ప్రధాని మోడీ పెట్రోల్,డీజిల్ వాడకం పొదుపు చర్యలు పాటించాలని ఎలక్ట్రికల్ వాహనాలు వాడాలని ఎలక్ట్రికల్ వాహనాలు ఏ కార్పొరేట్ సంస్థయో నరేంద్ర మోడీ చెప్పాలని అన్నారు.విదేశాల్లో ఉన్న నల్ల డబ్బు తీసుకువస్తానని చెప్పి ఆ ఊసే ఎత్తకపోవడం,ఎలక్ట్రికల్ వాహనాలు అనటం విడ్డూరంగా ఉందని అన్నారు.తక్షణమే పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించాలని లేని యెడల పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టీ భూమన్న,బి రవి ఓంకార్ సాయిలు శ్రావణ్ కుమార్ వడ్డెన్న దానిలా లక్ష్మణ్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు అప్రమత్తతో ఉండాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 26 నేటి శుభోదయ :రామ కృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న వివేక్ సంస్కార్ వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు నగరంలోని గంగస్తాన్ లో గల వివేకానంద ఆడిటోరియంలో మంగళవారం రోజు జిల్లా న్యాయ అధికార సేవ సంస్థ నిర్వహించిన బాలల చట్టాల పై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి లీగల్ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్ మాట్లాడుతూ....విద్యార్థులు కుటుంబ వ్యవస్థలో బాల బాలికలు మానవ శరీరం మీద గుడ్ టచ్ బాడ్ టచ్ అవగాహనతో ఉండాలని,చిన్నరులు అనుమానస్పద వ్యక్తుల వ్యవహార శైలి పట్ల అప్రమత్తతతో



ఉండాలని,అపరిచిత వ్యక్తుల ప్రలోభాలకు లొంగద్దు వారి ప్రవర్తన పట్ల తల్లిదండ్రులకు తెలియజేయాలి అని సూచించారు.మైనర్ పిల్లలు వేధింపులకు గురి అయినప్పుడు నిందితుల పట్ల ఫోక్సు చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయి.సెల్ ఫోన్ చిత్రీకరణలతో అప్రమత్తత ఉండాలని,పిల్లలు తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండాలని,విపత్కర పరిస్థితుల్లో ధైర్యంతో తమంతటతాము రక్షణతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.బార్ అసోసియన్ మాజీ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ....ప్రజాస్వామ్య వ్యవస్థలో నైతిక విలువలతో విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పానెల్ అడ్వకేట్ రంజీత్ సుతారే,ఫారా లీగల్ వాలంటీర్ జీవన్ రామకృష్ణ,సేవా సమితి అధ్యక్షులు సాయిప్రసాద్,సంస్థ ప్రతినిధి గోపాల్,దేరీన్ వసంత్,గంగాధర్ కిశోర్ న్యాయసేవ సంస్థ ప్రతినిధి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ పైలట్ డే నిర్వహించిన 108 సిబ్బంది




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 26 నేటి శుభోదయ:నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో నేషనల్ పైలెట్ డే ని ఘనంగా నిర్వహించుకున్నారు.మహాభారత యుద్ధంలో అర్జునుడి రథనికి శ్రీకృష్ణుడు రథసారధిగా ఈ లైఫ్ సేవింగ్ మిషన్లో శ్రీకృష్ణుడిలాగా ముందుండి ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తూ ఈఎంటి లకు ముందుండి నడిపిస్తూ అత్యవసర సమయంలో ప్రథమ చికిత్స అందించడానికి అవసరమైన వైద్య పరికరాలను అందించడంలో సహాయపడుతూ రాత్రి పగలు అనకుండా పండుగ సెలవులు పక్కనపెట్టి ప్రజల ప్రాణాల కోసం నిరంతరం శ్రమించే 108 పైలెట్ సేవలు అమూల్యమైనవి ఈ పైలట్ డే ని నిజామాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ లో పీఎం జనార్ధన్ ఈఎంఈ స్వరాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నిర్వహించుకున్నారు ఇందులో108 సిబ్బంది సంతోష్ రెడ్డి శ్రీనివాస్ అజయ్ కుమార్ సంతోష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంథని నియోజకవర్గ సమీక్ష సమావేశం

**హాజరుకానున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు**

**మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్**



మంథని, మే-26, నేటి శుభోదయ:మంథనిలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం బుధవారం ఏర్పాటు చేయనున్నట్లు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు హాజరుకానున్నారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం 5:30 గంటలకు మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ, మండల, కమిటీ ఏర్పాటు పై సమీక్ష సమావేశం నిర్వహించబడునని, ఈ సమావేశానికి శ్రీను బాబు హాజరుకానున్నారని, మంథని నియోజకవర్గంలోని అన్ని మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ లు పార్టీ ముఖ్య నాయకులు, ఆశవాకులు తప్పనిసరిగా సమయానికి హాజరుకావాలని అయన కోరారు.

# శామీర్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు కలకలం



శామీర్ పేట , మే 26 : మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం నిర్వహించిన ఆకస్మిక దాడులు జిల్లావ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. రంగారెడ్డి ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ తనిఖీల్లో ఎమ్మార్వో సుచరితతో పాటు ఆమె డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని అధికారులు సుదీర్ఘంగా విచారించారు.ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ మీడియా సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం.. శామీర్‌పేట్ మండలం అలియాబాద్ ప్రాంతానికి చెందిన సుమారు 30 ఎకరాల భూమి కన్వర్షన్‌కు సంబంధించి రైతుల తరఫున వ్యవహరిస్తున్న కన్సల్టెంట్ వద్ద నుంచి భారీ మొత్తంలో లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులు అందాయి. ఎకరానికి రూ.1 లక్ష చొప్పున మొత్తం రూ.30 లక్షలు డిమాండ్ చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని తెలిపారు.ఈ వ్యవహారంలో భాగంగా రైతులు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, వారి సూచనల మేరకు మంగళవారం రూ.2 లక్షలు అందజేస్తున్న సమయంలో ఎమ్మార్వో డ్రైవర్ డబ్బులు తీసుకుని సుచరితకు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సమాచారం. అనంతరం ఎమ్మార్వో సుచరిత, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కార్యాలయంలోనే పలుగంటల పాటు విచారణ నిర్వహించారు.దాడుల సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలోని కీలక ఫైళ్లు, భూ కన్వర్షన్ అనుమతులకు సంబంధించిన పత్రాలు, కంప్యూటర్ రికార్డులను అధికారులు స్వాధీనం చేసుకుని పరిశీలించారు. ఈ కేసులో మరెవరైనా అధికారుల ప్రమేయం ఉందా అనే కోణంలో విచారణ కొనసాగుతోందని, కీసర ఆర్డీఓ రాజేష్‌తో పాటు పలువురు సిబ్బందిని కూడా ప్రశ్నిస్తున్నట్లు ఏసీబీ వర్గాలు వెల్లడించాయి. పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ ఇన్‌స్పెక్టర్ మురళీమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.ఇదిలా ఉండగా, ఇదే శామీర్‌పేట్ తహసీల్దార్ కార్యాలయం గతంలో కూడా అవినీతి ఆరోపణలతో వార్తల్లో నిలిచింది. 2024లో ఇక్కడ ఎమ్మార్వోగా పనిచేసిన సత్యనారాయణ రూ.2 లక్షల లంచం కేసులో డ్రైవర్‌తో కలిసి ఏసీబీకి చిక్కిన ఘటన అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. తాజాగా మరోసారి అదే కార్యాలయంలో ఏసీబీ దాడులు జరగడంతో రెవెన్యూ శాఖ పనితీరుపై ప్రజల్లో తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ శాఖలో అవినీతి పెరిగిపోయిందంటూ రైతు సంఘాలు, ప్రజాసంఘాల ప్రతినిధులు మండిపడుతున్నారు. భూములకు సంబంధించిన చిన్నపాటి పనులకే రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, ముడుపులు లేకుండా ఫైళ్లు కదలడం లేదని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా నాలా కన్వర్షన్, పాస్‌బుక్లు, మ్యూటేషన్, వారసత్వ ధృవీకరణ వంటి వ్యవహారాల్లో భారీ స్థాయిలో డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.తాజా ఘటనతో మేడ్చల్ జిల్లాలో రెవెన్యూ శాఖలో కొనసాగుతున్న అవినీతి వ్యవహారాలు మరోసారి వెలుగులోకి వచ్చాయని స్థానిక రైతులు, ప్రజాసంఘాలు పేర్కొంటున్నాయి. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# గాజుల లీలమ్మ మృతి బాధాకరం

**: ఎం పి వద్దిరాజు రవిచంద్ర**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా తనికెళ్ల వాస్తవ్యులు దివంగత మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ గాజుల కృష్ణమూర్తి సతీమణి లీలమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర, ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు, అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రంలు తీవ్ర సంతాపం తెలిపారు. లీలమ్మ తన భర్త కృష్ణమూర్తితో కలిసి తనికెళ్ల ప్రజలకు, సామాజిక అందించిన సేవలు మర్చి పోలేమని,ఆమె మృతి బాధాకరమన్నారు.శోకతప్త హృదయులైన లీలమ్మ కుమారులు రాజేష్, సురేష్,నరేష్, కూతురు నిర్మలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.


# గాజుల లీలమ్మ మృతి బాధాకరం

**: ఎం పి వద్దిరాజు రవిచంద్ర**





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా తనికెళ్ల వాస్తవ్యులు దివంగత మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ గాజుల కృష్ణమూర్తి సతీమణి లీలమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర, ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు, అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రంలు తీవ్ర సంతాపం తెలిపారు. లీలమ్మ తన భర్త కృష్ణమూర్తితో కలిసి తనికెళ్ల ప్రజలకు, సామాజిక అందించిన సేవలు మర్చి పోలేమని,ఆమె మృతి బాధాకరమన్నారు.శోకతప్త హృదయులైన లీలమ్మ కుమారులు రాజేష్, సురేష్,నరేష్, కూతురు నిర్మలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# సీతక్కా మా గోడు వినవక్కా



తల్లాడ, నేటి శుభోదయ ::: ప్రభుత్వాలు మారుతున్న తమ బ్రతుకులు మారడం లేదని,ప్రతి ప్రభుత్వ పథకాన్ని క్షేత్రస్థాయిలో చేర్చే క్రమంలో వెట్టి చాకిరీ చేస్తున్న తమ బ్రతుకులు మాత్రం పని బారెడు జీతం మూరెడు అన్నచందంగా మారిన తమ జీవితాలకు భద్రత కల్పించి భరోసా ఇవ్వవా సీతక్కా అంటూ మండే ఎండల్లో గత ఐదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు.అతి తక్కువ వేతనంతో పని చేస్తున్న గ్రామ దీపికల పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యపు వైఖరిని అవలంబిస్తుందని వేతనాలు పెంచకపోవడంతో పాటు శ్రమదోపిడికి గురిచేస్తున్నారని తమ శ్రమని దోసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలంటూ తల్లాడ వి.ఏ.ఓ సంఘం ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు సమీపంలో పంచాయతీ కాంప్లెక్స్ ఎదురుగా గత ఐదు రోజులుగా సమ్మె చేస్తూ విన్నుత రీతులలో తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాదిమంది గ్రామ దీపికలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐదు రోజుల నుంచి సమ్మె చేస్తున్న, ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ ఇవ్వలేకపోవటం,వారి శ్రమని గుర్తించకపోవడం,నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలను పెంచాలని,హెల్త్ పాలసీలు అమలు చేయాలని,సీనియారిటీ ప్రాతిపదిక మీద సీనియర్ గ్రామ దీపికలను సీసీలుగా గుర్తించాలని,హెచ్ఆర్పీ పాలసీని అమలు చేయాలని,గౌరవ వేతనం కాకుండా వారికి కనీస వేతనం 20000 మంజూరు చేయాలని,గ్రామ దీపికలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామ దీపికల సమస్యలపై గలమెత్తిన సీతక్క నేడు క్యాబినెట్ మినిస్టర్ గా




కొనసాగుతున్న,మండే ఎండల్లో గ్రామ దీపికలు సమ్మె చేస్తున్న స్పందించకపోవడం శోచనీయమని అన్నారు.గ్రామ దీపికల యొక్క సమస్యలు పరిష్కరించేంత వరకు తమ న్యాయమైన డిమాండ్లను అమలు అయ్యేంతవరకు పోరాటం ఆగదని,ప్రభుత్వం స్పందించకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మళ్లీ సిఎన్‌జి ధరల పెంపు ..!




న్యూఢిల్లీ : కేంద్రం మళ్లీ షాకిచ్చింది. సిఎన్‌జి ధరలను మరోసారి పెంచింది. కిలో సిఎన్‌జి పై రూపాయి పెంచింది. పెరిగిన ధరలు మంగళవారం నుండే అమలులోకి వచ్చాయి. ఈ తాజా పెంపుతో ఢిల్లీలో సిఎన్‌జి ధర రూ.81.09 నుంచి రూ.83.09కి చేరింది. సిఎన్‌జి ధరలను పెంచడం మే 15వ తేదీ నుంచి ఇది నాలుగోసారి కావడం గమనార్హం. మే 15వ తేదీన మొదట కిలోకు రూ.2 పెంచగా, అనంతరం రెండుసార్లు ఒక్క రూపాయి చొప్పున కేంద్రం పెంచింది. తాజాగా మరో రూ.2 పెరగడంతో నాలుగోసారి సిఎన్‌జి ధరలు పెరిగినట్లయింది. గత 11 రోజుల్లో మొత్తం రూ.7 వరకు ధరలు పెరగడంతో వాహనదారులు, ఆటో, క్యాబ్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలపై అదనపు భారం పడనుంది. ఎన్నికల ముందు ఇంధన ధరలు పెంచబోమని పదే పదే ప్రకటించిన కేంద్రం ... ఎన్నికలు ముగిశాక వరుసగా ధరలు పెంచుకుంటూ పోతున్నది. తాజాగా మరోసారి ఇంధన ధరలను పెంచింది. సోమవారం రోజున పెట్రోల్‌పై లీటర్‌కు రూ. 2.61, డీజిల్‌పై లీటర్‌కు రూ. 2.71 చొప్పున ధరలు పెరిగాయి. తాజా పెంపుతో మే 15 నుంచి లీటర్‌కు మొత్తం పెంపు రూ.7.5కు చేరింది. గడచిన 11 రోజుల్లో ఇంధన ధరలు పెరుగడం ఇది నాలుగోసారి. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 99.51 నుంచి రూ. 102.12 చేరుకోగా లీటర్ డీజిల్ ధర రూ. 92.49 నుంచి రూ. 95.20కి పెరిగింది.

## బోల్తాపడిన ప్రైవేటు బస్సు - ఆరుగురు మృతి




ఉన్నావ్ (యుపి) : ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. డిల్లీ నుంచి బీహార్ వైపు వెళుతున్న ఒక ప్రైవేటు బస్సు ఆగ్రా-లక్నో ఎక్స్‌ప్రెస్‌వేపై అదుపు తప్పి బోల్తా పడటంతో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంలో మరో పది మందికి పైగా ?ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం ఉన్నావ్ పరిధిలోని అరస్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో, ఎక్స్‌ప్రెస్‌వేపై 262వ కిలోమీటర్ మైలురాయి వద్ద చోటుచేసుకుంది. బస్సు వేగంగా వెళుతుండగా అదుపుతప్పి బోల్తా పడటంతో ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని, సహాయక చర్యలను వేగవంతం చేశాయి. గాయపడిన వారిని తక్షణమే సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో మరణించినవారిలో ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్, ఒక ఖైదీ ఉన్నట్లు అరస్ ఎస్.ఓ సంజీవ్ కుశ్వాహ తెలిపారు. మృతుడైన సబ్-ఇన్‌స్పెక్టర్‌ను రామచంద్రగా గుర్తించారు. ఆయన తన విధి నిర్వహణలో భాగంగా ఖైదీ ఛత్రపాల్‌ను సివాన్ నుంచి డిల్లీకి తీసుకెళ్లి, తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రయాణికులను మెరుగైన వైద్యం కోసం లక్నోలోని ట్రామా సెంటర్‌కు రిఫర్ చేశారు. కాగా మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించామని పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగుతోంది.

## చిన్నారులతో వెళుతున్న మినీ బస్సును ఢీకొట్టిన రైలు



బెల్జియం : ఉత్తర బెల్జియంలో మంగళవారం ఘోర ప్రమాదం జరిగింది. ఏడుగురు పిల్లతో వెళుతున్న ఓ మినీ బస్సును రైలు కొట్టగా పలువురు మృతి చెందారని అధికారులు తెతలిపారు. బుగ్గెన్‌హౌట్ గ్రామంలోని లెవెల్ క్రాసింగ్ వద్ద ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో మినీ బస్సు పూర్తిగా ధ్వంసమైనట్లు బెల్జియన్ మీడియా ఫుటేజ్‌లో కనిపిస్తుంది. కాగా ఈ ఘటనపై పోలీసు అధికారి ఫ్రెడరిక్ సాక్రే మీడియాతో మాట్లాడారు. మంగళవారం ఉదయం 8.08 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. సుమారు కిలోమీటరు దూరంలో ఉన్న స్టేషన్‌లో ఆగాల్సిన రైలు ఆగకుండా మినీబస్సుని ఢీకొట్టింది. ఈ బస్సులో ఏడుగురు పిల్లలు, ఒక సూపర్‌వైజర్, ఒక డ్రైవర్ ఉన్నారు పోలీసు అధికారి తెలిపారు. అయితే ఈ ప్రమాదంలో ఎంతమంది చనిపోయారనే విషయాన్ని మాత్రం ఫ్రెడరిక్ సాక్రే వెల్లడించలేదు. ఈ ఘటనపై బెల్జియం అంతర్గత వ్యవహారాల మంత్రి బెర్నార్డ్ క్వింటిన్ విచారం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో బాధితులకు, వారి ప్రియమైన వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇక ఈ ఘటన ఇయు చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ హృదయవిదారకరమని అన్నారు.

## ఇంటర్నెట్ పునరుద్ధరణ ఇరాన్ అధ్యక్షుడు ఉత్తర్వులు జారీ



టెహ్రాన్ : అమెరికా- ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఇరాన్‌లో గత కొన్ని నెలలుగా ఇంటర్నెట్ నిలిచిపోయింది. తాజాగా ఇంటర్నెట్ కనెక్టివిటీపై విధించిన ఆంక్షలను సమీక్షించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక సైబర్‌స్పేస్ టాస్క్‌ఫోర్స్ తీసుకున్న నిర్ణయం మేరకు, రాబోయే రోజుల్లో ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ సదుపాయాన్ని పునరుద్ధరించే ప్రణాళికలను ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ ఇప్పటికే ఇంటర్నెట్ సదుపాయాన్ని పునఃప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఫాతిమా మొహజెరానీ మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు. కాగా, రాబోయే రోజుల్లో ప్రజల న్యాయమైన హక్కు అయిన ఇంటర్నెట్ సదుపాయాన్ని పునరుద్దరించగలమని ఆశిస్తున్నాము అని అధ్యక్షుడు డిఫెన్స్ మ్యూజియం గార్డెన్‌లో జరిగిన మీడియా సమావేశంలో అన్నారు. దాదాపు 87 రోజులకి పైగా అక్కడ ఇంటర్నెట్ నిలిచిపోయింది.

# చమురు ధర దిగొచ్చేదెలా?




అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏం చెప్పినా హోర్ముజ్ జలసంధి ఇప్పట్లో తెరుచుకో బోదని అందరికీ అర్థమైంది. అమెరికాకూ, ఇరాన్‌కూ మధ్య సాగుతున్న ఎడతెగని లడాయి పర్యవసానంగా ముడిచమురు, సహజవాయు దిగుమతులు అస్తవ్యస్తమై ఇంధన ధరలు తారస్థాయిలో పెరిగిపోతున్నాయి. మన దేశంలో కేవలం 11 రోజుల వ్యవధిలోనే ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థ(ఓఎంసీ)లు నాలుగోసారి సోమ వారం ఉదయం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేశాయి. ఇంతవరకూ ఈ పెరుగుదల లీటర్‌కు సగటున రూ. 8 ఉంది. నిజానికి రూ.28 నుంచి రూ. 33 వరకూ పెంచితే తప్ప నష్టాల భర్తీ సాధ్యపడదని నిపుణులు సెలవిస్తున్నారు. అందులో సగమో, అంతకన్నా కాస్త తక్కువో పెంచకతప్పదనేది కూడా వారి మాటే. యుద్ధం మొదలైనాక వాటి ధరలు 30 శాతం పెరిగినా మన దేశంలో దాదాపు 74 రోజులపాటు ఓఎంసీలు 'పెద్ద మనసు'తో రూ. లక్షా 20 వేలకోట్లకుపైగా నష్టాన్ని భరించాయి. 'ఒక దేశం--పలు ఎన్నికలు' జనానికి చేసే మేలుగా దీన్ని చూడాలి! అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే చమురు ధరలు కళ్లెం తెంచుకున్న గుర్రం మాదిరి పరుగులంకించుకున్నాయి. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'ఫ్రీడమ్ 250' పేరిట శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఢిల్లీలో అమెరికా రాయబారిగా ఉంటున్న సెర్జియో గోర్ నేరుగా తమ అధ్యక్షుడు ట్రంప్‌కు ఫోన్ చేసి ఆ సంభాషణలు అందరికీ వినిపించారు. 'భారత్ నాపై వంద శాతం భరోసా పెట్టుకోవచ్చు. ఏ సాయం కావాల్సివచ్చినా ఎక్కడికి ఫోన్ చేయాలో వారికి తెలుసు' అంటూ ట్రంప్ చెప్పుకుపోయారు. 'నేను ప్రధాని మోదీకి పెద్ద ఫ్యాన్‌ను' అని కూడా అన్నారు. కానీ దురదృష్టమేమంటే మన చమురు కష్టాలకు ట్రంపే కారకుడు. తన నిర్వాకం ఫలితంగా ముడి చమురు, సహజవాయు ధరలు పెరిగి అన్ని దేశాల్లో ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటుతుంటే, ఆర్థిక వ్యవస్థలు పతనమవుతుంటే... చవగ్గా రష్యా అమ్మజూపే చమురు కొనడానికి వీల్లేదంటూ మూర్ఖపు ఆంక్షలు విధిస్తున్నది ఆయనగారే. మధ్యమధ్యన 'ఈ నెల్లాళ్లూ కొనుక్కోండి... ఈ రెండు వారాలూ ఓకే' అంటూ బిచ్చంవేస్తున్నట్టు సడలిస్తున్నదీ ఆయనే. ఇప్పుడైతే పూర్తి స్థాయి ఆంక్షలు అమల్లో ఉన్నాయి. ముడి చమురు అవసరాల్లో 90 శాతం దిగుమతులపైనే ఆధారపడే దేశంగా మనం చమురు దిగుమతి దేశాల జాబితాలో మూడో స్థానంలో ఉన్నాం. హోర్ముజ్‌ను కాదని, ఎర్ర సముద్రంవైపునుంచి దిగుమతి చేసుకుందామనుకున్నా యుద్ధ భీతితో ఇన్సూరెన్సు సంస్థలు నౌకల బీమా ప్రీమియంను భారీగా పెంచేశాయి. రవాణా చార్జీలూ అంతే. ఇదంతా ఓఎంసీలకు తడిసిమోపెడవుతున్న మాట వాస్తవమే. ఎవరి మస్తిష్కం ఎలా ప్రకోపిస్తుందో, దాని పర్యవసానాలేమిటో తెలియని వర్తమానంలో మనం దీర్ఘకాలిక వ్యూహాన్ని రూపొందించుకోక తప్పదు. ముడి చమురు, సహజవాయు నిల్వలను పెంచుకోవటం, దిగుమతులకు సంబంధించి ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ, చమురు, సహజవాయు నిక్షేపాల వెలికితీతను పెంచుకునే అవకాశాలు చూడటం ప్రధానం. వీటితోపాటు అర్థరహితమైన ఆంక్షలతో ఇబ్బంది పెడుతున్న అమెరికాను ప్రశ్నించటం కూడా తక్షణావసరం. శరవేగంగా విస్తరిస్తున్న మన ఆర్థిక వ్యవస్థకు చేటుతెచ్చేలావుంటున్న మతిమాలిన హుకుంలు కట్టిపెట్టమని చెప్పటం ముఖ్యం. 'మేం సన్నిహిత మిత్రులం...' అని చెప్పే అమెరికా కబుర్లు ఆచరణలో నిగ్గుతేలేది ఇలాంటపుడే. ఇంధన ధరల పెరుగుదల పాపంలో రాష్ట్రాల వాటా కూడా ఉంది. పెట్రో ధరలవల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యులు విలవిల్లాడుతున్నా విలువ ఆధారిత పన్ను (వ్యాట్) పేరుతో దోపిడీ చేయటం కొన్ని రాష్ట్రాలు ఆపటంలేదు. పర్యవసానంగా చమురు ధర మరింత మండిపోతోంది. ఢిల్లీలో రూ. 99. 51 ఉన్న పెట్రోల్ ఆంధ్ర ప్రదేశ్‌లో రూ.118వరకూ ఉండటంపై బాబు సర్కారు ఏం చెబుతుంది? బీజేపీ సర్కార్లున్నచోట రూ. 114 వరకూ ఉంటే, పొరుగునున్న తమిళనాట రూ. 107.80 ఉంది. మరి ఏపీ ప్రజలు చేసుకున్న పాపం ఏమిటి? ఈ కష్టకాలంలో జనానికి చేతనైతే సాయపడాలి. పనిలో పనిగా దోచుకునే అతి తెలివి కట్టిపెట్టాలి.

# ఆకాశానికి ఇంధన రేట్లు

**పది రోజుల్లో నాలుగుసార్లు పెట్రోల్, డీజిల్ రేట్లు పెంపు**

**రాష్ట్రంలో అత్యధికంగా లీటర్ పెట్రోల్ రూ.118.39, డీజిల్ రూ.106.11**

**తాజాగా లీటరు పెట్రోల్‌పై రూ.2.86, డీజిల్‌పై రూ.2.83 వడ్డన**

**ఫలితంగా వినియోగదారులపై ఏడాదికి రూ.8 వేల కోట్లు భారం.. సగటు సామాన్యుల జీవనంపై తీవ్ర ప్రభావం**

**సామాన్యుడి నడ్డి విరుస్తూ చోద్యం చూస్తున్న చంద్రబాబు సర్కారు**



అమరావతి: రాష్ట్రంలోని వినియోగదారులపై మరోసారి ఇంధన పిడుగు పడింది. గడిచిన పది రోజుల్లో నాలుగుసార్లు పెట్రోల్, డీజిల్ రేట్లు పెంపుతో సామాన్య, రవాణా రంగం కుదేలవుతోంది. దాదాపు పెట్రోల్‌పై రూ.7.98, డీజిల్‌పై రూ.7.75 పెరగడంతో తీవ్ర ఆర్థిక భారం పడుతోంది. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంధన రేట్లు ఆకాశాన్ని తాకుతున్నాయి. రోజులు వ్యవధిలోనే నిత్యం పెరుగుతూ బడుగు జీవుల జీవనం అస్తవ్యస్తంగా మారుతోంది. రాష్ట్రంలో రోజుకు 9 వేల కిలో లీటర్ల పెట్రోల్, 20 వేల కిలోలీటర్ల డీజిల్ వినియోగం కనిపిస్తోంది. ప్రస్తుతం పెరిగిన ఇంధన రేట్లతో సామాన్యులపై ఏడాదికి పెట్రోల్‌పై రూ.2,600 కోట్లు, డీజిల్‌పై రూ.5,400 కోట్లు వెరసి మొత్తం రూ.8వేల కోట్లు భారం మోపుతోంది.

### పది రోజుల్లో నాలుగు సార్లు పెంపు..

రాష్ట్రవ్యాప్తంగా ఇంధన రేట్లు భారీగా పెరగ్గా.. అత్యధికంగా శ్రీసత్యసాయి జిల్లాలో లీటరు పెట్రోల్ రూ.118.39, డీజిల్ రూ.106.11 వరకు ఎగబాకింది. పదిరోజుల కిందట లీటరు పెట్రోల్ రూ.109.74, డీజిల్ రూ.97.47గా ఉంది. ఈ నెలలోనే వరుసగా 15, 19, 24, 25 తేదీల్లో రేట్లు పెంచడంతో దాదాపు డీజిల్, పెట్రోల్‌పై సగటున రూ.8(జిల్లాలను బట్టి రేట్లు మారతాయి) వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తోంది.

### ఫుల్ ట్యాంక్ నిల్..

ప్రస్తుతం రాష్ట్రంలో ఇంధన రేట్లు పైపైకి ఎగబాకుతుంటే మరోవైపు వాహనాలకు ఫుల్ ట్యాంక్‌పై పరిమితులు విధిస్తుండడం కొసమెరుపు. రేట్లు పెంచినప్పుడు దానికి తగ్గట్టుగా ఇంధనం సరఫరా చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైనట్టు స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పుడు ఒక లావాదేవీకి కేవలం 200 లీటర్లకు మాత్రమే పరిమితి కొనసాగుతోంది. ఇక్కడ వాణిజ్య వాహనాలు, సరుకు, ప్రజా రవాణా వాహనాలు సగటున 350--400 లీటర్ల కంటే ఎక్కువ ఇంధన ట్యాంక్ సామర్థ్యంతో నడుస్తాయి. కానీ, ప్రభుత్వం 200 లీటర్ల లోపే కట్టడి చేస్తుండడంతో పదేపదే పెట్రోల్ బంకుల వద్ద సమయాన్ని వృథా చేసుకోవాల్సి వస్తోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### డీలర్లు నోటీసులా?

200 లీటర్లకు మించి ఇంధనాన్ని ఒకే లావాదేవీలో నింపితే డీలర్లకు ఆయిల్ కంపెనీలు ఆటోమేషన్ సిస్టమ్ ద్వారా నోటీసులు జారీ చేసి, విక్రయాలను నిలిపివేస్తుంటే ప్రభుత్వం వేడుక చూస్తోంది. ఫలితంగా డీలర్లతో పాటు పెట్రోల్ బంకుల్లో పని చేసే సిబ్బంది జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోంది. పైగా ఆస్పత్రులు, ఆక్వా, వ్యవసాయం, బోరువెల్స్ నిర్వహణలో జనరేటర్లు వినియోగించే వారికి అరకొర ఇంధనం అందిస్తే తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఇంధన రంగంలో ఇన్ని సమస్యలు ఉన్నా.. చంద్రబాబు ప్రభుత్వం పరిష్కార మార్గాలు చూపకుండా.. ఇష్టారీతిన ఇంధన ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తోంది.

# యువత నిరసన




దేశాన్ని షేక్ చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ(సిజెపి) విస్ఫోటనం ఇక్కడి యువతలో, ముఖ్యంగా నిరుద్యోగుల్లో గూడుకట్టుకున్న నిరసనాగ్నికి ప్రతిరూపం. కాగా సిజెపి ఎత్తుకున్న సోషల్ మీడియా ఉద్యమం లావాలా ఎగసిపడుతుండటం, తక్కువ సమయంలోనే అత్యధిక ఫాలోవర్లతో సంచలనం కలిగించడం పట్ల కేంద్రంలో పాలక బిజెపికి గంగవెర్రులెత్తుతోంది. సిజెపి వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను చంపేస్తామంటూ బెదిరింపులు, ఆ పార్టీ అధికారిక వెబ్‌సైట్ తొలగింపు, ఎక్స్ ఖాతా నిలిపివేత, ఇన్‌స్టాగ్రాం హ్యాకింగ్ వంటివి చకచకా జరిగిపోవడానికి వెనుక కేంద్ర బిజెపి జోక్యం కనిపిస్తుంది. ఒక విద్యార్థి నిర్వహిస్తున్న సోషల్ మీడియా ఉద్యమానికి మోడీ ప్రభుత్వం ఎంతగానో భయపడుతోందని ఈ చర్యలు రూఢి పరుస్తున్నాయి. వ్యక్తిగతంగా నరేంద్ర మోడీ, పార్టీగా బిజెపి సోషల్ మీడియా ద్వారానే అమిత ప్రచారం పొంది అధికారంలోకొచ్చారన్నది జగద్విదితం. విద్వేషాలను ఆ వేదికలుగానే రెచ్చగొట్టాయి. సోషల్ మీడియాను అంతగా ఉపయోగపెట్టుకున్న బిజెపి నిరసనలన్నా, ప్రశ్నించడమన్నా తట్టుకోలేదు. అందుకే సోషల్ మీడియాకు హద్దులు కావాలని కోరుకుంటోంది. అందులో భాగంగా సిజెపి ప్రచారాన్ని అణచివేత, నిర్బంధాలతో నియంత్రిస్తోంది. సిజెపి సోషల్ మీడియా ఖాతాల స్తంభన రాజ్యాంగ విరుద్ధం. ప్రజాస్వామ్య హననం. భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం. అందుకే కేంద్రం చర్యలపై ప్రతిపక్షాలు, హక్కుల కార్యకర్తలు, సోషయల్ మీడియా యాక్టివిస్టులు, యువత నుంచి ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. ఈ నెల 15న ఒక కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మిశ్రా నిరుద్యోగులను బొద్దింకలు (కాక్రోచ్)తో పోల్చుతూ వ్యాఖ్యానించిన 48 గంటల్లో బోస్టన్‌లో చదువుతున్న అభిజీత్ సిజెపి పేరిట సోషల్ మీడియా వేదికగా సెటైరికల్ (వ్యంగ్య) పోస్టులతో ఉద్యమం లేవదీశారు. నిరుద్యోగం, ప్రభుత్వాల విధానాల లక్ష్యంగా ప్రచారం సాగిస్తున్నారు. ధనవంతులు, కుటుంబ నేపథ్యం, విద్రోహ ప్రసంగాలను నిరసించారు. కొన్ని రోజుల్లోనే ఆ ఉద్యమానికి దేశంలోని యువత లక్షల్లో ఆకర్షితులయ్యారు. సిజెపి ఇన్‌స్టాలో ఫాలోవర్ల సంఖ్య వారం రోజుల్లోనే రెండు కోట్లకు చేరడాన్ని బట్టి యువతలో, నిరుద్యోగుల్లో అసంతృప్తి, నిరసన, ఆగ్రహం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. బెంబేలెత్తిన మోడీ ప్రభుత్వం సిజెపి ఉద్యమంపై ఉక్కుపాదం మోపింది. తనకు ఇష్టం లేని వారిపై జాతి వ్యతిరేకులుగా పాకిస్తాన్, చైనా ఏజెంట్లుగా ముద్ర వేయడం బిజెపి, పరివారానికి అలవాటే. సిజెపిపైనా అదే అస్త్రం ప్రయోగించారు కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు. సిజెపిపైనా, అభిజీత్‌పై పాక్ ముద్ర వేశారు. ఆ పార్టీ ఫాలోవర్లు పాకిస్తాన్, బంగ్లాదేశ్ వారుగా హిందూ మతోన్మాద పడిగట్టు పదాలతో వాక్చాపల్యానికి పోయారు. దానికి అభిజిత్ ఆధారాలతో సహా తిప్పికొట్టారు. తన ఫాలోవర్లలో 94 శాతం ఇండియా వారేనని భౌగోళిక సమాచారాన్ని వెల్లడించి బిజెపి ప్రభుత్వానికి కంగు తినిపించారు. అయినాసరే, నిరసన గొంతు నొక్కేందుకే బిజెపి సర్కార్ ఉపక్రమించడం ద్వారా ప్రజాస్వామిక హక్కులను కాలరాసేందుకే నిర్ణయించుకోవడం ఆందోళనకరం. బిజెపి పుష్కరకాల ఏలుబడిలో నిరుద్యోగం ఎప్పటికప్పుడు కొత్త రికార్డులు బద్దలు కొడుతోంది. అధికారంలోకి రాకముందు మోడీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలని హామీ ఇచ్చి మాట తప్పారు. మేక్ ఇన్ ఇండియా, వికసిత్ భారత్ వంటివి నిరుద్యోగులను వెక్కిరిస్తున్నాయి. ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఎఫ్‌డిఐలు, పెట్టుబడులు కార్పొరేట్లకే లాభిస్తున్నాయి. వాళ్ల కోసమే లేబర్ కోడ్లు. ప్రభుత్వరంగంలో కొత్త రిక్రూట్‌మెంట్‌లు లేవు. డిజిల్ పేరిట ఉద్యోగాలు రద్దవుతున్నాయి. అవినీతి, నీట్ పరీక్ష పేపర్ లీకేజీల వంటివి సరేసరి. ఈ విధానాలపై యువతలో, నిరుద్యోగుల్లో అసహనం తీవ్రమవుతోంది. సిజెపి రేపిన సంచలనం సారాంశం ఇదే.